PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 224 | విజయవాడ, శుక్రవారం 17 మార్చి 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Friday 17 March 2023 | Rs

కొలిక్కిరాని ఫలితాలు

- కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్
- తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో పిడిఎఫ్, వైసిపి పోటాపోటీ

● లోపలి పేజీలో..●

ఢిల్లీకి సీఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఢిల్లీ వెళ్లారు. శుక్రవారం ఉదయం ప్రధాని మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యే అవకాశం ఉంది. గురువారం బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే ఆయన తాడేపల్లి నివాసానికి చేరుకున్నారు. 4:30 గంటలకు బయలుదేరి గన్నవరం విమానాశ్రయానికి వెళ్లారు. వరుస కేసులు, సిబిఐ విచారణ నేపథ్యంలో మోడీ, అమిత్ షాను సిఎం వెళ్లి కలవడం చర్చనీయాంశమవుతోంది.

ఉపాధి ఊసేదీ..!

రూ.2,79,279 కోట్లతో బడ్జెట్ • నగదు బదిలీకి రూ.54,228 కోట్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మరో ఏడాదిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తన చివరి పూర్తి స్థాయి బడ్జెట్‌ను అంకెలతో వండి వార్చారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆయన ప్రవేశపెట్టిన బడ్జెట్లో కీలకమైన ఉపాధికి సంబంధించిన ఊసే లేదు. రాష్ట్రానికి పెట్టుబడులు పోటెత్తుతున్నాయన్న మాటలే తప్ప ఏయే పరిశ్రమలొస్తున్నాయి? ఎంతమందికి ఉపాధి లభిస్తుంది? అన్న వివరాలే లేవు. మొత్తం 2,79,279 కోట్లతో ప్రతిపాదించిన ఈ జంబో బడ్జెట్‌లో మూలధన వ్యయం కింద రూ.31,061 కోట్లు కేటాయించారు. నగదు బదిలీ పథకాలకు 54 వేల కోట్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.5414 కోట్లు ప్రతిపాదించారు. పోలవరం పునరావాసం, వెలిగొండ, హంద్రీనీవా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తికి ఈ సారైనా తగినన్ని నిధులు వెచ్చిస్తారని చూసిన ఈ ప్రాంత ప్రజల ఆశలపై బుగ్గన నీళ్లు చల్లారు. రాజధాని అమరావతి నిర్మాణం గురించి పట్టించుకోలేదు. సర్వీస్ రెగ్యులరైజేషన్ కోసం ఆశగా చూస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు మొండి చెయ్యే చూపారు. సిపిఎస్ రద్దు, ఉద్యోగుల బకాయిల గురించిన ప్రస్తావన లేదు . కడప స్టీల్ పరిశ్రమ గురించి ప్రస్తావించినా.. రాష్ట్రానికే మణిహారంగా ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకాన్ని అడ్డుకునే ఎలాంటి ప్రత్యామ్నాయ ప్రణాళికా లేదు. పోర్టులు, రోడ్లు, విమానాశ్రయాలు, రైల్వేలు మొత్తం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టే కార్యక్రమం నిర్విఘ్నంగా సాగిస్తామన్న సంకేతాలు ఇచ్చారు. మరో వైపు అప్పుల కుప్పలా రాష్ట్రం మారుతోంది. రాష్ట్రం నుంచి కొనసాగుతున్న వలసలను అరికట్టేందుకు నిర్దిష్టంగా ఎలాంటి చర్యలు లేవు. దళిత, గిరిజన సంక్షేమం ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మరెక్కడా లేదనే విధంగా ప్రకటించారు. వారికి అండగా ఉన్న ఉపాధి హామీకి నిధుల కేటాయింపులకు వచ్చేసరికి మౌనం వహించారు. రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టిలపై అత్యాచారాలను అరికడతామన్న మాటలే తప్ప, చర్యలు లేవు.

శాసన సభలో బడ్జెట్ ప్రవేశ పెడుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



వ్యవ'సాయం' అంతంతే!

- గాలిలో ధరల స్థిరీకరణ నిధి
- ఉపాధి హామీకి భారీ కోత

(మరిన్ని వార్తలు, కథనాలు లోపలి పేజీల్లో)

దగాకోరు బడ్జెట్ : అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వం అసెంబ్లీలో మోసపూరిత, దగాకోరు బడ్జెట్ ప్రవేశపెట్టిందని టిడిపి ఎమ్మెల్యేలు అచ్చెన్నాయుడు గురువారం విలేకరులతో మాట్లాడారు. 2.79 లక్షల కోట్ల బడ్జెట్‌లో మొత్తం డొల్లే అని విమర్శించారు. ఆచరణలో సాధ్యం కాని గణాంకాలను బడ్జెట్‌లో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వల్లే వేశారని పేర్కొన్నారు. 54 కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. సాగునీటి రంగానికి గత బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పిన ప్రభుత్వం నాలుగు వేల కోట్లే ఖర్చు పెట్టిందని ఆరోపించారు. వ్యవసాయ రంగానికి రూ.15 వేల కోట్లు చెప్పి నామమాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు. అప్పుల కోసం రాష్ట్ర జిడిపిని 14, 11 శాతమని అబద్దాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఇప్పటికే రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిందని ఆరోపించారు. ఇసుక, మద్యంపై ప్రభుత్వ ఖజానాకు వచ్చిన ఆదాయం ఎంతో జగన్ తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

విద్యకు ప్రాధాన్యత

- మంత్రి బొత్స

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి బడ్జెట్‌లో నిధులను అధికంగా కేటాయించిందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. గురువారం మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. కేటాయింపుల విషయంలో గత టిడిపి ప్రభుత్వంతో ఈ ప్రభుత్వానికి పోలిక లేదన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ.16 వేల కోట్లు విద్యకు ఖర్చు చేస్తే.. తాజా బడ్జెట్‌లో రూ.32 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. విద్య, వైద్యం సామాన్యులకు అందుబాటులో ఉండేలా జిల్లాకో మెడికల్ కాలేజీని ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. చంద్రబాబు హయాంలో జాతీయ ర్యాంకుల్లో వెనుకబడి ఉన్న విద్యారంగం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో మూడో స్థానానికి చేరుకుందన్నారు. ఉద్యోగులకు జీతాలు సకాలంలో చెల్లించకుండా రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందిందని ఎలా చెబుతారని మీడియా ప్రతినిధుల ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఎంప్లాయీస్ అంతా తమ కుటుంబ సభ్యులని, పని చేయించుకున్న ప్రతిఒక్క ఉద్యోగికీ కాస్త ఆలస్యమైనా ప్రభుత్వం జీతాలు చెల్లించడం సాధారణమేనన్నారు.

అభివృద్ధి శూన్యం : సిపిఐ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



రాష్ట్ర బడ్జెట్ 'అప్పులు ఘనం - అభివృద్ధి శూన్యం'గా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. ఆర్థికశాఖ మంత్రి ప్రవేశపెట్టిన రూ.2.79 లక్షల బడ్జెట్ నాలుగేళు ,,గా చెబుతున్న అసత్యాలకు కొనసాగింపుగానే భావిస్తున్నట్లు పేర్కొన్నారు. వరుసగా ఐదోసారి అబద్దాల చిట్టాను విజయవంతంగా ప్రవేశపెట్టారని తెలిపారు.

ఒకవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి బుగ్గన గొప్పలు చెపుతుంటే, మరోవైపు సిఎం నవ్వులు విసరడం విచిత్రంగా ఉందని వివరించారు. నీటి వనరులకు రూ.11,908 కోట్ల కేటాయింపులు మాత్రమే చేశారని పేర్కొన్నారు. నాలుగేళ్లలో పోలవరం సహా ఏ ఒక్క ప్రాజెక్టయినా కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు కుదేలయ్యాయని పేర్కొన్నారు. నీటి పారుదల రంగానికి కనీసం 15 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తికావన్నారు. ధరల తగ్గింపునకు గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'స్థానికం'లో వైసిపి హవా

కవురు శ్రీనివాస్

డాక్టర్ ఎ.మధుసూదన్

నర్తు రామారావు

వంకా రవీంద్రనాథ్

ప్రజాశక్తి- యంత్రాంగం

స్థానిక సంస్థల కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని స్థానాలూ వైసిపి పరమమ్యాయి. ఈ నెల 13న పోలింగ్ నిర్వహించారు. గురువారం కౌంటింగ్ జరిగింది. ఇప్పటికే ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో వైసిపి అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. మరో మూడు జిల్లాల్లో జరిగిన నాలుగు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ ఆ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. దీంతో, స్థానిక సంస్థల కోటాలో మొత్తం తొమ్మిది స్థానాలూ వైసిపికే దక్కాయి. ప్రత్యర్థులు ఎవరూ కనీస పోటీ ఇవ్వలేకపోయారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని రెండు స్థానాలూ వైసిపి అభ్యర్థులే కైవసం చేసుకున్నారు. మొత్తం 1,105 ఓట్లకుగాను 1,088 ఓట్లు పోలయ్యాయి. వాటిలో 1,063 ఓట్లు చెల్లుబాటు అయ్యారు. 25 ఓట్లు చెల్లబాటు లేదు. వైసిపి అభ్యర్థులు కవురు శ్రీనివాస్‌కు మొదటి ప్రాధాన్యతా ఓట్లు 481, వంకా రవీంద్రనాథ్‌కు 460 ఓట్లు లభించాయి. దీంతో, వీరిద్దరినీ విజేతలుగా అధికా రులు ప్రకటించారు. టిడిపి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్‌కు 122 ఓట్లు వచ్చాయి.

స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్న గోరింక దాసు, దేవరపల్లి ఆదాం, పసల వెంకటాచలంకు ఒక్క ఓటూ పడలేదు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొత్తం 1,178 ఓట్లు ఉన్నాయి. 1,136 ఓట్లు పోలయ్యాయి. వాటిలో 53 ఓట్లు చెల్లలేదు. మిగిలిన 1,083 ఓట్లలో వైసిపి అభ్యర్థి డాక్టర్ ఎ.మధుసూదన్‌కు 988 ఓట్లు పోలయ్యాయి. సర్పంచుల సంఘం మద్దతు ఇచ్చిన స్వతంత్ర అభ్యర్థి మోహన్ రెడ్డికి 85 ఓట్లు, మరో స్వతంత్ర అభ్యర్థి వేణుగోపాల్ రెడ్డికి పది ఓట్లు వచ్చాయి. ఉమ్మడి శ్రీకాకుళంలో 776 మంది ఓటర్లకుగానూ 752 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఇందులో వైసిపి అభ్యర్థి నర్తు రామారావుకు 632 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి ఆనెపు రామకృష్ణకు 108 ఓట్లు వచ్చాయి. 12 ఓట్లు చెల్లలేదు.

సికింద్రాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం

- ఆరుగురు మృతి

ప్రజాశక్తి -హైదరాబాద బ్యూరో

రూబీ హోటల్ అగ్నిప్రమాదం ఘటన మరువక ముందే సికింద్రాబాద్‌లో మరో ఘోరం జరిగింది. నిత్యం రద్దీగా ఉండే సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో గురువారం రాత్రి 7.30 గంటల సమయంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. 5వ అంతస్తులోని ఈ కామర్స్ కార్యాలయంలో చెలరేగిన మంటలు 6,7,8 అంతస్తులకు అంటుకున్నారు. దాంతో వ్యాపారులు, సిబ్బంది, కోనుగోలు దారులు ఆందోళనతో బయటకు పరుగులు తీశారు. నిమిషాల వ్యవధిలోనే దట్టమైన పొగ భవనం మొత్తం అలుముకోవడంతో ఆయా అంతస్తుల్లో చిక్కుకున్న వారు హాహాకారాలు చేశారు. కొంతమంది మెట్ల మార్గంలో భవనంపైకి చేరుకుని రక్షించండంటూ కేకలు వేశారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. కాంప్లెక్స్‌లో చిక్కుకున్న 13 మందిని భారీ క్రేన్ల సాయంతో కిందకు తీసుకొచ్చారు.

ఈ ప్రమాదం నుంచి బయటపడిన వారు చెప్పిన వివరాల మేరకు మరో ఆరుగురు మంటల్లో చిక్కుకున్నారని పోలీసులు గుర్తించారు. భారీ ఎత్తున మంటలు ఎగిసిపడడంతో వారు ప్రాణాలతో బయటపడే పరిస్థితి లేదని సహచరులు ఆందోళన చెందుతున్నారు.

అభివృద్ధి, ఉపాధికి ఆస్కారం లేదు

- బడ్జెట్‌పై సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అభివృద్ధి నిల్, అప్పులు ఫుల్ అన్నట్లుగా ఉందని, కేంద్రం నుంచి నిధులు రాబట్టడానికి, విశాఖ ఉక్కును కాపాడటానికి, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి బడ్జెట్‌లో ప్రస్తావన లేదని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు గురువారం ప్రకటన విడుదల చేశారు.

ప్రకటన పూర్తి పాఠం...

కేటాయించిన నిధులతో పోలవరం పునరావాసం, వెలిగొండ, హంద్రీనీవా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తయ్యే జాడ లేదు. అమరావతి నిర్మాణానికి నిధుల ప్రస్తావన లేదు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్ గురించి ప్రస్తావన లేదు. సిపిఎస్ రద్దు, ఉద్యోగుల బకాయిల ప్రస్తావన లేదు. కార్మికులను, ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించింది. అంకెల గారడీతో ప్రజలను మోసం చేయడం, నాలుగేళ్ల క్రితం చెప్పిన వాటిని పునశ్చరణ చేయడం తప్ప కొత్త పథకాలేవీ ప్రకటించలేదు. మొత్తం బడ్జెట్ ప్రజలకు భారంగానూ, రాష్ట్రాభివృద్ధికి విఘాతంగానూ ఉంది. అందువల్ల ఈ బడ్జెట్‌ను వ్యతిరేకించవలసిందిగా రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాం.



రూ.2.79 లక్షల కోట్ల బడ్జెట్‌లో రాష్ట్రాభివృద్ధికి రూ.30 వేల కోట్లు మాత్రమే మూలధన వ్యయం పెట్టుబడికి కేటాయించారు. బడ్జెట్‌లో 10, 12 శాతం కూడా లేదు. గత సంవత్సరం ఇదే మూలధన వ్యయ పెట్టుబడికి రూ.32 వేల కోట్లు కేటాయించి ఖర్చు చేసింది రూ.16 వేల కోట్లు మాత్రమే. ఉపాధి కల్పనకు, పారిశ్రామిక అభివృద్ధికి, ఇతర అభివృద్ధికి వెచ్చించింది నామమాత్రమే అని అర్థవుతోంది. ప్రతిఏటా అప్పులకు రూ.28 వేల కోట్లకుపైగా వడ్డీ చెల్లింపులకే సరిపోతోంది. ఇక అభివృద్ధి ఎక్కడ ?.

గత సంవత్సరంలో పరిశ్రమల ద్వారా 24 వేలమందికి ఉపాధి కల్పించామని ప్రభుత్వం బడ్జెట్‌లో చెప్పుకుంటున్నది. ఇది అత్యంత సిగ్గ పడాల్సిన విషయం. చదువుకున్న యువతకు ఉపాధి చూపకుండా కనీసం డిఎస్‌సి పరీక్షలు పెడతామని కానీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఇవ్వాల్సిన ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రతిపాదనలు ఈ బడ్జెట్‌లో లేవు. గతంలో జాబ్ క్యాలెండర్ వాయిదా వేసినవాటిని పునరుద్ధరిస్తామని కూడా చెప్పలేదు.

గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం వాటా 10 శాతం కింద రూ.500 కోట్లయినా కేటాయించాలి. అటువంటి ప్రతిపాదనలేవీ బడ్జెట్‌లో లేవు. కేటాయించిన నిధుల్లోనూ ఎక్కువ భాగం మెటీరియల్ కాంపొనెంట్‌కే వెచ్చించి కూలీలు చేసే పనికి కోత పెట్టారు. జగనన్న ఇళ్లకు ఉపాధి నిధులను మళ్లించారు. గతంలో ప్రకటించిన నవరత్నాల కోసం తప్ప కొత్త రేషన్‌కార్డులు, కొత్త పింఛన్లు మంజూరుకు కేటాయింపులు లేవు. తొలగించిన వేలాది మంది ఒంటరి మహిళలు, వికలాంగుల పింఛన్లు పునరుద్ధరణ చేయలేదు. 6 స్టెప్స్ ఫార్ములా చూపి అనాథలకు, ఏ ఆశ్రయం లేనివారికి పెన్షన్లు తగ్గించారు. అమ్మఒడి పథకంలో మూడు లక్షల మందికి కోత పెట్టారు. విద్యాదీవెన, వసతి దీవెనలకు కేటాయింపులు పెరిగిన ధరలకు, ఫీజులకు అనుగుణంగా లేవు. ఉన్నత విద్యకు నిధులు తగినంత లేవు. అమ్మ ఒడికి ఇచ్చినట్లే ఇచ్చి కోతలు పెట్టారు. విద్య, వైద్యం, గ్రామీణ, పట్టణాభివృద్ధి, వ్యవసాయానికి నిధులు తగ్గించారు. ఇరిగేషన్‌కు గత సంవత్సరం రూ.10,540 కోట్లు కేటాయిస్తే రివైజ్డ్‌లో రూ.1600 కోట్లు కోత విధించారు. ఈ సంవత్సరం కేవలం రూ.1500 కోట్లు పెంచినట్లు చూపారు. రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తే తప్ప ఆఖరి దశలో ఉన్న ప్రాజెక్టులు పూర్తికావు. పోలవరం 79 శాతం డ్యామ్ నిర్మాణం పూర్తయిందని చెప్పారు. పునరావాసం 22 శాతం మందికి కూడా పూర్తి కాలేదు. పునరావాసాన్ని మినహాయించి డ్యామ్ గురించి చెప్పడం అంటే మిగతా 2లో

ఇడి విచారణకు వెళ్లని కవిత

- ఢిల్లీలో తెలంగాణ మంత్రులు, న్యాయనిపుణులతో చర్చలు
- 20న విచారణకు రావాల్సిందిగా ఇడి నోటీసు
- 18న హాజరు కావాలని శ్రీనివాసులరెడ్డికి ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ, హైదరాబాద్ బ్యూరో

ఇడి కార్యాలయంలో కవిత విచారణకు హాజరుకావాల్సి ఉంది. వ్యక్తిగత కారణాల నేపథ్యంలో విచారణకు హాజరుకాలేకపోతున్నానని కవిత ఇ మెయిల్ ద్వారా ఇడి అసిస్టెంట్ డైరెక్టర్ జోగిందర్‌కు లేఖ పంపారు. ఇడి విచారణకు సంబంధించి సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, అప్పటివరకు విచారణ వాయిదా వేయాలని ఆ లేఖలో కవిత కోరారు. చట్టం, నిబంధనల ప్రకారం విచారణ జరగడం లేదని ఇడికి రాసిన లేఖలో కవిత అసంతృప్తి వ్యక్తం చేశారు. గత విచారణ సమయంలో ఇడి కోరిన బ్యాంకు స్టేట్‌మెంట్, వ్యాపార లావాదేవీలకు సంబంధించిన పత్రాలు, ఇతర వివరాలను తన ప్రతినిధి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ ద్వారా కవిత ఇడి అధికారులకు అందజేశారు.

ఎమ్మెల్సీ కవిత లేఖను పరిశీలించిన ఇడి అసిస్టెంట్ డైరెక్టర్ జోగిందర్.. ఈనెల 20న వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని కవితకు మరోసారి నోటీసులు జారీ చేశారు. కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఈనెల 24న వాదనలు జరగనున్నాయి. అంతకుముందే విచారణకు రావాలని కవితకు ఇడి నోటీసులివ్వడం గమనార్హం.

న్యాయ నిపుణులతో తెలంగాణ మంత్రుల భేటీ

విచారణకు హాజరుకావాలని కవితకు ఇడి నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో మంత్రులు కెటిఆర్, హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్ తదితరులు ఢిల్లీకి చేరుకున్నారు. సిఎం కెసిఆర్ నివాసంలో న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మహిళను ఇంటి వద్దే విచారించాలని ఆమె తరపు న్యాయవాది భరత్ అన్నారు.

పిళ్లైకి మూడు రోజుల కస్టడీ పొడిగింపు, 23న రాఘవ విచారణ

ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న అరుణ్ రామచంద్ర పిళ్లై కస్టడీ ముగియడంతో ఇడి అధికారులు గురువారం రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. శుక్రవారం కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబును శుక్రవారం ప్రశ్నిస్తామని ఇడి తెలిపింది. వాదనలు విన్న సిబిఐ ప్రత్యేక కోర్టు ఈ నెల 20 వరకూ నాలుగు రోజుల పాటు పిళ్లై కస్టడీ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులోనే వైసిపి ఎంపి శ్రీనివాసులరెడ్డికి ఈనెల 18న విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చినట్లు న్యాయస్థానానికి ఇడి తెలిపింది. శ్రీనివాసులరెడ్డి కుమారుడు మాగుంట రాఘవ బెయిల్ పిటిషన్‌ను 23వ తేదీకి సిబిఐ ప్రత్యేక కోర్టు వాయిదా వేసింది.

మనీష్ సిసోడియాపై సిబిఐ మరో కేసు

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాపై సిబిఐ మరో కేసు నమోదు చేసింది. ఢిల్లీలో చట్ట వ్యతిరేకంగా ఫీడ్‌బ్యాక్ యూనిట్‌ను రూపొందించి అమలు చేయడం వల్ల ప్రభుత్వ ఖజానాకు లక్షల్లో నష్టం వాటిల్లిందని సిబిఐ అభియోగాలు మోపింది. సిసోడియాతోపాటు మరో ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

మన్యంలో దొంగనోట్లు

- తొమ్మిది మంది అరెస్టు
- రూ.44.5 లక్షల నకిలీ నగదు స్వాధీనం
- ప్రింటింగ్ సామగ్రి కూడా

ప్రజాశక్తి- చింతూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో వరుస దాడులు చేసి రూ.44.50 లక్షల దొంగనోట్లను పట్టుకున్నారు. ఓ మహిళ సహా తొమ్మిది మందిని అరెస్టు చేశారు. జిల్లా ఎస్పి సతీష్ కుమార్ చింతూరులోని ఐటిడిఎ మీటింగ్ హాలులో గురువారం విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఎటపాక సిఐ గజేంద్రకుమార్, కూనవరం ఎస్ఐ బి.వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఈ నెల 15న విఆర్.పురం మండలం రేఖపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ, భద్రాచలం గ్రామాల్లో ఆకస్మికంగా దాడులు నిర్వహించి ఎనిమిది మంది పురుషులను, ఒక మహిళను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో ఎపి, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పొదిల మురళి, జంగం శ్రీనివాస్, కటారి సామ్రాజ్యం, గౌడుగోళ్ల కిరణ్ కుమార్, పాకపాటి నాగేశ్వరరావు, పసుపులేటి ఉమేష్ చంద్ర, వేముల పుల్లారావు, పొదిలి శ్రీనివాస్, కొనకళ్ల చిట్టిబాబు ఉన్నారు. వీరందరూ గ్రూపులుగా ఏర్పడి పాల్వంచలోని పొదిల మురళి ఇంటి వద్ద రహస్యంగా దొంగ నోట్లు ముద్రించి చింతూరు, నెల్లిపాక, విఆర్.పురం, కూనవరం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కుంట గ్రామాల్లో మార్చేవారు. రూ.10 వేలు అసలు నోట్లకు రూ.లక్ష దొంగనోట్లు ఇచ్చేవారు. రాత్రి వేళల్లో ఆయిల్ బంకుల్లోనూ, కిరాణా షాపుల్లోనూ, హోటళ్లలోనూ మార్పిడి చేసేశారు. వీరి కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు బుధవారం పట్టుకున్నారు. నకిలీ నోట్లతోపాటు రెండు ప్రింటర్లు, ఒక కంప్యూటర్, మానిటర్, లామినేషన్ మిషన్, రూ.500 నోటు సైజుల్లో కటింగ్ చేసిన బ్లాక్ కలర్ బండిల్స్, బజాజ్ ఆటోను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి మీడియా ఎదుట హాజరు పర్చారు. జంగం శ్రీనివాస్, పి.నాగేశ్వరరావులపై ఇప్పటికే పలు కేసులు ఉన్నాయని ఎస్పి తెలిపారు.

దొంగనోట్ల ముఠా వివరాలు వెల్లడిస్తున్న ఎస్పి సతీష్ కుమార్, ముసుగులతో ఉన్న నిందితులు

పిడుగుపాటుకు ఇద్దరు మృతి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉత్తర తమిళనాడు నుంచి కర్ణాటక మీదుగా కొంకణ్ తీరం వరకూ ఏర్పడిన ద్రోణి ప్రభావంతో గురువారం రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడటంతో సాయిరాం బాబా డాబా సమీపంలో పిడుగుపడింది. డాబా సమీపంలో ఉన్న కలికిరి మండలానికి చెందిన జహంగీర్ బాబా (45) మృతి చెందారు. మరో నలుగురికి గాయాలయ్యాయి. ప్రకాశం జిల్లా గోళ్లవిడిపి గ్రామానికి చెందిన పాలు వెంకటేశ్వర్లు, దేవరకొండ నగేష్, నరసింహులు పొలం పనులు చేస్తుండగా ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. దీంతో ఆ ముగ్గురూ పొలంలోని ఓ చెట్టు కిందకు వెళ్లారు. ఆ చెట్టుపై పిడుగు పడటంతో నరసింహులు (45) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి.

జీతాల పేరిట రూ.5 కోట్ల దోపిడీ

- షిప్‌యార్డ్ మాజీ ఛైర్మన్లపై చర్యలకు పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ డిమాండ్

● లోపలి పేజీలో..●

వ్యవ'సాయం' అంతంతే!

- గాలిలో ధరల స్థిరీకరణ నిధి
- ఉపాధి హామీకి భారీ కోత
- యంత్రాలు, డ్రోన్లతో సాగు
- సర్కారీ భూముల్లో నెలకొల్పే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కార్పొరేట్లకు
- రైతు మోము వికసిస్తోందన్న మంత్రి కాకాణి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రాష్ట్ర వ్యవసాయ బడ్జెట్‌కు కత్తెర పడింది. గతేడాది కంటే రూ.1,616 కోట్లు తగ్గాయి. రైతుల పక్షపాత ప్రభుత్వంగా చెప్పుకుంటూనే పలు పద్దులకు నిధులు తగ్గించడం, లేదంటే అత్తెసరు కేటాయింపులు చేశారు. రైతులు తాము పండించిన పంటలకు ధరలు రాక వ్యవసాయాన్ని చాలించే దుస్థితి నెలకొనగా, ఈ తడవ ధరల స్థిరీకరణ నిధికి స్పష్టంగా కేటాయిపులు చేయలేదు. ధరలు తగ్గిన సందర్భాల్లో రూ.3 వేల కోట్ల నిధితో ఆదుకుంటామన్నారంతే. ఎప్పటికి మల్లే వ్యవసాయ, అనుబంధ రంగ బడ్జెట్‌లో ఉచిత విద్యుత్, ఉపాధి హామీ, ఇరిగేషన్, ఫుడ్ ప్రాసెసింగ్, జలకళ, పద్దులను ఒకే చోటకు తీసుకొచ్చి వ్యవసాయ బడ్జెట్‌గా పేర్కొన్నారు. ఉపాధి హామీకి ఏకంగా రూ.3 వేల కోట్లు తక్కువ చూపారు. ఇరిగేషన్, ఉచిత విద్యుత్ సబ్సిడీ, రైతు భరోసా సాయం, ప్రకృతి విపత్తు నిధికి అత్తెసరు కేటాయింపులు చేశారు. పంటల బీమా, విత్తన సబ్సిడీ తదితరాలకు నిధులు తగ్గాయి. ఆర్‌బికె స్థాయిలో పెద్ద ఎత్తున డ్రోన్లు, యంత్రాలతో వ్యవసాయం అన్నారు. ప్రభుత్వ భూముల్లో నెలకొల్పే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పేరెన్నికగన్న కార్పొరేట్లకు లీజుకిస్తామన్నారు. వ్యవసాయ బడ్జెట్‌ను గురువారం శాసనసభలో సంబంధిత మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మండలిలో మరో మంత్రి సిదిరి అప్పలరాజు ప్రవేశపెట్టారు.

3.9 శాతం తక్కువ

2023-24 సంవత్సరానికి రూ.41,436.29 కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రతిపాదించారు. గత బడ్జెట్‌లో రూ.43,052.78 కోట్లుగా పేర్కొన్నారు. మునుపటి కంటే 3.9 శాతం తక్కువ. ఒక్క వ్యవసాయ, అనుబంధ రంగాలకు చూసినట్లయితే గతానికి, ప్రస్తుతానికి దాదాపు రూ.1,800 కోట్లు పెరిగినట్లు కనిపిస్తుంది. గత బడ్జెట్‌లో సవరించిన అంచనాల మేరకు 12,270 కోట్లు (5.10 శాతం) కాగా ఇప్పుడు ప్రతిపాదన 14,043 కోట్లు (7.36 శాతం). ఈ ప్రతిపాదనలు వాస్తవంలో ఖర్చు చేస్తారన్న గ్యారంటీ లేదు. రెండేళ్లుగా అంచనాల కంటే సవరించిన బడ్జెట్ తగ్గుతోంది.

ఒక్క కరువు మండలం లేదు

తామొచ్చాక పుష్కలంగా వర్షాలు పడ్డాయని, రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడులొచ్చాయని, రైతు మోమున చిరునవ్వు వికసించిందని మంత్రి కాకాణి తన ప్రసంగంలో పేర్కొన్నారు. పలు విభాగాల్లో తమ కృషికి మెచ్చి పలు అవార్డులు వచ్చాయని వివరించారు. ఇంకా ఏమన్నారంటే... వ్యవసాయాభివృద్ధిలో జాతీయ సగటు కంటే ఎ.పి. వృద్ధి ఎక్కువగా ఉంది. 13.18 శాతం వృద్ధి నమోదు చేసింది. మాట ఇచ్చినదాని కన్నా మిన్నగా.. చెప్పినదానికన్నా ఎక్కువగా... రైతులకిస్తున్న ప్రభుత్వం. మట్టి మనుషులకు ఎంత చేసినా తక్కువే.. అని మంత్రి చెప్పారు. నవరత్న పథకాలైన రైతు భరోసా, ఆర్‌బికె, సున్నావడ్డీ, ఉచిత పంటల బీమా పథకాల గురించి ప్రసంగంలో విశదీకరించారు. పిఎసిఎస్‌లతో ఆర్‌బికెల అనుసంధానం, అగ్రి ఇన్‌ఫ్రా రుణంతో గ్రామాల్లో గోదాములు, ఇ-ఫామ్ మార్కెటింగ్, ఐదు లక్షల మట్టి నమూనాల విశ్లేషణతో సాయిల్ హెల్త్‌కార్డుల జారీ, ఇత్యాది కార్యక్రమాలను ప్రసంగంలో ప్రస్తావించారు.

ముఖ్య ప్రతిపాదనలు (రూ.కోట్లు)

వివరం	2022-23	2023-24
రైతు భరోసా	7,020	7.220
ఉచిత పంటల బీమా	1,802	1,600
సున్నా వడ్డీ	500	500
సీడ్ సబ్సిడ	200	200
విపత్తు సహాయ నిధి	2,000	2,000
ధరల స్థిరీకరణ నిది	500	---
యాంత్రీకరణ	200	455
ఎక్స్‌గ్రేషియా	20	20
మార్కెటింగ్	614	513
సహకారం	248	233
ఫుడ్ ప్రాసెసింగ్	146	286
హార్టికల్చర్	554	656
సెరికల్చర్	99	99
వ్యవసాయ వర్శిటీ	421	472
హార్టికల్చర్ వర్శిటీ	59	102
వెటర్నరీ వర్శిటీ	122	138
పశుసంవర్ధకం	1,027	1,114
మత్స్యశాఖ	337	500
ఉచిత విద్యుత్	5,000	5,500
ఉపాధి హామీ	8,328	5,100
జలకళ	50	252
ఇరిగేషన్	11,450	11,908

బడ్జెట్ రూ2,79,279 కోట్లు

- మొత్తం ఆదాయం 2,06,224 కోట్లు
- అందులో కేంద్ర నిధులు 46,834 కోట్లు
- ఆదాయ లోటు 22,316 కోట్లు
- ద్రవ్యలోటు 54,587 కోట్లు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

మరో ఏడాదిలో ఎన్నికలు జరగనున్న తరుణంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తన చివరి పూర్తి స్థాయి బడ్జెట్‌ను గురువారం శాసనసభలో ప్రవేశపెట్టారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.2,79,279 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించారు. అంతకుముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. ఆదాయానికి, వ్యయానికి సంబంధించి ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్‌లో భారీ అంచనాలు వేశారు. ఈ నెలాఖరుతో ముగియనున్న 2022-23 బడ్జెట్ అంచనాలకు సవరించిన అంచనాలకు మధ్య చాలా వ్యత్యాసం ఉంది. తాజా బడ్జెట్‌లో ఆదాయంలో అప్పులను కూడా కలిపి చూపించారు. తద్వారా రెవిన్యూ లోటును తగ్గించి చూపే ప్రయత్నం చేశారు. గతేడాది 2,56,256 కోట్లకు బడ్జెట్‌ను ప్రతిపాదించగా, ఈ ఏడాది 23,023 కోట్లు అదనంగా ప్రతిపాదించారు. ఈ ఏడాది మొత్తం రుణం 73 వేల కోట్లుగా ప్రతిపాదించగా, ఇందులో బహిరంగ మార్కెట్ రుణాలే 63,000 కోట్లు దాకా ఉన్నాయి. ఇక కేంద్రం నుంచి గ్రాంట్లుగా రూ.46,834 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో అంచనా.

బడ్జెట్ వివరాలు అంకెల్లో (రూ. కోట్లలో)

విభాగం	2022-23	2023-24
పన్నుల ఆదాయం	1,91,225	2,06,224
ఎ.పన్నుల్లో వాటా	33,050	41,338
బి.సొంత పన్నుల ద్వారా	91,050	1,02,651
సి.పన్నేతర ఆదాయం	11,092	15,400
డి.రుణాలు	65,031	72,055
మొత్తం ఆదాయం	**2,56,256**	**2,79,279**
రెవెన్యూ వ్యయం	2,08,261	2,28,540
ఎ. వడ్డీలకు	21,340	28,673
పెట్టుబడి వ్యయం	30,679	31,061
ఆదాయ లోటు	17,036	22,316
ద్రవ్య లోటు	48,724	54,587
మొత్తం వ్యయం	**2,56,256**	**2,79,279**

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

వ్యవసాయానికి కేటాయింపులు పెంచాలి

- ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు తగిన కేటాయింపులు చేయలేదని, వెంటనే కేటాయింపులు పెంచాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వి. కృష్ణయ్య, కె.ప్రభాకరరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. వైఎస్సార్, పిఎమ్ బీమా యోజనకు గత బడ్జెట్‌లో 1802 కోట్లు కేటాయించారని ప్రస్తుతం 1600 కోట్లకు కుదించారని తెలిపారు. గ్రామీణాభివృద్ధికి బడ్జెట్ కేటాయింపులు రూ. 17,109 కోట్ల నుంచి 15, 873 కోట్లకు తగ్గించారని వివరించారు. పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి బడ్జెట్‌లో మరో 15 శాతం నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట రుణాలకు సంబంధించి జీరో వడ్డీకి రూ.2,500 కోట్లు అవసరం కాగా బడ్జెట్‌లో రూ.500 కోట్లు మాత్రమే కేటాయించారని పేర్కొన్నారు.

కార్మికుల ఊసేలేని బడ్జెట్

- సిఐటియు

రాష్ట్ర బడ్జెట్‌లో ఎక్కడా కార్మికుల ఊసే లేకుండా పోయింది. కార్మికశాఖకు గత సంవత్సరం చేసిన కేటాయింపుల్లో రూ.400 కోట్లకు కోతపెట్టిందని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వి.నాగేశ్వరరావు, సిహెచ్.నరసింగరావు తెలిపారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో గత సంవత్సరపు కేటాయింపులనే చేసింది. కార్మికశాఖలో ఉన్న లేబర్ అధికారుల ఖాళీలను భర్తీచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. పారిశ్రామికశాఖ కూడా ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైంది. గత సంవత్సరం కేటాయింపుల్లో రూ.2000 కోట్లు ఖర్చు చేయలేదు. పారిశ్రామిక అభివృద్ధి పట్ల వైసిపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. మహిళా సంక్షేమానికి గత సంవత్సరం చేసిన కేటాయింపుల్లో రూ.700 కోట్లు ఖర్చుపెట్టలేదు. ఈ సంవత్సరం గత సంవత్సర కేటాయింపుల కంటే రూ.400 కోట్లను తగ్గించింది. కార్మిక సంక్షేమం కోసం ఎలాంటి కేటాయింపులు చేయలేదు.

అంకెల గారడీ

- నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

2023-24 బడ్జెట్ అంతా అంకెల గారడీ అని, కేటాయింపులే తప్ప ఆచరణలో అంతా అరకొరగా ఖర్చేనని జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ అప్పుల చిట్టా చూస్తే రూ.5,05,975 కోట్లు రుణభారం ఉన్నట్లు తేలిందన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు గురించి కాకుండా ఇళ్లకు, సెల్‌ఫోన్లకు స్టిక్కర్లు అతికించడానికి కూడా నిధులు ఇవ్వడాన్ని ఏమనాలని, గడప గడపకు ప్రభుత్వం అనే స్కీమ్ పెట్టి రూ.532 కోట్లు ప్రతిపాదించడం విడ్డూరమని అన్నారు. వైద్యారోగ్యశాఖకు గత ఆర్థిక సంవత్సరం కేటాయింపులను కూడా క్రమంగా ఇవ్వలేదని, వాటిని సవరించి రూ.2 వేలకోట్లను తగ్గించారన్నారు. ఇందులో ఇప్పటికే రూ.1500 కోట్లు బకాయిలే ఉండటంతో పనులు ఆగిపోయాయన్నారు.

సాధికార సాధనే లక్ష్యం

- బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రజలను సాధికార దిశలో నడిపించడమే ప్రభుత్వ ప్రోత్సాహాల లక్ష్యమని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజరేంద్రనాథ్ అన్నారు. 2023-24వ సంవత్సరపు బడ్జెట్‌ను శాసనసభలో గురువారం ఆయన ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహాలతోనే రాష్ట్ర ప్రజానీకం సాధికారిత సాధించి ప్రపంచంలో గుర్తింపు పొందే విధంగా బడ్జెట్‌ను రూపొందిచినట్లు చెప్పారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలతో సర్వతోముఖాభివృద్ధి దిశగా రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు. 2,79,279 కోట్ల వ్యయంతో ఆయన బడ్జెట్‌ను అసెంబ్లీ ముందు ప్రతిపాదించారు. దాదాపు గంటన్నర సాగిన ఆర్థిక మంత్రి ప్రసంగంలో అనేక సూక్తులను, పద్యాలను ప్రస్తావించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనోహన్‌రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తారు. బడ్జెట్ ప్రసంగం చేస్తూనే నిధులు కేటాయించిన ప్రాంత ఎంఎల్‌ఏలను పేరు, పేరునా ప్రస్తావిస్తూ ఆ పథకాలను వివరించారు. ముందురోజు గవర్నర్ చేసిన ప్రసంగంలో ఉన్న ఎక్కువ అంశాలే బడ్జెట్ ప్రసంగంలోనూ ఉన్నాయి,

విభజన, కోవిడ్ సమస్యలతో పోరాటం చేయాల్సి వచ్చిందని, ఆరోగ్య సంరక్షణలోనూ సుస్థిరాభివృద్ధి సాధించామని చెప్పారు. 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు బలమైన రాజకీయ నాయకత్వం ఉండాలని, మంచి విధానాలను అమలు చేయాలని అన్నారు.

బడ్జెట్ పత్రాలతో బుగ్గన

విధానపరమైన ఆవిష్కరణలు, వినూత్న పాలనా విధానాలను ప్రభుత్వ విశిష్ట లక్షణాలని వివరించారు. రాష్ట్రంలో 15,004 గ్రామ,వార్డు సచివాలయాల ఏర్పాటు చేయడం ద్వారా 1.34 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. 51,488 మంది ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో కలిపామని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణాన్ని పూర్తి చేయడం వంటి పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమల్లో సమూల మార్పులు చేశామని వివరించారు. 21 రకాల పథకాల ద్వారా రాష్ట్రంలో అర్హులైన లబ్దిదారులందరికీ బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని, ఇప్పటి వరకూ 1.97 లక్షలకోట్ల రూపాయలను ప్రజలకు అందించామని చెప్పారు. స్థూల వృద్ధికి సంబంధించి సుస్థిరమైన ధరలలో రాష్ట్రం దేశంలో 22వ స్థానంలో ఉందని వివరించారు ప్రభుత్వం యొక్క అభివృద్ధి విధానాల వల్ల పెట్టుబడి, వినియోగం రెండిటినీ అనుసంధానిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధిని సాధించిందని చెప్పారు. జిఎస్‌డిపిలో ఒకటోస్థానంలో ఉంటూ 11.43 శాతం వృద్ధి నమోదు చేశామని పేర్కొన్నారు. అంత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం తన లక్ష్యాలను నెరవేర్చిందని చెప్పారు. నవరత్నాలు, మ్యానిఫెస్టోలో చెప్పిన అన్ని పథకాలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో ఏకీభవిస్తున్నాయని పేర్కొన్నారు. రైతుభరోసా కేంద్రాలు, వ్యవసాయ ఉత్పత్తుల పరీక్షా కేంద్రాలు వంటి అనేక పథకాలు ప్రజలకు చేరువ చేశామని తెలిపారు. మహిళలకు సున్నావడ్డీ పథకం అమలు చేస్తున్నామని, వ్యవసాయ ధరల స్థిరీకరణ నిధి కొనసాగిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ చేశామని వివరించారు. మహిళలు, పిల్లలు, మైనార్టీలు, దళితులు, గిరిజనులకు భారీగా నిధులు కేటాయింపులు జరిపామని తెలిపారు. చిన్న పిల్లలకు గోరుముద్ద పథకాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. అలాగే రుణాలు సకాలంలో తిరిగి చెల్లించే పద్ధతిని ప్రోత్సహించేందుకు సున్నావడ్డీ పథకాన్ని ప్రవేశపెటామని వివరించారు. జగనన్న అమ్మఒడి, విద్యాదీవెన, వసతి వంటి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

దళిత, గిరిజన, మైనార్టీలకు మోసం

- సబ్‌ప్లాన్ నిధులు నవరత్నాలకు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం పేరుతో దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనార్టీలను మోసం చేస్తోందని దళిత ప్రజాసంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్‌లో చట్టపరంగా దక్కాల్సిన వాటాను సాధారణ పథకాలకు మళ్లించి ఆయా వర్గాల ప్రజల అభివృద్ధికి నోచుకోకుండా కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం చేస్తోంది. బడ్జెట్‌లో ప్రతిశాఖకు కేటాయించిన నిధులలో సబ్‌ప్లాన్ అమలు చేసి వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేయకుండా ప్రభుత్వం సంక్షేమ పథకాలకే పరిమితం చేయడంతో దళిత, గిరిజన వాడలు సమస్యలతో సతమతమవుతున్నాయి. గురువారం శాసనసభలో ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్‌లో ఎస్‌సి కాంపొనెంట్(సబ్‌ప్లాన్) కింద రూ.20,005.00 కోట్లను కేటాయించింది. ఎస్‌టి కాంపొనెంట్ కింద రూ.6,929.09 కోట్లను, బిసి కాంపొనెంట్స్ కింద రూ.38,605కోట్లను, మైనార్టీ కాంపొనెంట్ కింద రూ.4,203.18కోట్లను కేటాయించారు. ఈ నిధులను ఆయావర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి అయ్యేందుకు, వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఉపయోగించాల్సి వుండగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించి ఆయా వర్గాల ప్రజలను మోసం చేస్తోందనే విమర్శలు ఉన్నాయి.

నగదు బదిలీ పథకాలకు ....

0పథకంపేరు	2022-23	2022-23 (సవరణ)	2023-24
వైఎస్ఆర్‌పెన్షన్	18,002	17850	21434
రైతుభరోసా	3900	3988	4020
జగనన్నవిద్యాదీవెన	2500	2841	2841
వసతిదీవెన	2083	2083	2200
పిఎంఫసల్‌బీమా	1802	2943	1600
వడ్డీ మాఫీ	600	600	700
వడ్డీమాఫీ(పట్టణ)	200	236	300
రైతువడ్డీమాఫీ	500	286	50
కాపనేస్తం	500	536	550
జగనన్నచేదోడు	300	346	350
వాహనమిత్ర	260	270	275
నేతన్ననేస్తం	199	199	200
మత్స్యకాంభరోసా	120	123	125
మత్స్యకారడీజిల్‌సబ్సిడీ	50	53	50
రైతులకుపరిహారం	20	20	20
లానేస్తం	15	15	17
జగనన్నతోడు	25	31	35
ఈబిసినేస్తం	590	9	610
కళ్యాణమస్తు	000	50	200
ఆసరా	6400	4000	6700
చేయూత	4100	5007	5000
అమ్మఒడి	6500	5749	6500
మొత్తం	**48,668**	**47,240**	**54228**

రాష్ట్ర అప్పులు మరింత పెంచుతుంది

- ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ గురించి ప్రస్తావించలేదు
- పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నూతన బడ్జెట్ రాష్ట్రం అప్పులను మరింత పెంచుతుందని, రాష్ట్రానికి సరైన అభివృద్ధి దిశను చూపలేదని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. గురువారం మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో ప్రతిపాదిత వ్యయం రూ.2 లక్షల 79 వేల 279 కోట్లుగా అంకెల్లో ఘనంగా చూపినా, ఈ మొత్తాన్ని ఏ విధంగా తెస్తారనేదానిపై స్పష్టతలేదన్నారు. ప్రభుత్వం ఆదాయం అన్నా పెరగాలని, కేంద్రం నుంచి ఇంకా నిధులైనా రావాలని అన్నారు. ఇవి వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం చూపిన ప్రతిపాదిత వ్యయం రాష్ట్రాన్ని మరింత అప్పుల్లోకి నెట్టే అవకాశం ఉందన్నారు. జిఎస్‌డిపిలో వృద్ధి రేటు 11.4 శాతంగా చూపుతూ జాతీయ సగటుకన్నా ఎక్కువ ఉందని, రాష్ట్రానికి ఆర్థిక స్థిరత్వం ఏర్పడిందని ప్రభుత్వం చెబుతున్న మాటల్లో వాస్తవికత కనిపించడం లేదన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సంబంధించిన ప్రయోజనాల పట్ల బడ్జెట్‌లో నిర్లక్ష్యం వహించడమే ఇందుకు ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఇప్పటికి 11వ ఆర్థిక సంఘం సిఫార్సులు పూర్తిగా అమలు చేయలేదని, పిఎఫ్, ఎపిజిఎల్ వంటి ప్రయోజనాలకు ఇప్పటికిప్పుడు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రూ.5 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. 2018 జులై నుంచి డిఎలు ఇవ్వలేదన్నారు. ఆర్థిక స్థిరత్వం ఉన్నా.. ఉద్యోగులకు మొదటి తారీఖునే ఎందుకు జీతాలు చెల్లించలేకపోతున్నారో చెప్పాలన్నారు. 12వ వేతన సంఘం నియమించే సమయం వచ్చినా, దానికి సంబంధించిన మాట కూడా బడ్జెట్‌లో ప్రస్తావించలేదన్నారు. పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ప్రకాశం జిల్లాలో వెలిగొండ, రాయలసీమలో హంద్రీనీవా ప్రాజెక్టుల పూర్తికి బడ్జెట్‌లో కేటాయించిన రూ.11,908 కోట్లు చాలవన్నారు. గత బడ్జెట్‌లో సైతం ప్రాజెక్టులకు రూ.11 వేల కోట్లు కేటాయించినా రూ.5 వేల కోట్లు మాత్రమే ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణ పథకానికి బడ్జెట్‌లో రూ.5,600 కోట్లు కేటాయించిందని దీన్ని మరింత పెంచాలన్నారు. 30 లక్షల మందికిపైగా లబ్ధిదారులున్న జగనన్న ఇళ్ల పథకం ఒక్కో లబ్ధిదారునికి ఇస్తున్న రూ.1.80 లక్షలు బేస్‌మెంట్‌కు చాలడం లేదన్నారు. ఇళ్ల పూర్తికి ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలకు ప్రభుత్వ సాయాన్ని పెంచాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టానికి అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు లేవన్నారు. ఈ బడ్జెట్ ఎస్‌సి, ఎస్‌టి కాంపోనెంట్ నిధులుగా చూపారన్నారు. ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు భవిష్యత్‌పై విజన్ లేదన్నారు. పసలేని బడ్జెట్‌గా పేర్కొన్నారు. అంకెల మాయగా ఉందన్నారు. ఉపాధి ఊసే లేని బడ్జెట్‌గా ఉందన్నారు. 2.60 లక్షల పోస్టులు ఖాళీగా ఉంటే వాటి భర్తీపై బడ్జెట్‌లో ఎటువంటి ప్రస్తావన చేయలేదన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి రూ.2 వేల కోట్లు అదనంగా కేటాయించామని చెప్తున్నా.. 51 వేలకుపైగా ఉన్న ఖాళీ పోస్టులు భర్తీకి డిఎస్‌సి నిర్వహణపై ఎటువంటి ప్రకటన లేదన్నారు. ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్లు బకాయి పడి ఉందని, ఎరియర్స్ ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టత ఇవ్వలేదన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంపుపైన బడ్జెట్‌లో ప్రస్తావన లేదన్నారు. ఎమ్మెల్సీ సాబ్జీ మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి బడ్జెట్ ఉపయోగపడదన్నారు. గత మూడేళ్లుగా ప్రభుత్వం బడ్జెట్‌లో చూపుతన్న దానికి చేస్తున్న ఖర్చులకు తీవ్రమైన వ్యత్యాసాలు ఉంటున్నాయన్నారు.

విద్యాభివృద్ధికి దోహదపడవు : యుటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు విద్యాభివృద్ధికి దోహదపడవని యుటిఎఫ్ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యారంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల విద్యార్థుల సంఖ్య పెరిగిందని గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం గత బడ్జెట్‌తో పోల్చితే అమ్మఒడికి ఒక్క రూపాయి కూడా అదనపు కేటాయింపులు చేయలేదని విమర్శించారు. రూ.6500 కోట్లతోనే సరిపెట్టారని తెలిపారు. నాడు-నేడుతో వేల తరగతి గదులు నిర్మిస్తామని చెబుతున్నా గతేడాదిలానే ఈ ఏడాది కూడా రూ.3500 కోట్లు కేటాయించడం ద్వారా అదనపు తరగతి గదులు పూర్తి అవుతాయా? అనే అనుమానం కలుగుతుందని పేర్కొన్నారు. గతేడాది విద్యార్థులకు సరఫరా చేసిన బూట్లు, బ్యాగుల్లో నాణ్యత లేదని విమర్శలు వచ్చాయని తెలిపారు. నాణ్యమైన విద్యాకానుక ఇవ్వాలంటే బడ్జెట్‌లో నిధులు కేటాయింపు చేయాల్సి ఉన్నా, ఈ బడ్జెట్‌లో జగనన్న విద్యాకానుకకు రూ.560 కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. ఉన్నత విద్యారంగానికి సంబంధించి గతంలో 7.8 శాతం నిధులు కేటాయిస్తే ఈ బడ్జెట్‌లో 7.3 శాతం మాత్రమే కేటాయించారని, విద్యారంగ ప్రైవేటీకరణ చేసే దిశగా కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా కొఠారి కమిషన్ చెప్పినట్లు విద్యారంగానికి బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని, విద్య మొత్తాన్ని ప్రభుత్వం నిర్వహించే బాధ్యత తీసుకోవాలని కోరారు.

విద్యుత్ రంగానికి తగ్గిన బడ్జెట్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించింది. 2022-23 బడ్జెట్‌లో రూ.10,281.04 కోట్లు కేటాయించి, రూ.8,334.66 కోట్లు ఖర్చు చేసింది. ప్రస్తుత బడ్జెట్‌లో కనీసం గతేడాది ఖర్చు చేసిన బడ్జెట్ కూడా కేటాయించలేదు. కేవలం రూ.6,546.20 కోట్లు కేటాయించింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్‌శాఖకు ప్రభుత్వం రూ.12,768.30 కోట్లు ఖర్చు చేసింది. గతేడాది డిస్కంలకు సహకారం అందించేందుకు రూ.1800 కోట్లు కేటాయించి వీటిని మొత్తం ఖర్చు చేసింది. ఈ బడ్జెట్‌లో డిస్కంలకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ట్రాన్స్‌కోకు రూ.2588కోట్ల సహకారం అందిస్తామని గత బడ్జెట్‌లో పేర్కొని రూ.1412.54కోట్ల ఖర్చు చేసింది. ఇప్పుడు కేవలం రూ.500కోట్లకు మాత్రమే పరిమితం చేసింది. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్‌లో రూ.4500కోట్లు వ్యవసాయ విద్యుత్‌కు, ట్రాన్స్‌కో రూ.500కోట్లు, ఆక్వా సబ్సిడీకి రూ.500కోట్లు, ట్రాన్స్‌కో ప్రాజెక్టుల రుణాల కోసం రూ.700కోట్లు, వేతనాలు ఇతర ఖర్చుల కోసం రూ.310.17కోట్లు చొప్పున కేటాయించింది. వ్యవసాయ పంపుసెట్లతో పాటు వినియోగదారులందరికీ స్మార్ట్ మీటర్లను ఈ ఏడాది చివరిలోగా బిగిస్తామని రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు చెప్పింది. వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వమే పూర్తిగా ఉచితంగా బిగిస్తుందని, మిగిలిన వినియోగదారులకు కొంత ప్రభుత్వం భరిస్తుందని వెల్లడించింది. ఇప్పుడు వీటికి బడ్జెట్‌లో కేటాయింపులు లేవు.

అభివృద్ధి, ఉపాధికి ఆస్కారం లేదు

మొదటి పేజి తరువాయి

గిరిజనులను గోదాట్లో ముంచడమే. వెలిగొండ మొదటి సొరంగంకు నీళ్లు ఇంతవరకు విడుదల చేయలేదు. అక్కడ పునరావాసం పూర్తికాలేదు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ పెండింగులో ఉన్నాయి. రూ.100, రూ.150 కోట్లు ఖర్చు పెడితే పూర్తయ్యే వాటికి కూడా నిధులు కేటాయించలేదు. రాయలసీమలో హంద్రీనీవా కింద చెరువులు నింపేందుకు ఈ బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులూ చూపలేదు. డిసెంబరు నాటికి పూర్తి చేస్తామని చెప్పడం సీమ ప్రజలను మోసం చేయడమే. గత నాలుగు సంవత్సరాల్లో ఏడాదికి రూ.45 వేల కోట్లు అప్పులు చేస్తే ఈ సంవత్సరం రూ.56 వేల కోట్లకు పెరిగింది. అప్పులు పెరగడమంటే ప్రజల మీద అదనపు భారాలు వేసే ప్రమాదం ఉంది. ఈ బడ్జెట్‌లో పన్నుల భారం 24 శాతం పెరిగింది. విశాఖ పారిశ్రామిక సమ్మిట్‌కు 48 దేశాల నుండి పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారని, ఆరు లక్షల ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు రాబోతున్నాయని గొప్పగా ప్రకటించారు. కానీ ఎక్కడా ఏ పరిశ్రమలు రాబోతున్నాయో చెప్పకుండా ఇలాంటి కబుర్లతో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి ఎలా కల్పిస్తారు? ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ అమలుకు కనీసం 25 శాతం నిధులు కేటాయించాలి. కానీ కేటాయించిన నిధుల్లో కూడా సగానికి సగం కోతలు పడుతున్నాయి. గత సంవత్సరం రూ.20 వేల కోట్లు కేటాయించారు. మొత్తం సాధారణ పథకాలకు మళ్లించారు. 62 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడుతున్నారని ఆర్థికశాఖ మంత్రి ఒకవైపు ప్రకటిస్తూ వ్యవసాయ రంగానికి గత సంవత్సర కేటాయింపుల్లో రూ.920 కోట్లు కోత కోశారు. కనీసం 10 శాతం కూడా కేటాయించకపోవడం శోచనీయం. రైతుభరోసా కింద ఒక్కో రైతుకు రూ.13,500 ఇచ్చే మొత్తం ఐదు ఏళ్ల నుండి అదే కొనసాగుతోంది. పొలంబడి పేరుతో 26 శాతం ఖర్చు తగ్గించామని చెబుతున్న మాట బోగస్. రైతుకు రోజురోజుకూ ఖర్చు పెరుగుతున్నది. గిట్టుబాటు ధరలు రాక కౌలు రైతులు పెద్దసంఖ్యలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కౌలు రైతులకు చట్టం గాని, సహాయం గాని ఈ బడ్జెట్‌లో ప్రస్తావన లేదు. కౌలు రైతులకు రుణం, ప్రభుత్వ సహాయం, నష్టపరిహారం గ్యారెంటీ చేయకుండా వ్యవసాయం అభివృద్ధి అవ్వదు. రైతు భరోసా కేంద్రాలు రైతులు, మిల్లర్లకు మధ్యవర్తులుగా తప్ప గిట్టుబాటు ధర గ్యారెంటీ చేసే సంస్థలుగా లేవు. రైతు భరోసా కింద రైతులకు రూ.25 వేలు ఇవ్వాలి. ఈ బడ్జెట్ అభివృద్ధి రహిత బడ్జెట్. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ఏమాత్రం తోడ్పడేదిగా లేదు. సుపరిపాలన అని ప్రభుత్వం చెప్పుకుంటున్నది ఉత్త మాటలే. రాష్ట్రంలో అవినీతి, నిరంకుశత్వం పెరిగాయి. ప్రజలకు ఏమీ చేయకపోగా వారి సమస్యలపై అడిగేందుకు కూడా వీలు లేకుండా జిఒ నెంబరు ఒకటి తెచ్చి అణచివేత కార్యక్రమం తీసుకుంది. నిరంకుశత్వం ఎప్పుడూ లేనంతగా పెరిగింది. సుస్థిరాభివృద్ధి, సుపరిపాలన అనేది కేవలం ఆకర్షణ కోసం తప్ప ఆచరణలో దానికి విరుద్ధంగా ఉంది.

బడ్జెట్ ప్రసంగాన్ని అడ్డుకున్న టిడిపి

- 14 మంది టిడిపి సభ్యుల సస్పెన్షన్
- స్పీకర్ పోడియం వద్ద గాల్లోకి పేపర్లు విసిరిన సభ్యులు
- వారిని బయటకు పంపించండి : సిఎం జగన్
- బడ్జెట్‌ను అడ్డుకోవడం కరెక్ట్ కాదు : స్పీకర్

అసెంబ్లీ నుండి బయటకు వస్తున్న టిడిపి ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బడ్జెట్ ప్రసంగం ప్రారంభమైన వెంటనే సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. టిడిపి సభ్యులు 'అప్పుల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంటూ' నినాదాలు చేశారు. గురువారం అసెంబ్లీలో ఆర్థిక మంత్రి రాజేంద్రనాథ్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఆయన ప్రసంగం ప్రారంభించిన వెంటనే టిడిపి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. కాపీలో లేని కొటేషన్లు స్పీచ్‌లో ఎందుకు చదువుతున్నారు. దేనికి పనికి వస్తుందీ బడ్జెట్ అంటూ వ్యాఖ్యానించారు. దీంతో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని నిలిపివేశారు. ఇదే సందర్భంలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జోక్యం చేసుకుంటూ రాష్ట్ర ప్రజలకు మంచి చేకూరాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతుంటే టిడిపి సభ్యులు అడ్డుతగలడం సరికాదన్నారు. వారిని దయచేసి సభ నుంచి బయటకి పంపించాలని స్పీకర్‌కు సూచించారు. అనంతరం ఆర్థిక మంత్రి 14 మంది టిడిపి సభ్యులను ఒక రోజు సస్పెండ్ చేయాలని ప్రతిపాదన చేశారు. స్పీకర్ టిడిపి సభ్యులను ఒక రోజు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో టిడిపి సభ్యులు వారి స్థానాలనుంచి స్పీకర్ పోడియం వద్దకు వచ్చి అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారని, బడ్జెట్ అంకెల గారడీ అంటూ నినాదాలు చేశారు. ఇదే సమయంలో బిల్లులకు సంబంధించిన కాగితాలను చించి గాల్లోకి విసిరారు. ఈ విషయంపై స్పీకర్ తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ బడ్జెట్‌ను అడ్డుకోవడం సరికాదని, రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలను అడ్డుకోవడం సరికాదని, బడ్జెట్ వినడం ఇష్టం లేకపోతే సభనుంచి వాకౌట్ చేయండి అని స్పీకర్ అన్నారు. సస్పెండ్ అయిన వారిలో కింజారాపు అచ్చెన్నాయుడు, బెందాళం అశోక్, నందమూరి బాలకృష్ణ, ఆదిరెడ్డి భవాని, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, వి.జోగేశ్వరరావు, గద్దె రామ్మోహన్, వెలగపూడి రామకృష్ణ, మంతెన రామరాజు, గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, డోల బాల వీరాంజనేయస్వామిలు ఉన్నారు.

నన్నెందుకు సస్పెండ్ చేశారు ? బాలకృష్ణ

టిడిపి సభ్యులను సస్పెండ్ చేస్తూ స్పీకర్ ప్రకటన చేస్తున్న తరుణంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సభలోకి ప్రవేశించారు. సస్పెన్షన్ జాబితాలో బాలకృష్ణ పేరును ప్రకటించడంతో బాలకృష్ణ అవాక్కయ్యారు. తాను సభలోకి వచ్చీ రాగానే నన్ను ఎందుకు సస్పెండ్ చేస్తున్నారంటూ ప్రశ్నించారు. అనంతరం సభ నుంచి బయటకు వెళ్లే సమయంలో వైసిపి మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి బాగున్నారా అంటూ బాలకృష్ణను పలుకరించారు.

గృహ నిర్మాణానికి రూ.6,291.7 కోట్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గృహ నిర్మాణానికి 2023-24 బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. తాజా బడ్జెట్‌లో రూ.6,291.7 కోట్లు కేటాయించింది. 2022-23 బడ్జెట్‌లో రూ.4,791.69 కోట్లు కేటాయించగా, ఇందులో ఒక్క రూపాయి కూడా క్యాపిటల్ వ్యయానికి ఖర్చు పెట్టకపోవడం విశేషం. నిధులన్నీ రెవెన్యూ వ్యయానికి ఉపయోగించడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ నిధులను మాత్రమే ఖర్చు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులకు సంబంధించి క్యాపిటల్ వ్యయం కోసం ఖర్చు చేయకపోవడం స్పష్టంగా కనబడుతోంది. నిధుల వ్యయాన్ని గమనిస్తే ఇంటి నిర్మాణాలు మొక్కుబడిగా జరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. గతేడాది రివైజ్డ్ అంచనాల పేరుతో రూ.7,277.18 కోట్లు ఖర్చయినట్లు బడ్జెట్ లెక్కల్లో ప్రభుత్వం చూపించింది. తాజా బడ్జెట్‌లో గతేడాది కేటాయింపుల కంటే రూ.1500.01 కోట్లు అదనంగా కేటాయించారు. గత రెండేళ్లలో నిధులు కేటాయింపులు, రెవెన్యూ వ్యయాన్ని పరిశీలిస్తే వాస్తవాలు కళ్లకు కట్టినట్లు గణాంకాలు ద్వారా అర్థమవుతోంది. 2020-21 బడ్జెట్‌లో రూ.2,980.74 కోట్లు నిధులు కేటాయించగా, ఇందులో ఒక్క రూపాయి కూడా క్యాపిటల్ వ్యయానికి ఖర్చు పెట్టలేదు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద ప్రభుత్వం 2023 డిసెంబరు చివరి నాటికి 30.2 లక్షల శాశ్వత గృహాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించాలని లక్ష్యంగా నిర్ణయించింది. మొత్తమ్మీద మొదటి దశలో 15.6 లక్షల గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావించినప్పటికీ ఆచరణలో నిర్మాణాలు ఒక్కడుగు ముందుకు నాలుగడుగులు వెనక్కి అనే చందంగా తయారయ్యాయి. కనీసం 5 లక్షల గృహాలను పూర్తి చేసి ఉగాదికి ఒకేరోజు గృహ ప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు లబ్ధిదారులపై అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. అనేకచోట్ల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు జరగకపోవడంతో ఆయా కాంట్రాక్టర్లు ఇంటి నిర్మాణాలను నిలిపివేశారు. దీంతో ఇంటి నిర్మాణాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అనే చందంగా తయారైంది.

మైనార్టీల సంక్షేమానికి రూ.2,064 కోట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని మైనార్టీలకు కేవలం రూ.2,064 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇందులో వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా రూ.1,091 కోట్లు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.715 కోట్లు, ఇమామ్స్, మౌజన్స్‌కు గౌరవ వేతనం కోసం రూ.126 కోట్లు, క్రిస్టియన్ కార్పొరేషన్‌కు రూ.132 కోట్లు కేటాయించారు. మైనార్టీల అభ్యున్నతికి పాటుపడుతున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఈ ఏడాది ప్రత్యేకంగా ఎటువంటి కేటాయింపులూ చేయలేదు.

మోసపూరిత బడ్జెట్ కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బడ్జెట్‌లో దళితులకు కేటాయించాల్సిన నిధులు 23 శాతం నిధుల కేటాయింపు జరగలేదు. సబ్ ప్లాన్ నిధులు నవరత్నాల పథకాల కోసం కేటాయింపు చేసినట్లుగా చూపిస్తుండటం సరికాదని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్లప్ప, ఆండ్ర మాల్యాద్రి తెలిపారు. దళిత వాడల్లో అభివృద్ధి జరగలేదని ఎస్‌సి కార్పొరేషన్‌ని నిర్వీర్యం చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుంది. ఈ సంవత్సరం కేటాయింపులు పెరిగినట్లు చూపారు. అవి దళితవాడల అభివృద్ధి కోసం కాకుండా గత సంవత్సరం నవరత్నాలు కోసం ఖర్చుచేసినట్లు చూపటం సిగ్గుచేటు. జనాభా ప్రాతిపదికన రూ.26,194 కోట్లు దళితుల సంక్షేమానికి కేటాయించాల్సివుంది. కానీ రూ.20 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ అమలుకు కనీసం 23 శాతం నిధులు కేటాయించాలి. గత సంవత్సరం రూ.20 వేల కోట్లు కేటాయించారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.15,873 కోట్లు

- ఎపి గ్రామీణ రహదారి ప్రాజెక్టుకు శ్రీకారం
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీకి రూ.5 వేల కోట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర బడ్జెట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.15,873 కోట్లు కేటాయించారు. 2022-23లో రూ.15,846 కోట్లు కేటాయించగా, ఖర్చు మాత్రం రూ.9803.76 కోట్లు ఉంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.27.40 కోట్లు అంచనాలు పెంచి రూ.15,873 కోట్లు కేటాయించినట్లు బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యాన చేపట్టే అభివృద్ధి పనుల్లో ఏసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌వెస్టుమెంట్ బ్యాంకు ద్వారా రూ.731 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ ఏడాది కొత్తగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారి ప్రాజెక్టు ఏర్పాటు చేశారు. 250 అంతకంటే ఎక్కువ జనాభా ఉండి రహదారుల అనుసంధానం లేని ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టు ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరంలో 3,692 కిలోమీటర్ల రహదారులను నిర్మించాలని నిర్ణయించారు. తద్వారా 2,461 నివాసాలను కలుపుకునేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ రహదారులు మెరుగుపడటం వల్ల మార్కెట్ వృద్ధి చెంది రోజువారీ వేతనాలు పెరుగుదలకు అవకాశం ఉంటుందని బడ్జెట్ ప్రతిపాదనల్లో అంచనా వేశారు. గ్రామీణ సడక్ యోజన ద్వారా రూ.875 కోట్లు కేటాయించారు. పంచాయతీరాజ్ రహదారులకు రూ.149 కోట్లు కేటాయించారు. గ్రామీణాభివృద్ధి ద్వారా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ.5 వేల కోట్లు కేటాయించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ భవనాల నిర్మాణాల కోసం మెటీరియల్ కాంపోనెంట్‌తో పనులు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా 18 లక్షల మందికి పనులు కల్పిస్తున్నట్లు ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. ఇందుకోసం రూ.5 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రతిపాదనల్లో తెలిపారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి పథకాలకు రూ.1,410 కోట్లు కేటాయించారు.

డ్వాక్రా మహిళలకు రూ.700 కోట్లు

డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.700 కోట్లు కేటాయించారు. జాతీయ గ్రామీణ పేదరిక నిర్మూలన పథకానికి (ఎన్‌ఆర్‌ఎల్‌హెచ్‌ఎం) రూ.4,256 కోట్లు, వైఎస్ఆర్ జలకళ పథకం ద్వారా పొలాల్లో బోర్లు నిర్మాణానికి రూ.252 కోట్లు, ఇందిరా గాంధీ జాతీయ ఓల్డేజ్, విడో పింఛను పథకానికి రూ.317 కోట్లు, ప్రధాన మంత్రి క్రిషి సంచయి యోజన వాటర్ షెడ్ అభివృద్ధికి రూ.100 కోట్లు, స్వచ్ఛభారత్ (గ్రామీణ్)కు రూ.475 కోట్లు, వెనుకబడిన ప్రాంతాల్లో తాగునీటి పథకాలకు రూ.37 కోట్లు కేటాయించారు.

బడ్జెట్‌లో చేనేతకు మొండిచేయి

- రూ.2000 కోట్లు కేటాయించాలని డిమాండ్

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

అసెంబ్లీ బడ్జెట్‌లో చేనేత రంగానికి రాష్ట్రప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం అన్యాయమని ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకష్ణ, రాష్ట్ర నాయకులు డి రామారావు, కె వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయం తరువాత చేనేత రంగం రెండవ ప్రాధాన్యత కలిగిన రంగంగా రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని, నేడు అసెంబ్లీ బడ్జెట్‌లో నేతన్న నేస్తం పథకానికి రూ.200 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారన్నారు. గత పార్లమెంటు సమావేశంలో ఎంపి విజయసాయిరెడ్డి చేనేతకు రూ.25 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారని, రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం రూ.రెండు వేల కోట్లయినా కేటాయించలేదని అన్నారు. రాష్ట్రంలో సహకార రంగానికి ప్రభుత్వం యారన్ సబ్సిడీ, పావలా వడ్డీ, త్రిఫ్ట్ ఫండ్ రిబేటు కింద బకాయి ఉన్న వాటికీ నిధులు కేటాయించలేదని, నేతన్న నేస్తం కూడా సొంత ఇల్లు ఉన్న వారికి అమలు చేస్తున్నారని, షెడ్ కార్మికులకు ఈ స్కీం అమలు జరపడం లేదని తెలిపారు. రాష్ట్రంలో రెండు లక్షల మగ్గాలపై చేనేత కార్మికులు నేత నేస్తున్నారని, దానిపై ఆధారపడిన ఉపవృత్తుల వారు మరో రెండు లక్షల మంది ఉన్నారని, వారందరికి న్యాయం చేస్తానన్న ముఖ్యమంత్రి బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం చేశారని విమర్శించారు. చేనేతను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తగిన ఫలితాన్ని అనుభవిస్తుందన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా ప్రజల దృష్టికి తేవడమేమనగా, ఐపిఎల్ **("టర్మ్")**2027 సీజన్ 1 అక్టోబర్ 2022 నుండి ప్రారంభమై, 30 సెప్టెంబర్ 2027 తరువాత కాలవ్యవధిలో ఇండియన్ సబ్‌కాంటినెంట్ **("టెర్రిటరీ")** యొక్క టెర్రిటరీ కొరకు దీని రెగులర్ సబ్‌కంటినెంట్ **("ఎక్స్‌క్లూసివ్ టెలివిజన్ హక్కులు")** అనుసరించి దీని చానల్స్ యొక్క సైమల్‌కాస్ట్‌గా కమర్షియల్ ఆవరణలో ఐపిఎల్ మ్యాచుల యొక్క పబ్లిక్ స్క్రీనింగ్స్‌తోసహా ఇండియన్ ప్రీమియర్ లీగ్ **("ఐపిఎల్")** (2023, 2024, 2025, 2026 మరియు 2027 సీజన్లు కలిగియున్న) ప్రత్యేక టెలివిజన్ మిడియా హక్కులును ఇండియాలో స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ **("స్టార్ ఇండియా")** కు, బోర్డు ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ మంజూరుచేసింది.

టాటా అనునది ఐపిఎల్ యొక్క 2023 ఎడిషన్ యొక్క టైటిల్ స్పాన్సర్ చేస్తుంది. స్టార్ ఇండియా, దీని సామర్థ్యంలో టెర్రిటరీలో థర్డ్ పార్టీ పై ప్రత్యేక టెలివిజన్ హక్కులను స్వాధీం మరియు అడ్మినిస్టర్, మానిటర్ చేయుటకు, టెలివిజన్ మిడియా హక్కుల కొరకు ప్రత్యేక లైసెన్స్ పొందింది. స్టార్ ఇండియా యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఏదేని వ్యక్తికి ఇట్టి కార్యకలాపాలు చేయుటకు అనుమతిలేదు. ఏదైతే ప్రత్యేక టెలివిజన్ హక్కులతో ఏదేని విధానంలో ఇంటర్‌ఫేర్‌లో ఇనిఫ్రింజ్‌చేయరాదు కాని టాటా ఐపిఎల్ 2023 మాచెస్ (లేదా అందు ఏదేని భాగం) యొక్క బ్రాడ్ కాస్ట్‌చేయుటకు అపరిమితం అవునది ప్రజల కొరకు టెలివిజన్ అందుబాటులో ఉంటుంది.

స్టార్ ఇండియా నుండి లైసెన్స్/ముందస్తు అధికార అనుమతి తీసుకోకుండా టెర్మ్ వ్యవధిలో టెర్రిటరీలో ఏవేని స్టార్ ఇండియా యొక్క ప్రత్యేక టెలివిజన్ హక్కులు ఉల్లంగించుటలో టాటా ఐపిఎల్ 2023 మ్యాచెస్ (టెలివిజన్ లైవ్ ఫీడ్, పబ్లిక్ స్క్రీనింగ్‌తో సహా) ఏవరికైన అనుమతిలేదు.

ఈ ప్రకటన ద్వారా, ప్రైవేట్ కేబుల్& సాటిలైట్ ఆపరేటర్స్ (కేబుల్/డిటిహెచ్/ఐపిటివి/హెచ్‌ఐటిఎస్)ను అనధికారికంగా మరియు ఏదేని ఇతర విధానంలో కాని ఏదేని డిస్ట్రిబ్యూషన్ ఫ్లాట్‌ఫారంతోసహా ప్రసారంచేయరాదు.

టాటా ఐపిఎల్ 2023 మ్యాచెస్ నుండి పైరేటెడ్ విషయంను వినియోగించుట నుండి రిఫ్రేయిన్‌చేసుకోవలసిందిగా ప్రజలను కోరబడుచున్నది లా& ఈక్విటీ క్రింద దీనికి అట్టి చర్యలు తీసుకొనుటకు మరియు స్టార్. లీగల్-డిస్నీ.కాం పై స్టార్ ఇండియాకు మరియుస్టార్ ఇండియాకు వెంటనే పైరసీ యొక్క అన్ని ఇన్స్టాన్సెస్ రిపోర్టుకు ప్రోత్సహించవలసిందిగా కోరబడుచున్నది.

ఈ విషయంలో ఏదైతే స్వీకరించిన ఏవేని ఫిర్యాదును త్వరిత గతిన చూసి మరియు స్టార్ ఇండియా, ఢిల్లీకి బయట ప్రాతిపదికన దీని టెలివిజన్ చానల్స్ యొక్క పైరసీ మరియు ఇన్‌ఫ్రింజిమెంట్ మానిటరింగ్ టీమ్ అంకితభావం కలిగియుంటుంది.

జారీచేసిన వారు:
స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: ఉర్మి ఎస్టేట్, 95, గన్‌పత్రావ్ కదం మార్గ్, సెనిసుల బిజినెస్ పార్కు ఎదురుగా, లోయర్ ప్యారేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400013.
బ్రాంచి ఆఫీసు: వాటిక బిజినెస్ సెంటర్, తాపర్ హౌస్, గేట్ నం.1 ఈస్ట్రర్న్& సెంట్రల్ వింగ్, మూడవ అంతస్తు, 124, జన్‌పథ్, న్యూఢిల్లీ-110 001.

ఇరిగేషన్ కిందికి

- పంటల సాగులో తగ్గుదల
- జనాలకు ధరాఘాతం
- ఆలిండియాతో పోటీ పడుతున్న నిరుద్యోగిత
- ఆర్థిక సర్వే వెల్లడి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రాష్ట్రంలో సాగునీటి పారుదల విస్తీర్ణం తగ్గింది. కాల్వల కింద సాగు తగ్గింది. ప్రజలు ధరాభారం ఎదుర్కొంటున్నారు. పంటల సాగు తగ్గింది. ఈ కఠోర వాస్తవాలు ప్రభుత్వం 2022-23 సంవత్సరానికి రూపొందించిన సామాజిక, ఆర్థిక సర్వేలో నిక్షిప్తమయ్యాయి. రాష్ట్రంలో స్థూల ఇరిగేషన్ మునుపటి ఏడాది కంటే తగ్గిపోయింది. 2021-22లో 39.85 లక్షల హెక్టార్లు కాగా ఇప్పుడు 38.44 లక్షల హెక్టార్లు. కాల్వలు, బావులు, చెరువులు, ఇతర సదుపాయాల ద్వారా జరిగే సాగును ఇరిగేషన్ కింద పరిగణిస్తారు. తగ్గిన విస్తీర్ణం కాల్వల కిందనే తగ్గింది. నికర సాగు స్వల్పంగా పెరిగింది. 29.36 లక్షల హెక్టార్ల నుంచి 29.52 లక్షల హెక్టార్లకు పెరిగింది. చెరువులు, బావుల కింద సాగు స్వల్పంగా పెరిగింది. ఈ కాలంలో పంటల సాగు తగ్గగా ఉత్పత్తి పెరిగింది. గతంలో ఖరీఫ్, రబీ కలుపుకొని 41.34 లక్షల హెక్టార్లలో పంటలు సాగు చేయగా ప్రస్తుత ఏడాదిలో సాగు 39.59 లక్షల హెక్టార్లకు తగ్గింది. కాగా ఆహార ధాన్యాల దిగుబడి 154.85 లక్షల టన్నుల నుంచి 169.30 లక్షల టన్నులకు పెరుగుతుందని అంచనా వేశారు.

ధరల మంట

ప్రజలకు ధరల మంట పెరిగింది. బియ్యం, పప్పు, ఉప్పు, అన్ని నిత్యావసరాల ధరలూ పెరిగాయని ఆర్థిక సర్వే వెల్లడించింది. వినియోగదారుల ధరల సూచి ఒక్క సంవత్సరంలో 6.30 శాతం నుంచి 7.39 శాతానికి పెరిగింది. హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ 151.3 నుంచి 159.6 శాతానికి పెరిగింది. నిరుద్యోగిత 4.1 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఆలిండియా సగటు 4.2 శాతానికి దగ్గరగా ఉంది.

కౌలు రైతులకు పరపతి స్వల్పం

కౌలు రైతులకు ఈ కాలంలో 5,38,613 సిసిఆర్‌సిలు జారీ చేయగా కేవలం 80,505 మందికే బ్యాంకుల్లో రుణాలిచ్చారు. రైతు భరోసా సాయాన్ని భూమి లేని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ కౌలు రైతులందరికీ వర్తింపజేస్తామనగా, ఆర్‌ఒఎఫ్‌ఆర్, ఎండోమెంట్స్ భూములు చేసుకునే వారితో కలుపుకొని 1.97 లక్షల మందికే సహాయం అందించారు.

కౌలు రైతుల సమస్యలపై బడ్జెట్‌లో సవరణలు చేయాలి

- ఎపి కౌలు రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న 62 శాతం ప్రజలకు ఈ బడ్జెట్‌లో భరోసా ఇవ్వలేదని, కౌలు రైతుల సమస్యలపై బడ్జెట్‌లో స్పష్టమైన సవరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సుమారు 32 లక్షల కుటుంబాలు (కోటి మంది ప్రజలు) కౌలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని, నిబంధనలు సడలించి వారందరికీ పంట సాగు హక్కుదారుల పత్రం మంజూరు చేయడంపై ఈ బడ్జెట్లో మాటమాత్రం ప్రస్తావన లేదని పేర్కొన్నారు. సొంత భూమిలేక కౌలు వ్యవసాయం చేస్తున్న ఒసి కులాలకు ఎందుకు రైతు భరోసా ఇవ్వటం లేదో బడ్జెట్లో చెప్పలేదని తెలిపారు. రైతు భరోసా 52 లక్షల మంది రైతులకు రూ.4020 కోట్లు కేటాయించినా, దీనిలో కౌలు రైతుల వాటా ఎంత? అనే వివరాలు లేవని తెలిపారు. గత సంవత్సరం కేవలం లక్ష మందికి మించి కౌలు రైతులకు రైతు భరోసా అందలేదని, రాష్ట్రంలో ఏటా కౌలు వ్యవసాయం పెరుగుతున్నా దానికి అనుగుణంగా బడ్జెట్లో ప్రతిపాదన లేకపోవడం బాధాకరని పేర్కొన్నారు. సుబాబుల్, పత్తి, పప్పు సెనగ కొన్ని ప్రాంతాల్లో వరికి మరికొన్ని పంటలకు ప్రభుత్వం చెప్పిన ధర అందడం లేదని, ఈ పరిస్థితుల్లో ఈ బడ్జెట్లో ధరల స్థిరీకరణకు కేటాయించిన రూ.3 వేలకోట్లు ఏ మాత్రం చాలదని, ధరల స్థిరీకరణకు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలోని కౌలు రైతులు, సన్నా, చిన్నకారు రైతులు ఈ బడ్జెట్‌పై తమ ఆందోళన, నిరసన తెలియజేయాల్సిందిగా పిలుపునిచ్చింది.

రాష్ట్రం అప్పుల కుప్ప

రూ.4,83,008 కోట్లకు చేరిన రుణభారం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర అప్పులు మొత్తం 4,83,008 కోట్లకు చేరాయి. దీనర్థం రాష్ట్రంలో ప్రతి ఒక్కరి నెత్తి మీద రూ.1,07,335 చొప్పున రుణ భారం ఉందన్నమాట. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.4.26 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర రుణభారం ఏడాది వ్యవధిలో రూ.57 వేల కోట్లు అదనంగా పెరిగింది. జిఎస్‌డిపిలో ఇది 33.32 శాతం అని ఆర్థికశాఖ గణాంకాలు తెలియజేస్తున్నాయి

విభాగం	మొత్తం (రూ. కోట్లలో)
బహిరంగ మార్కెట్ ద్వారా	3,61,124
కేంద్రం నుంచి	26,296
చిన్న మొత్తాల నుంచి	6,602
ప్రావిడెండ్ ఫండ్	32,246
డిపాజిట్లు	38,841

అప్పుల బడ్జెట్ : సోము వీర్రాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అప్పులను ఆదాయంగా చూపించకూడదని రిజర్వు బ్యాంకు సూచనలు కూడా పరిగణనలోకి తీసుకోకుండా అసెంబ్లీ సాక్షిగా ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అంకెల గారడీతో మాయ చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పేర్కొన్నారు. విదేశీ ప్రముఖుల వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ బడ్జెట్‌కు తన వాదనలను సమర్థించుకుంటూ రాష్ట్ర ప్రజలకు అవాస్తవాలను శాసనసభలో వెల్లడించారన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

సాగునీటికి ఫ్చ్...

- ప్రాధాన్యతా ప్రాజెక్టుల ప్రస్తావన నిల్
- సాగునీటి రంగానికి రూ 11,908 కోట్లు
- పోలవరానికి రూ 5,414 కోట్లు
- పునరావాసానికి నామమాత్రపు కేటాయింపులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గురువారం శాసనసభలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో జలవనరులశాఖకు చేసిన కేటాయింపు రైతులకు నిరాశనే మిగిల్చింది. రాష్ట్రంలో ప్రభుత్వం నిర్దేశించుకున్న ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా దాదాపు రూ.25 వేల కోట్లు అవసరం కాగా, ప్రస్తుతం పురోగతిలో వున్న ప్రాజెక్టులు పూర్తికావాలంటే దాదాపు రూ.75 వేల కోట్లకు పైగా కావాలని జలవనరులశాఖ అంచనా. అయితే ఈ బడ్జెట్‌లో రూ.11,908 కోట్లను మాత్రమే కేటాయించింది. రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు బడ్జెట్లలో సాగునీటి రంగానికి ఏటేటా నిధులు తగ్గిస్తూ వచ్చిన ప్రభుత్వం గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది కేవలం రూ 500 కోట్లుమాత్రమే పెంచింది. అవసరాలతో పోల్చుకుంటే ఇది ఏ మూలసకూ సరిపోదు. గత ప్రభుత్వ హాయంలో 2018-19 బడ్జెట్‌లో రూ.16,978 కేటాయిస్తే ఈ ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లోనే భారీగా కోతలుపెట్టి 2019 -20లో రూ.13,139 కోట్లను కేటాయించింది. 2020-21లో రూ.11,805 కోట్లు, 2021-22లో రూ 12,431 కోట్లు, 2022-23లో 11,482 కోట్లు కేటాయించింది. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి నిర్మాణ పనులకు రూ 1,098 కోట్లు, ఆర్అండ్ఆర్‌కు రూ 1,450 కోట్లు, భూసేకరణ కోసం రూ.1,358 కోట్లు కలిపి మొత్తం రూ.5,414కోట్లను కేటాయించింది. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ప్రాజెక్టులకు కేటాయింపులు అరకొర చేశారు. రాష్ట్రంలో ప్రధాన ప్రాజెక్టుల కేటాయింపులు ఇలా వున్నాయి. కోట్లలో

నెంబర్ ప్రాజెక్టు పేరు	గత ఏడాది బడ్జెట్	సవరించిన అంచనా	ఈ ఏడాది కేటాయింపు
1 పోలవరం	4,668.00	2,296.00	5414.61
2 తెలుగుగంగ	466.18	506.21	798.11
3 గాలేరునగరిసుజల స్రవంతి	438.00	230.00	855.35
4 హంద్రీనీవాసుజల స్రవంతి	337.90	1,255.00	270.17
5 వెలిగొండ	1,094.00	422.00	310.00
6 వంశధార ప్రాజెక్టు	103.00	182.78	180.76
7 తోటపల్లి	294.32	258.44	329.72
8 తారకరామ	124.30	23.00	50.00
9 మహేంద్రతనయ	489.30	289.86	394.23
10గుండ్లకమ్మ	....	....	30.00
11గోదావరి డెల్టా	76.79	46.30	23.37
12కృష్ణా డెల్టా	599.58	137.82	279.06
13కర్నూలు సిజ	345.93	376.78	593.86
14 సోమశిల-స్వర్ణముఖి	62.55	55.29	41.92

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీస్: 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్ర కుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కొటక్ ఇన్‌ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్‌ఫినిటి పార్క్, జనరల్ ఏ.కే వైద్య మార్గ్, మలడ్ (ఈ)), ముంబాయి-400097 www.kotak.com

వేలం-ప్రకటన

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు స్వాధీనపరుచుకొని వేలం వేస్తుంది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం ఇక్కడ నిర్వహించబడుతుంది:-
తేది: 27-మార్చి-2023 & 28-మార్చి-2023 & 29-మార్చి-2023 మరియు 31-మార్చి-2023, సమయం: ఉ.11.00 గం.లకు
ప్రదేశం: సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎల్/ఎపిఎసి	పార్టీ పేరు	రాష్ట్రం	సబ్ లొకేషన్	బ్రాంచి పేరు	స్థూల బరువు	వేలం తేది
2289446	అంద్రాజు తేజ	ఎపి	విజయవాడ	భీమవరం	96.50	27-Mar-23
2475917	మోక శ్రీను	ఎపి	విజయవాడ	భీమవరం	29.60	27-Mar-23
2349213	కున జ్యోతి	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	441.00	28-Mar-23
2474636	కురాడ హారిక	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	11.60	28-Mar-23
2439398	గడ్డం నరేంద్ర రెడ్డి	ఎపి	విజయవాడ	గాయత్రి నగర్	11.40	29-Mar-23
2447312	కాపాక శైలజ	ఎపి	విజయవాడ	గాయత్రి నగర్	71.10	29-Mar-23
2477681	నామల కల్పన	ఎపి	విజయవాడ	గాయత్రి నగర్	18.00	29-Mar-23
2463222	రామ కోటేశ్వర రావు ఓలిశెట్టి	ఎపి	విజయవాడ	గాయత్రి నగర్	62.80	29-Mar-23
2455964	మద్దిరాల రంగ స్వామి	ఎపి	విజయవాడ	గిద్దలూరు	15.90	29-Mar-23
2409665	హరి కార్తిక్	ఎపి	విజయవాడ	లబ్బీపేట	53.40	29-Mar-23
2470758	కుండ్లపుడి రాజ రంగారెడ్డి	ఎపి	విజయవాడ	లబ్బీపేట	53.50	29-Mar-23
2127293	పవన్ కుమార్ మిచనగట్ల	ఎపి	విజయవాడ	లబ్బీపేట	28.80	29-Mar-23
2310608	అంగజాల ఆదినారాయణ	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్డు	37.20	29-Mar-23
2449198	చింతామణి సాయి ప్రసాద్	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్డు	39.20	29-Mar-23
2464391	కనమర్లపుడి వెంకట శ్రీనివాసరావు	ఎపి	విజయవాడ	మార్కాపురం	178.80	28-Mar-23
2272340	పెంచికల కాసయ్య	ఎపి	విజయవాడ	మార్కాపురం	48.50	28-Mar-23
2203526	సయ్యద్ మస్తాన్ వలి	ఎపి	విజయవాడ	మార్కాపురం	19.20	28-Mar-23
2249372	వసీం షేక్	ఎపి	విజయవాడ	మార్కాపురం	9.80	28-Mar-23
2450579	కందల హర్ష వర్ధన్	ఎపి	విజయవాడ	నెల్లూరు	12.02	27-Mar-23
2463931	కందల హర్ష వర్ధన్	ఎపి	విజయవాడ	నెల్లూరు	9.35	27-Mar-23
2467038	నికిత కురపాటి	ఎపి	విజయవాడ	నెల్లూరు	60.84	27-Mar-23
2380664	పిండి కొట్టు భారతి	ఎపి	విజయవాడ	నెల్లూరు	140.62	27-Mar-23
2466640	అల్లం ధనలక్ష్మి	ఎపి	విజయవాడ	పాలకొల్లు	29.80	27-Mar-23
2447495	పెండ్యాల సతీష్ చంద్ర కుమార్	ఎపి	విజయవాడ	పాలకొల్లు	59.50	27-Mar-23
2453475	సాల ప్రసాద్	ఎపి	విజయవాడ	పాలకొల్లు	20.90	27-Mar-23
2444030	వెంకటేష్ పాతికొండ	ఎపి	విజయవాడ	పాలమనేరు	32.80	29-Mar-23
2477421	రాకేష్	ఎపి	విజయవాడ	పాపనాయుడు పేట	15.80	29-Mar-23
2468917	తాలేటి నవీన్	ఎపి	విజయవాడ	పాపనాయుడు పేట	31.40	29-Mar-23
2480302	బోటు నాగరాజు	ఎపి	విజయవాడ	పార్వతీపురం	67.60	28-Mar-23
2465109	కందపు గంగునాయుడు	ఎపి	విజయవాడ	పార్వతీపురం	47.00	28-Mar-23
2464889	దామమ్ ఇబ్రహీం	ఎపి	విజయవాడ	పెనుకొండ	118.20	29-Mar-23
2307100	తలారి గంగాధర్	ఎపి	విజయవాడ	పెనుకొండ	11.90	29-Mar-23
2293260	జోగ భాస్కరరావు	ఎపి	విజయవాడ	రామ్ నగర్	112.10	28-Mar-23
2282488	కుమారస్వామి కాటూరి	ఎపి	విజయవాడ	రావులపాలెం	26.80	27-Mar-23
2240466	కొంగితాల వెంకటేష్	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	21.80	31-Mar-23
2257880	సంగ శరత్ సత్యసాయి	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	20.80	31-Mar-23
2487000	ఎర్ర భాను ప్రకాష్	ఎపి	విజయవాడ	తాడేపల్లి గూడెం	32.80	31-Mar-23
2471092	దాసరి నాగ దుర్గారావు	ఎపి	విజయవాడ	తాడేపల్లి గూడెం	30.50	27-Mar-23
2465914	వల్లూరి యశశ్వి	ఎపి	విజయవాడ	తాడేపల్లి గూడెం	15.80	27-Mar-23
2479814	వల్లూరి యశశ్వి	ఎపి	విజయవాడ	తాడేపల్లి గూడెం	11.10	27-Mar-23
2380419	బేతిరెడ్డి గీత నాగ శివారెడ్డి	ఎపి	విజయవాడ	తణుకు	38.00	27-Mar-23
2482361	చొక్క కాంతారావు	ఎపి	విజయవాడ	తెనాలి	46.30	31-Mar-23
2345470	జి. జయలక్ష్మి	ఎపి	విజయవాడ	తిరుపతి	25.90	29-Mar-23
2461756	టి. వెంకటేశ్వర్లు	ఎపి	విజయవాడ	తిరుపతి	9.40	29-Mar-23
2301065	తీగెల సుబ్బారావు	ఎపి	విజయవాడ	వెంకోజీపాలెం	198.90	28-Mar-23
2490136	జాస్తి ప్రసాద్ బాబు	ఎపి	విజయవాడ	విద్యానగర్	29.40	31-Mar-23
2331339	వత్రం శివ లక్ష్మి	ఎపి	విజయవాడ	విద్యానగర్	145.60	31-Mar-23
1794083	నోడగాల సాయి కుమార్	ఎపి	విజయవాడ	వాల్టేర్	10.30	28-Mar-23
2226727	తాడేపల్లి వెంకటేశ్వరరావు	ఎపి	విజయవాడ	వాల్టేర్	164.60	28-Mar-23

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాప్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలం ను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం ప్రక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, ఫోన్ : 9160017918

సంపాదకీయం

గ్రామ స్వరాజ్యం ఇలానా..!

గ్రామ పంచాయతీలకు, ఇతర గ్రామీణ స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, ఇతర స్టేక్‌హోల్డర్ల సామర్థ్యం పెంపుదల, శిక్షణ కోసం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జిఎస్‌ఎ) కింద రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయకపోవడం దారుణం. ఈ విషయంపై కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తప్పుబట్టడం గమనార్హం. 2022-23 ఆర్థిక సంవత్సరానికి (2022 డిసెంబర్ 31 నాటికి) ఈ పథకం కింద 19 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నిధులు ఇవ్వలేదని పేర్కొంది. అంటే సగానికిపైగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నిధులివ్వలేదన్నమాట. అదేవిధంగా, 2021-22కి సంబంధించి ఇప్పటికీ తొమ్మిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నిధులు విడుదల కాలేదంటే గ్రామీణ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల శిక్షణ, నాయకత్వ లక్షణాల అభివృద్ధి వంటి అంశాలపై కేంద్రానికి ఎంత శ్రద్ధ వుందో తేటతెల్లం చేస్తోంది. పైపెచ్చు అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించకపోవడం, ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్దేశించిన సూచనలను పాటించకపోవడమే నిధులు విడుదల కాకపోవడానికి కారణమని తెలపడం మరీ అన్యాయం. అనేక రాష్ట్రాలకు ఈ విధంగా నిధులను నిలిపివేయడం పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఈ ముఖ్యమైన ఆర్‌జిఎస్‌ఎ పథకం పురోగతిని అడ్డుకుంటుందన్న పార్లమెంటరీ స్థాయీసంఘం ఆవేదన సహజమైనది, సహేతుకమైనదీను. కమిటీ సిఫార్సు చేసిన విధంగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఏకరీతిలో నిధులు విడుదలయ్యేలా ఆర్థిక మంత్రిత్వ శాఖ నిబంధనలు, అవసరమైన పత్రాల సమర్పణలో పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ క్రియాశీలకంగా ఉండాలి. అటువంటి విషయాలను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో అత్యున్నత స్థాయిలో చేపట్టి ఆర్‌జిఎస్‌ఎ నిధులు జాప్యం లేకుండా విడుదలయ్యేలా చూడాలి.

రాష్ట్రాలకు రాజ్యాంగబద్ధంగా బదలాయించవలసిన నిధులను కేంద్ర ప్రభుత్వం బిగబట్టడం ఫెడరల్ స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగించడమే. నరేంద్ర మోడీ అధికారానికి వచ్చాక ఇటువంటి చర్యలు అంతకంతకూ పెరుగుతుండడం ఆందోళనకరం. గ్రామ సీమల నుండి నాయకత్వం పైస్థాయికి ఎదిగి రావాలంటే వారికి చట్ట, రాజ్యాంగపరమైన అంశాలపై శిక్షణనివ్వడం, ఉపన్యాసం చేయడం మొదలు నచ్చజెప్పడంతో సహా తమ వాదనాపటిమతో ప్రజలందరినీ ఏకతాటిపై నడిపే విధంగా వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయాలి. అటువంటి కృషికి ఆర్‌జిఎస్‌ఎ వంటివి ఎంతో అవసరం. ఐఎఎస్, ఐపిఎస్ అధికార్లకూ విధాన నిర్ణేతలకూ ఎప్పటికప్పుడు శిక్షణనివ్వడానికి అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి వంటి అనేక ప్రముఖ సంస్థలున్నాయి. మరి అలాంటిది గ్రామీణ ప్రజాప్రతినిధుల శిక్షణ సంస్థలపట్ల కేంద్రం ఇలా వ్యవహరించడం తగునా? నిధులివ్వాలంటేనే ఏదో ఒక కొర్రీ వేసే వైఖరిని ఆర్థిక శాఖ విడనాడి ఆచరణాత్మకంగా వ్యవహరించడం అవసరం.

కేంద్రం తీరు అలా వుండగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు వచ్చిన ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లను విద్యుత్ బిల్లులకు మళ్లించడం వంటి చర్యలకు పాల్పడడం సరి కాదు. సర్పంచ్‌ల చెక్ పవర్‌పై సైతం వేటు వేయడానికి పూనుకోవడం మరీ దారుణం. బాపూజీ ప్రవచించిన గ్రామస్వరాజ్యాన్ని సాధించాలంటే ఆయా గ్రామసీమల అభివృద్ధికి, పౌర అవసరాలు తీర్చడానికి అవసరమైన నిధులు లేకుండా సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ఏం చేయగలరు? ఎన్నికైన ఆ ప్రజా ప్రతినిధులు కేవలం ఉత్సవ విగ్రహాల మాదిరి మిగిలిపోవాలా? అంతకంటె ముఖ్యంగా ఆయా గ్రామాల దుస్థితికి బాధ్యత నిధులు మళ్లించిన రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవలసి ఉంటుంది. గ్రామాలు బాగుంటేనే మండలాలు, జిల్లాలు, రాష్ట్రాలు, యావత్ దేశం బాగుంటుందన్న విషయం అందరికీ తెలిసిందే! కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్థానిక సంస్థలకు అందజేయాల్సిన నిధులను వాటికి వెంటనే జమ చేయాలి. లేకపోతే గ్రామీణాభివృద్ధికి నిధుల సాధన కోసం ఇప్పటికే ఆందోళన బాట పట్టిన ప్రజా ప్రతినిధులు మరింతగా ఉద్యమించక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితికి బాధ్యత ముమ్మాటికీ ప్రభుత్వాలదే.

మహనీయుని మాట

కులం, మతం ప్రాతిపదికగా కాక... సెక్యులరిజం, సమానత్వం ఆధారంగా భారత పౌరులు మెలగాలి.

- మోక్షగుండం విశ్వేశ్వరయ్య, భారత ఇంజనీరు, పండితుడు.

Mokshagundam visvesvaraya

ప్రతిపక్షాలపై దాడికి ఇ.డి ఆయుధం

విశ్లేషణ

ప్రతిపక్షాలపై మోడీ ప్రభుత్వం కొత్త రకమైన దాడిని ప్రారంభించడంతో కేంద్ర దర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి) కార్యకలాపాలు పెచ్చరిల్లాయి.

గత రెండు వారాల్లో ఢిల్లీ డిప్యూటీ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను ప్రశ్నించడానికి సిబిఐ సమన్లు జారీ చేసి, అరెస్టు చేసింది. అలా జైల్లో వుండగానే, ఇ.డి మళ్ళీ అయనను అరెస్టు చేసింది. ఆర్‌జెడి నేత లాలూ ప్రసాద్ యాదవ్ భార్య రబ్రీ దేవిని కూడా సిబిఐ ప్రశ్నించింది. ఆ తర్వాత ఉద్యోగాలకు భూమి కుంభకోణంలో లాలూ ప్రసాద్‌ను కూడా ఢిల్లీలో ప్రశ్నించింది. ఈ కుంభకోణం దాదాపు దశాబ్దం కిందట జరిగిందని భావిస్తున్నారు. సిబిఐ చర్యలను తర్వాత కాలంలో ఇ.డి అనుసరించింది. ఢిల్లీలో తేజస్వి యాదవ్ నివాసం పైన, వారి కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్ళపైన మొత్తంగా 24 చోట్ల దాడులు జరిగాయి. సిబిఐ దర్యాప్తు నివేదికను దాఖలు చేసింది. దాని ఆధారంగా ఇ.డి రంగంలోకి దిగి మనీ లాండరింగ్ నిరోధక చట్టాన్ని (పిఎంఎల్‌ఎ) అమలు చేసింది. పిఎంఎల్‌ఎ నిబంధనలు అత్యంత నిరంకుశంగా వున్నాయి. అరెస్టు చేయడానికి, సోదాలు జరిపి ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి, జైల్లో పెట్టడానికి, బెయిల్ మంజూరు కూడా కష్టమయ్యే రీతిలో ఇ.డి కి అధికారాలను కట్టబెట్టాయి.

మోడీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను ముఖ్యంగా ఇ.డి ని ప్రతిపక్షానికి వ్యతిరేకంగా ఆయుధంగా మార్చుకుంది. ఇ.డి, సిబిఐ లను ఆయుధాలుగా ఉపయోగించడం రాజకీయంగా దురుద్దేశపూరితమైన చర్య. దీనివల్ల రెండు రకాల ప్రయోజనాలు నెరవేరుతాయి. ఒకవైపు, ప్రతిపక్షాలను అణచివేయడానికి దీన్ని ఉపయోగించుకుంటోంది. కీలక నేతలను ఎలాంటి విచారణలు జరపకుండా సుదీర్ఘకాలం పాటు జైళ్లలో మగ్గేలా చేయడానికి ఉపయోగపడుతోంది. ఈ ప్రక్రియే పెద్ద శిక్షలా మారుతోంది. మరోవైపు, ప్రతిపక్ష పార్టీలను చీల్చాలన్న లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు ఇ.డి ని ఉపయోగించుకుంటోంది. సిబిఐ-ఇ.డి ల ద్వారా బెదిరింపులకు పాల్పడి ఎంపిక చేసుకున్న కొద్దిమంది నేతలు బిజెపిలో చేరేలా చూస్తోంది.

ప్రస్తుత పరిస్థితుల్లో, ఢిల్లీలో ఆప్‌ను రాజకీయంగా ఓడించడం కష్టమని తేలడంతో బిజెపి ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ఆప్ మారింది. 2022 డిసెంబరులో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ సాధించిన విజయం ఇందుకు ఉదాహరణ. ఆప్ ప్రభుత్వంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యేందర్ జైన్‌ను మనీ లాండరింగ్ అభియోగాలపై 2022 మేలో అరెస్టు చేశారు. 9 నెలలైనా ఆయన ఇంకా జైల్లోనే మగ్గుతున్నారు. ఇక ఆప్ కీలక నేత, మరో మంత్రి మనీష్ సిసోడియా లిక్కర్ కుంభకోణంలో జైలు పాలయ్యారు. సిబిఐ అరెస్టుతో పాటు ఇ.డి కూడా అరెస్టు చేయడంతో ఆయనకు బెయిల్ రావడం మరింత కష్టమైంది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష పార్టీలు పరస్పర విరుద్ధమైన రాజకీయాలు, ప్రయోజనాలను కలిగి వుండడం సహజమే. వారికి ఒకరిపై ఒకరు పోటీ పడే స్వేచ్ఛ వుంటుంది. కానీ, మోడీ ప్రభుత్వ నిరంకుశ-ఫాసిస్ట్ తరహా దాడి ప్రతిపక్షాలన్నిటిపైనా జరుగుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజాతంత్ర హక్కులను కాపాడుకునేందుకు ప్రతిపక్షాలు తమ మధ్య వున్న అభిప్రాయ బేధాలను పక్కనబెట్టి వ్యవహరించాల్సి వుంటుంది. ఇది మినహా మరే వైఖరి తీసుకున్నా అది ఆత్మవంచనే అవుతుంది.

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివరిలో జరగాల్సి వున్నాయి. ఎలాగైనా రాష్ట్రంలో పుంజుకోవాలన్న లక్ష్యంతో బిజెపి పని చేస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి, బిఆర్‌ఎస్ నేత కెసిఆర్ కుమార్తె కె.కవితకు ఢిల్లీ లోని లిక్కర్ కుంభకోణంతో సంబంధమున్న ఆరోపణలపై ఇ.డి సమన్లు జారీ చేసింది. తన ఎన్నికల ప్రయోజనాల కోసం కేంద్ర సంస్థలను బిజెపి ఎలా ఉపయోగించుకుంటోందనేది ఈ చర్య ద్వారా మరింత స్పష్టమవుతోంది.

ఇక బీహార్ విషయానికి వస్తే, లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబ సభ్యులపై ఎన్నో ఏళ్ళనాటి పాత కేసును తిరగదోడడానికి, రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలకు ప్రత్యక్ష సంబంధం వుంది. బీహార్‌లో బిజెపిని ఒంటరిని చేసి నితీష్ కుమార్, జెడి(యు) మహాగట్‌బంధన్‌లో చేరడం బిజెపికి ఆగ్రహం తెప్పించింది. దాంతో అవినీతి మిషతో కేంద్ర సంస్థలను ప్రయోగించి మహాగట్‌బంధన్ కూటమిని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తోంది.

కేంద్ర సంస్థలను ఇతర ప్రయోజనాలకు వాడుకోవడం ద్వారా కూడా బిజెపి లాభపడుతోంది. వివిధ ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలపై ఒత్తిడి తెచ్చి లేదా వారిని ప్రలోభ పెట్టి ఆయా పార్టీల నుండి ఫిరాయించి బిజెపిలో చేరేలా చూస్తోంది. అస్సాం ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ గతంలో కాంగ్రెస్ పార్టీలో వుండగా శారదా కుంభకోణంలో సిబిఐ దర్యాప్తును ఎదుర్కొన్నారు. కానీ బిజెపిలో చేరిన తర్వాత, ఆయనపై ఇంక తదుపరి చర్యలే లేకుండా పోవడం దీనికి ప్రధాన ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అలాగే, పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి తృణమూల్ కాంగ్రెస్ నుండి బిజెపి లోకి ఫిరాయించారు. మహారాష్ట్రలో నారాయణ రాణె కూడా అంతే.

శివసేనలో చీలిక కారణంగా మహారాష్ట్రలో ఎంవిఎ ప్రభుత్వం కుప్పకూలడానికి కూడా పాక్షికంగా అదే కారణమని చెప్పవచ్చు. ఇ.డి ఒక పద్ధతి ప్రకారం చేపట్టిన చర్యల వల్లనే ఆ పరిణామాలు సంభవించాయి. శివసేన ఎంఎల్‌ఎలు ప్రతాప్ సర్‌నాయక్, యామిని జాదవ్, ఎం.పి భావనా గవాలి, తదితరులు ఏక్‌నాథ్ షిండే గ్రూపులో చేరేలా ప్రోత్సహించారు. వారిపై ఇ.డి కేసులు దాఖలు చేయడం, వారి ఆస్తులను జప్తు చేయడం వంటి చర్యలకు పాల్పడడంతో ఇక వారికి తప్పలేదు.

కర్ణాటకలో ఇటీవల నమోదైన అవినీతి కేసు...కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి, ఏకపక్ష స్వభావానికి స్పష్టమైన ఉదాహరణ. బిజెపి ప్రభుత్వ హయాంలో, పాలక పార్టీ ఎంఎల్‌ఎ కుమారుడు ప్రశాంత్ మదల్ లంచం తీసుకుంటున్నందుకు గాను విజిలెన్స్ విభాగ పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మొత్తంగా, పార్టీ కార్యాలయం నుండి, ఆయన నివాసం నుండి రూ. 6.73 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఎంఎల్‌ఎ మదల్ విరూపాక్ష ఛైర్మన్‌గా వున్న కార్పొరేషన్ నుండి పనులు చేసిపెట్టేందుకు ఈ ముడుపులు అందుకున్నారు. ఆశ్చర్యకరంగా, 24 గంటల వ్యవధిలో, ఎంఎల్‌ఎకి హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఆ తర్వాత ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఇదే గనుక ప్రతిపక్ష పార్టీ నేత అయినట్లైతే సిబిఐ, ఇ.డి లు వెంటనే రంగం లోకి దిగి చర్యలు తీసుకుని వుండేవి.

రాజకీయ నేతలపై ఇ.డి దాఖలు చేసిన కేసుల్లో 95 శాతం ప్రతిపక్ష నేతలపై, ఎన్నికైన ప్రజా ప్రతినిధులపై నమోదు చేసినవే. మిగిలిన 5 శాతం కేసులనైనా ఎప్పటికైనా శ్రద్ధగా విచారిస్తారా లేదా అనేది చూడాల్సి వుంది.

నిరంకుశ ప్రభుత్వానికి ఇ.డి ఒక బలమైన సాధనంగా మారింది. 2020లో పిఎంఎల్‌ఎకి చేసిన సవరణలు వ్యక్తులను అరెస్టు చేయడానికి, సోదాలు చేపట్టడానికి, ఆస్తులను స్వాధీనం చేసుకుని, జప్తు చేయడానికి విస్తృతాధికారాలు కట్టబెట్టాయి. దురదృష్టవశాత్తూ జస్టిస్ ఎం.ఎం.ఖాన్‌విల్కర్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం 2022 జులైలో ఈ సవరణలను సమర్థించింది. ఎఫ్‌ఐఆర్ తో సమానమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఇసిఐఆర్)ను ప్రతి కేసు లోనూ సంబంధిత వ్యక్తికి తప్పనిసరిగా ఇవ్వాల్సిన అవసరం లేదన్న నిబంధన కూడా ఆమోదించిన సవరణల్లో వుంది.

దీనితో సంతృప్తి చెందకుండా, గత వారంలోనే మార్చి 7వ తేదీన ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని రెవిన్యూ విభాగం ఒక గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఉన్నత పదవులలో వున్న రాజకీయ నేతలు (పిఇపి), ఎన్‌జిఓలను కూడా పిఎంఎల్‌ఎ పరిధి లోకి తీసుకురావాలన్నది ఆ నోటిఫికేషన్ సారాంశం. అంటే అటువంటి వ్యక్తుల, సంస్థల ఆర్థిక చరిత్ర మొత్తం ఇ.డి కి అందుబాటులో వుంటుంది. ప్రతిపక్ష రాజకీయ నేతలు, స్వచ్ఛంద సంస్థల నేతలను మరింత విస్తృతంగా లక్ష్యంగా చేసుకోవడాన్ని, వారిపై దాడి చేయడాన్ని ఇది సూచిస్తుంది.

కేంద్ర సంస్థల దుర్వినియోగం వల్ల తలెత్తుతున్న ముప్పు గురించి అందరిలో అవగాహన పెరుగుతోంది. కొన్ని పార్టీలు తీసుకుంటున్న వైఖరుల వల్ల బలమైన ఐక్యకార్యాచరణ, ప్రయోజనం లోపిస్తోంది. ఆప్ నేత మనీష్ సిసోడియాను సిబిఐ అరెస్టు చేసినపుడు...కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా ఢిల్లీ శాఖ అరెస్టును స్వాగతించడమే కాకుండా, ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌పై కూడా చర్య తీసుకోవాలని డిమాండ్ చేసింది. పైగా, ఆప్ ప్రభుత్వం ఫీడ్‌బ్యాక్ యూనిట్ (ఎఫ్‌బియు)ను ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ నేతలు లెఫ్టినెంట్ గవర్నర్‌కి లేఖ రాశారు. అవినీతి నిరోధక చట్టం కింద ఎఫ్‌బియు కేసులో సిసోడియాను విచారణ చేయడానికి సిబిఐకి అనుమతిస్తే సరిపోదని...దేశద్రోహం, చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద కూడా ఆప్ నేతలను ప్రాసిక్యూట్ చేయాలని కోరారు. దీనిపై ఆప్ కూడా దీటుగానే స్పందించింది. పదేళ్ళ క్రితమే ఎఫ్‌ఐఆర్ కూడా దాఖలైనప్పటికీ, నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించింది.

కేంద్ర దర్యాప్తు సంస్థలను ఎదుటి పార్టీపై ప్రయోగించాలని ప్రతి పార్టీ ఏదో రకంగా బిజెపి ప్రభుత్వాన్ని కోరుతుంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష పార్టీలు పరస్పర విరుద్ధమైన రాజకీయాలు, ప్రయోజనాలను కలిగి వుండడం సహజమే. వారికి ఒకరిపై ఒకరు పోటీ పడే స్వేచ్ఛ వుంటుంది. కానీ, మోడీ ప్రభుత్వ నిరంకుశ-ఫాసిస్ట్ తరహా దాడి ప్రతిపక్షాలన్నిటిపైనా జరుగుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజాతంత్ర హక్కులను కాపాడుకునేందుకు ప్రతిపక్షాలు తమ మధ్య వున్న అభిప్రాయ బేధాలను పక్కనబెట్టి వ్యవహరించాల్సి వుంటుంది. ఇది మినహా మరే వైఖరి తీసుకున్నా అది ఆత్మవంచనే అవుతుంది.

అయితే, ప్రతిపక్షానికి ఉమ్మడి ముప్పు ఎదురైనప్పుడు కలుస్తుంటాయి. ఇటీవల పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు తిరిగి ప్రారంభమైనపుడు ఆ ఉమ్మడి ముప్పే చాలా వరకు ప్రతిపక్ష పార్టీలను ఏకతాటిపైకి తీసుకు వచ్చింది. అదానీ-హిండెన్‌బర్గ్ అంశంపై దర్యాప్తు చేయాలని, ప్రతిపక్ష నేతలపై వేధింపులను ఆపాలని, వారిని లక్ష్యంగా చేసుకోవడాన్ని మానుకోవాలని డిమాండ్ చేస్తూ 18 ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు ఇ.డి కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లాలన్న కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్, ఆప్, బిఆర్‌ఎస్ వంటి విభిన్న ప్రయోజనాలు కలిగిన పార్టీలు ఈ సంయుక్త నిరసనలో భాగస్వాములు కావడం శుభ పరిణామం.

ప్రతిపక్షం ఈవిధంగా ఐక్యంగా నిలబడడంతో పాటు పిఎంఎల్‌ఎ నిరంకుశ నిబంధనలను సమీక్షించేందుకుగాను తక్షణం సుప్రీంకోర్టును ఆశ్రయించాలి. అప్పుడే ఈ అదనపు చట్టపరమైన, ఏకపక్ష నిబంధనలను ఇ.డి దుర్వినియోగపరచలేదు.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

ఎటూచ్చీ సీమ, ఉత్తరాంధ్రలకే దుర్గతి

వ్యాఖ్య



వి. శంకరయ్య

సాగునీటి రంగంలో అంతర్గతంగానూ అంతర్ రాష్ట్ర జల వివాదాల అంశంలోనూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాలతో మెట్ట ప్రాంతాలైన రాయలసీమ, ఉత్తరాంధ్రల వ్యవసాయ రంగంలో ముందు తీవ్ర సంక్షోభం ఏర్పడే అవకాశముంది. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న ఒత్తిడికి తలొంచి గోదావరి కావేరి అనుసంధానానికి అంగీకరించినా పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుండి నిధులు రాబట్టలేక నీటి నిల్వ సామర్థ్యం తగ్గించినా రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రధానంగా ఉమ్మడి విజయ నగరం, శ్రీకాకుళం జిల్లాల్లో సాగునీటి వసతి అటుంచి తాగునీటికి కటకటలాడవలసి వుంటుంది. ఇప్పటికే ఉమ్మడి కర్నూలు, అనంతపురం, శ్రీకాకుళం జిల్లాల్లో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంలో ఉపాధి లేకుండా వలసలు ఎక్కువగా వున్నాయి. తుదకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈ వైరస్ వుంది. ఆంధ్ర ప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు భవితవ్యం నేడు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. డయాఫ్రం వాల్ గొడవ ఒక దారికొచ్చినా ఇంకా బాలారిష్టాలు చుట్టు ముట్టే వున్నాయి.

ప్రాజెక్టు రెండవ డిపిఆర్ ఆమోదం, పెట్టుబడి అనుమతి లభించే అవకాశాలు కన్పించడం లేదు. అటు కేంద్రం ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదు. పక్కనే వున్న కర్ణాటకలో అప్పర్ భద్రకు కేంద్రం ఈ బడ్జెట్‌లో రూ. 5300 కోట్లు కేటాయించినా చట్ట భద్రతగల పోలవరానికి ఎగనామం పెట్టారు. ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు గాని పోలవరం మాట ఎత్తడం లేదు. రానున్న ఎన్నికల దృష్ట్యా ప్రాజెక్టు నిర్మాణం "మ మ" అనిపించేందుకు నీటి నిల్వ 41.15 మీటర్లకు పరిమితం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమౌతున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇదే జరిగితే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తిగా అటకెక్కినట్లే. పోలవరం రిజర్వాయర్‌గా కాకుండా ఒక బ్యారేజీగా మిగిలిపోతుంది. స్పిల్‌వే ఈపాటికే నిర్మాణం జరిగినందున సాంకేతికంగా ప్రాజెక్టు ఎత్తు తగ్గించలేరు. కాని నీటి నిల్వ సామర్థ్యం తగ్గించే కుట్ర జరుగుతోంది. గోదావరి వరద రోజుల్లో పోలవరం నుండి 63.2 టియంసిలు నీరు తీసుకొనే విధంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథక రచన జరిగింది. పోలవరం ఎడమ కాలువ స్పిల్ లెవల్ 40.54 మీటర్లు. కాబట్టి పోలవరంలో నీటి నిల్వ ఎత్తు 41.15 మీటర్లకే పరిమితమైతే సుజల స్రవంతి పథకం మరచిపోవలసిందే! దీనికి తోడు గోదావరి మిగులు జలాలు గోదావరి, కావేరి అనుసంధానానికి తరలించితే సుజల స్రవంతి పథకానికి ఎక్కడ నుండి నీళ్లు తెస్తారు?

అంతేకాదు. విశాఖ పట్టణం తాగునీటికి పోలవరం నుండి 23.44 టియంసిల నీరు కేటాయించి వున్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి నిర్మాణం జరిగితే ఉత్తరాంధ్ర మూడు ఉమ్మడి జిల్లాల్లో ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు 30 లక్షల మందికి తాగునీరు అందించే విధంగా రూపకల్పన చేశారు. తుదకు పోలవరం ఎడమ కాలువలో వరద రోజుల్లో తప్ప గ్రావెటీ ద్వారా నీళ్ళు వెళ్లే పరిస్థితి లేకపోతే ఉమ్మడి తూర్పు గోదావరి, విశాఖ జిల్లా మెట్ట ప్రాంత ప్రజలకు గోదావరి జలాలు హుష్ కాకి అవుతాయి.

మరోవైపు రాయలసీమ కాదు రాళ్ల సీమ. శ్రీశైలం జలాశయం నిండుగా నీళ్లున్నా వాడుకొనే అవకాశం లేదు. తుంగభద్ర జలాలు తప్ప వేరు గత్యంతరం లేదు. మొదలే తుంగభద్ర పూడిక పేర నీటి వాటా కోత పెట్టి వున్నారు. అప్పర్ భద్రతో మరీ కోత పడుతుంది. పోతురెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి కేవలం 19 టియంసిలు తీసుకొనేలాగా వుంటేనే శ్రీశైలం జలాశయం రూల్ కర్వ్‌లో సంతకం చేస్తానని తెలంగాణ పేచీ పెడుతోంది. ట్రిబ్యునల్ వద్ద బేసిన్ సమస్య ముందుకు తెస్తోంది. రాయలసీమలో వుండిన అరకొర ప్రాజెక్టులు పూర్తిగా పడకేశాయి. కొత్త ప్రాజెక్టులు పునాది రాళ్లతో మిగిలాయి.

రాయలసీమకు ప్రాజెక్టులు పూర్తిగా కృష్ణాజలాల వివాదంలో చిక్కుకున్నాయి. రాష్ట్రంలో అంతర్గతంగానైనా గోదావరి జలాలను సీమకు తరలించాలంటే న్యాయపరమైన అంశాలు అటుంచి పోలవరం రిజర్వాయర్ నీటి నిల్వ 41.15 మీటర్లకు పరిమితమైతే ఏ విధంగానూ వీలు కాదు. పోలవరం కుడి కాలువ స్పిల్ లెవల్ 40.23 మీటర్లు కాబట్టి గ్రావెటీతో నీటిని కృష్ణాకు తరలించడం కుదరదు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అట్టహాసంగా పునాదిరాయి వేసిన వైయస్‌ఆర్ పల్నాటి ఎత్తిపోతల పథకం అటకెక్కినట్లే! కృష్ణా జలాల వివాదాలు కొనసాగినా పోలవరం అటకెక్కినా ముందు ట్రిబ్యునళ్లు భిన్నమైన తీర్పులు ఇచ్చినా అటు ఇటుగా ఇప్పుడున్న సాగునీటి వసతి ఏదో విధంగా కుంటి నడక సాగించుతుంది. కాని రాష్ట్రంలో మెట్ట ప్రాంతాలైన రాయలసీమ ఉత్తరాంధ్రలో వ్యవసాయం తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పదు. తస్మాత్ జాగ్రత్త!

(వ్యాసకర్త విశ్రాంత పాత్రికేయులు, సెల్ : 9848394013)

సముద్ర గర్భ పోరుకు తెరతీసిన అమెరికా

కామెంట్

ఆయుధ కంపెనీల లాభాలకు ఇప్పటి వరకు స్టార్‌వార్స్‌లో నిమగ్నమైన అమెరికా ఇప్పుడు సముద్ర గర్భాన్ని కూడా అల్లకల్లోలం చేసేందుకు పూనుకుంది. అది కూడా తమకు సుదూరంలో ఉన్న చోటును ఎంచుకుంది. తమ చేతికి మట్టి అంటకుండా ఇటీవల అనేక దేశాల్లో తమ సైనికులను పంపకుండా ఆయుధాలు ఇచ్చి ఇతరులు కొట్టుకు చచ్చేట్లు చూస్తున్నది. దాని కొనసాగింపే తాజా పరిణామం. అమెరికా, బ్రిటన్ దేశాల నుంచి ఆస్ట్రేలియా పదిహేను వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. చైనా-ఆస్ట్రేలియా దూరం ఏడున్నరవేల కిలోమీటర్లు. రానున్న మూడు దశాబ్దాల కాలంలో అమెరికా, బ్రిటన్ దేశాలకు ఆస్ట్రేలియా 368 బిలియన్ డాలర్లు సమర్పించుకొని అణుశక్తితో నడిచే కొత్త, పాత జలాంతర్గాముల కొనుగోలు, కొత్తవాటి తయారీకి ఒప్పందం చేసుకుంది. ఎందుకటా? ఈ మూడు దేశాల మీద చైనా గనుక దాడికి దిగితే దాన్ని ఎదుర్కొనేందుకు అని కుంటిసాకులు చెబుతున్నాయి. వీటికి చైనాతో సరిహద్దు తగాదాలేదు. దేశాలను ఆక్రమించుకొనే పంచాయితీ అసలే లేదు. దక్షిణ చైనా సముద్రం మీద పూర్తి ఆధిపత్యం సాధించేందుకు చైనా చూస్తోంది. అదే జరిగితే అంతర్జాతీయ జలాల్లో ఏ దేశ నౌకలైనా తిరగటానికి స్వేచ్ఛ ఉండదు గనుక దాన్ని ఎదుర్కోవాలంటే ఆస్ట్రేలియా-బ్రిటన్-అమెరికా (అకుస్)లతో ఏర్పడిన కూటమి బలపడాలి, అందుకు పావుగా ఉన్న ఆస్ట్రేలియాకు జలాంతర్గాములను అందించి చైనా మీద దాడి చేయించాలి, ఇదీ అమెరికా ఎత్తుగడ. చైనాను బూచిగా చూపి ఆ ప్రాంత దేశాలకు ఎంతగా వీలైతే అన్ని ఆయుధాలను అమ్మి సొమ్ము చేసుకోవాలనే దురాశ తప్ప అసలది జరిగేదేనా?

అణుబాంబును కనిపెట్టటం, దాన్ని తొలిసారిగా జపాను మీద వేసి ప్రపంచాన్ని భయపెట్టిన రోజు నుంచి అమెరికా ఆయుధాల వ్యాపారం ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది. జనానికి రోజువారీ అవసరమైన వినిమయ వస్తువులను చైనా, ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకొని అధిక లాభాలు వచ్చే హైటెక్, మారణాయుధాల మీదనే కేంద్రీకరిస్తోంది. ఎక్కడైనా శాంతి కనిపిస్తే దానికి నిద్ర పట్టటం లేదు, అందుకే కొత్త ఉద్రిక్తతల సృష్టికి చూస్తోంది. స్టాక్‌హోం అంతర్జాతీయ శాంతి పరిశోధనా సంస్థ (సిప్రి) తాజాగా విడుదల చేసిన సమాచారం ప్రకారం ప్రపంచాన్ని కరోనా మహమ్మారి, ఆర్థిక వడిదుడుకులు దెబ్బతీసినా అమెరికా మారణాయుధాల వ్యాపారం మూడు పూవులు ఆరుకాయలుగా వర్ధిల్లుతోంది. 2013-22 కాలంలో ప్రపంచ స్థాయిలో ఆయుధాల లావాదేవీలు 5.1 శాతం తగ్గాయి. ఆఫ్రికా దిగుమతులు 40, అమెరికా 21, ఆసియా-ఓషియానా 7.5, మధ్యప్రాచ్యం 8.8 శాతాల చొప్పున తగ్గగా తూర్పు ఆసియా మొత్తంగా 42 శాతం, ఫిలిప్పైన్స్ 64, దక్షిణ కొరియా 61, జపాన్ 171, ఆస్ట్రేలియాకు 21 శాతం పెరిగాయి. ఇతర ప్రాంతాల్లో కొన్ని దేశాల దిగుమతులు భారీగా పెరగ్గా ఐరోపా దేశాలవి 47 శాతం పెరిగాయి. వాటిలో నాటో కూటమి 65 శాతం పెరిగాయి. ఇవన్నీ అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు ప్రపంచానికి శాంతి ప్రవచనాలు వల్లిస్తుండగా జరిగినవే. ప్రపంచ ఆయుధాల ఎగుమతుల్లో అమెరికా వాటా 33 నుంచి 40 శాతానికి పెరగ్గా, రష్యా ఎగుమతులు 22 నుంచి 16 శాతానికి తగ్గాయి. రష్యాను బూచిగా చూపి ఐరోపాకు ఇటీవలి కాలంలో పెద్ద ఎత్తున ఆయుధాలను అంటగట్టినట్లు స్పష్టం అవుతోంది. ఇతర ప్రాంతాల్లో కూడా అలాంటి ఎత్తుగడలతో లబ్ధి పొందాలన్నదే అమెరికా అసలు ఎత్తుగడ. చైనాను దుష్టశక్తిగా చూపి ఆసియా నాటో ఏర్పాటుకు పావులు కదుపుతోంది. క్వాడ్, అకుస్ దానికి ప్రాతిపదికలే. ప్రపంచంలో ఎక్కడ పచ్చగా కనిపిస్తే అక్కడ చిచ్చు పెట్టటం అమెరికా నిత్యకృత్యంగా ఉంది. ఈ ఒప్పందం ఆస్ట్రేలియా పాలక లేబర్ పార్టీలో ఉన్న విబేధాలను వెల్లడించింది. ఇది తెలివి తక్కువపని, దేశానికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చదని మాజీ ప్రధాని పాల్ కీటింగ్ ధ్వజమెత్తటం గమనించాల్సిన అంశం. అమెరికాతో చేతులు కలుపుతూ చైనాతో స్వయంగా ఆస్ట్రేలియా సమస్యలను సృష్టించుకోవటం తప్ప వేరు కాదని, చైనాతో నిజానికి ఎలాంటి వైరం లేదని, అది ఎలాంటి దాడి తలపెట్టలేదని, ఈ ప్రాంతంలో అమెరికా పెత్తనాన్ని నిలిపేందుకు చేస్తున్న పని తప్ప మరొకటి కాదన్నాడు.



ఆస్ట్రేలియా ఇప్పటి వరకు అణ్వస్త్ర రహిత దేశంగా ఉంది. దానికి అణ్వాయుధాల తయారీకి అనువైన యురేనియంను భారీ మొత్తంలో జలాంతర్గాములతో పాటు అమెరికా అందచేస్తున్నది. ఇది అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ ఒప్పందానికి (ఎన్‌పిటి) పూర్తి విరుద్ధం. మరొక అణుశక్తిని తయారు చేసి ప్రపంచం మీదకు వదలటం తప్ప వేరు కాదు. ఒక వైపు ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిరోధించే పేరుతో ఆంక్షల కత్తి కట్టిన అమెరికా శుద్ధిచేసిన యురేనియంను తన మిత్రదేశానికి అందచేస్తున్నది. చాకును కూరగాయలు తరిగేందుకే అని విక్రేత నిబంధన చెప్పినా కుత్తుకలు కత్తిరించకుండా కొన్నవారిని నిరోధించలేరు. ఇది కూడా అంతే. అందుకే ప్రపంచ శాంతిశక్తులు ఇలాంటి లావాదేవీలను తీవ్రంగా నిరసించాలి, ప్రతిఘటించాలి. ఇది తమను సముద్ర గర్భంలో చుట్టుముట్టే ఎత్తుగడలో భాగమని, దీన్ని ఎదుర్కొనేందుకు తాము కూడా పూనుకుంటామని చైనా చెప్పింది. అంటే మరోసారి ఆయుధ పోటీకి అమెరికా తెర తీసినట్లే. వచ్చిన వార్తల ప్రకారం 2027 నాటికి అమెరికా నుంచి అణుశక్తితో నడిచే నాలుగు, బ్రిటన్ నుంచి ఒక జలాంతర్గామి పశ్చిమ ఆస్ట్రేలియా మిలిటరీ కేంద్రానికి చేరుకుంటాయి. రెండవ దశలో అమెరికా వాడుతున్న వాటి నుంచి మరో మూడు అందచేస్తారు. తరువాత వీటి స్థానంలో బ్రిటన్‌తో కలసి కొత్తవాటిని రూపొందిస్తారు. ఇప్పటికే జపాన్ వద్ద ఉన్న జలాంతర్గాములకు ఇవి తోడైతే చైనాను సమర్ధవంతంగా అడ్డుకోగలమని జనాన్ని నమ్మించ చూస్తున్నారు. వీటన్నింటినీ తట్టుకోవటమే కాదు, అవసరమైతే దాడులకు దిగే విధంగా ఆధునిక వ్యవస్థలను రూపొందించాలని చైనా నిపుణులు సూచిస్తున్నారు. ఈ పరిణామాన్ని చూస్తుంటే ఆసియా-పసిఫిక్ ప్రాంతాన్ని సముద్రగర్భ యుద్ధ కేంద్రంగా మార్చేందుకు అకుస్ కూటమి చూస్తున్నదని చెప్పవచ్చు.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

1700 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి -సీలేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం పెంటపాడు మీదుగా గంజాయి స్మగ్లర్లు అక్రమంగా తరలిస్తున్న రూ.3 కోట్ల విలువైన 1700 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురిని అరెస్టు చేశారు. కేసు వివరాలను అడిషనల్ ఎస్‌పి తుహీన్ సిన్హా ప్రతాప్ శివ కిశోర్ చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో గురువారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ఒడిశా రాష్ట్రంలోని మల్కన్‌గిరి జిల్లా బోడపొదర్ పంచాయతీ జోడిపుట్టు గ్రామంలోని కిమిడి సీతారాం, మహారాష్ట్రకు చెందిన రవీంద్ర యాదవ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన షేక్ యాదవ్ గంజాయి కొనుగోలు చేసి బలిమెల నదిపై నుంచి నాటు పడవల్లో చిత్రకొండ మారుమూల అటవీ ప్రాంతానికి చేర్చారు. ధారకొండ అటవీ ప్రాంతానికి కలిసికట్టుగా తీసుకొచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన వాహనంలో కింది భాగంలో గంజాయి బస్తాలు ఉంచి పైన బియ్యం బస్తాలు పేర్చి ఎవరికీ అనుమానం కలగకుండా మహారాష్ట్రకు తరలిస్తున్నారు. ఆ సమాచారం పోలీసులకు అందడంతో పెంటపాడు వద్ద పట్టుకున్నారు. నిందితుల నుంచి గంజాయితో పాటు బైక్, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణాతో సంబంధం ఉన్న ఆరుగురు తప్పించుకున్నట్లు పోలీసులు తెలిపారు. సమావేశంలో చింతపల్లి సిఐ రమేష్, ఎస్ఐ అరుణ్ కిరణ్ పాల్గొన్నారు.

ఆప్కోలో చేనేత వస్త్ర క్లియరెన్స్ సేల్

- డివిజనల్ మార్కెటింగ్ అధికారి జగదీశ్వరరావు

ప్రజాశక్తి-విజయనగరం

ఉగాది వేడుకను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆప్కో ఎంపిక చేసిన వస్త్రాలపై ప్రత్యేక తగ్గింపు క్లియరెన్స్ సేల్‌ను ప్రారంభించినట్లు ఆప్కో డివిజనల్ మార్కెటింగ్ అధికారి బి. జగదీశ్వర రావు తెలిపారు. ఒకటి కొంటే మరొకటి ఉచితం, ఒకటి కొంటే రెండు ఉచితం వంటి ప్రత్యేక తగ్గింపు ధరలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్లియరెన్స్ సేల్ కౌంటర్ ను పూల్ బాగ్ కాలనీలోని శివాలయం ఎదురుగా ఉన్న ఆప్కో భవన్ వద్ద ప్రారంభించినట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డిసిసిబి బ్రాంచుల్లో రూ.2 కోట్లు హాంఫట్!

- బ్రాంచి మేనేజరే సూత్రధారి
- సహోద్యోగులను బలిపశువులు చేసిన వైనం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు

ప్రజాశక్తి - సాలూరు (విజయనగరం)

ఉమ్మడి విజయనగరం జిల్లాలోని రెండు డిసిసిబి బ్రాంచుల్లో రెండు కోట్ల రూపాయల మేర నిధులు కాజేసిన బాగోతం ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. రామభద్రపురం, సాలూరు డిసిసిబి బ్రాంచుల్లో రూ.రెండు కోట్లకు పైగా నిధులు పక్కదారి పట్టాయి. కంచె చేను మేసిన చందంగా బ్యాంకు నిధులకు రక్షకుడిగా ఉండాల్సిన బ్రాంచి మేనేజరే చాకచక్యంగా నిధులు కాజేసిన వైనం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. సాలూరు, రామభద్రపురం డిసిసిబి బ్రాంచుల్లో మేనేజర్‌గా పనిచేసిన కె.మదన్‌కుమార్ ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా వ్యవహరించారన్న చర్చ సర్వత్రా సాగుతోంది. తనకున్న సాంకేతిక పరిజ్ఞానంతో కింది స్థాయి ఉద్యోగుల అమాయకత్వం, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేమి వంటి అంశాలను ఆసరాగా చేసుకుని రెండు కోట్ల రూపాయల మేర నిధులు మింగేసినట్లు తెలుస్తోంది. మేనేజర్ మదన్‌కుమార్ డిసిసిబి బ్రాంచుల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు చెందిన ఎంప్లాయి ఐడిలతో బ్యాంక్ నిధులను దారి మళ్లించినట్లు స్పష్టమవుతోంది. తమ అధికారి ఎంప్లాయి ఐడి అడిగ్గానే అనుమానించకుండా ఇచ్చిన ఐదుగురు డిసిసిబి ఉద్యోగులు కూడా ఈ వ్యవహారంలో బలిపశువులయ్యారు. డిసిసిబి బ్రాంచిలకు సంబంధించిన సొమ్మును తెలివిగా తన సహోద్యోగుల ఎంప్లాయి ఐడీలతో వారి పేరిట ఖాతాల్లోకి మళ్లించి వాటి నుంచి తను కోరుకున్న ఖాతాలకు దారి మళ్లించినట్లు తెలుస్తోంది. రెండు బ్రాంచీలకు చెందిన రెండు కోట్ల రూపాయలకు పైగా నిధులు కైంకర్యం చేసినట్లు రుజువైంది. శాఖాపరమైన విచారణ జరగడం, దానిలో నిధులు పక్కదారి పట్టాయని నిర్ధారణ కావడంతో డిసిసిబి జిల్లా అధికారులు మేనేజర్‌తో పాటు కింద స్థాయి ఉద్యోగులు జి.రామకృష్ణ, ఆర్.వినీల, సింహాచలం నాయుడు, శ్రీదేవి, శశిభూషణరావును సస్పెండ్ చేశారు. ఈ కుంభకోణంలో కింద స్థాయి ఉద్యోగుల పాత్ర ప్రత్యక్షంగా లేకపోయినా జిల్లా అధికారులు వారిపై వేటు వేయడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ కుంభకోణంలో బ్రాంచి మేనేజర్ మదన్ కుమార్ అడిగిన వెంటనే తమ ఐడిలను ఆయనకు ఇవ్వడమే వారు చేసిన పెద్ద తప్పుగా కనిపిస్తోంది.

పోలీసులకు ఫిర్యాదు

సాలూరు డిసిసిబి బ్రాంచిలో జరిగిన కుంభకోణానికి సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టౌన్ పోలీస్ స్టేషన్లో డిసిసిబి అధికారులు ఫిర్యాదు చేశారు. దీనిపై టౌన్ ఎస్ఐ పాపారావు మాట్లాడుతూ ఫిర్యాదు అందిందని, అవినీతి జరిగినట్లు ఆధారాలు అందజేయాలని కోరినట్లు చెప్పారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో సిక్కోలు సత్తా

- జాతీయస్థాయి పోటీలకు ఆరుగురు ఎంపిక
- 15 పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు
- ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో తృతీయ స్థానం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో సిక్కోలు క్రీడాకారులు సత్తా చాటారు. విశాఖపట్నం జిల్లా యలమంచిలిలోని ఇండోర్ స్టేడియం వేదికగా 40వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్, 5వ ఏపి క్యాడెట్ బాలబాలికల తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాల పంట పండించారు. ఆరు బంగారు, మూడు రజత, ఏడు కాంస్య పతకాలతో కలిపి మొత్తం 15 పతకాలు సాధించి శభాష్ అనిపించారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్ విభాగంలో సిక్కోలు తృతీయ స్థానంలో నిలవడం విశేషం. జాతీయ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా నుంచి రికార్డు స్థాయిలో ఆరుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించిన డి.త్రివేణి, పి.యషిత, ఎ.ప్రశాంత్ కుమార్, టి.ధిల్లేశ్వరరావు, జి.హిమచందన్, జి.రిత్విక్ లోకేష్ ఈనెల 28 నుంచి 31వ తేదీ వరకు రాజస్థాన్‌లో నిర్వహించే జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నట్టు తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధి కొమర భాస్కర్ వెల్లడించారు. సబ్ జూనియర్ విభాగంలో 16 కేజీల విభాగంలో డి.త్రివేణి, 26 కేజీల విభాగంలో పి.యషిత, క్యాడెట్ విభాగంలో 33 కేజీల విభాగంలో ఎ.ప్రశాంత్ కుమార్, 37 కేజీల విభాగంలో టి.ధిల్లేశ్వరరావు, 45 కేజీల విభాగంలో జి.హిమచందన్, 57 కేజీల విభాగంలో జి.రిత్విక్ లోకేష్ బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు.

పలు కేటగిరీల్లో ఆర్.తన్మయి, వి.చాతుర్య, ఎ.దేవిప్రసాద్ రజత పతకాలు, పి.గగన్, వి.రుషికేశ్, జి.రోహిత్, ఆర్.యశ్వంత్ ప్రీతం, ఎం.సంజన, ఎం.జోషిక, ఎస్.శ్రీసాయి కాంస్య పతకాలను దక్కించుకున్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను ఒలింపిక్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.సాంబమూర్తి, ముఖ్య సలహాదారులు పి.సుందరరావు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎం.వి.రమణ, పోలినాయుడు, చీఫ్ కోచ్ ఎం.మాధురీలత, జిల్లా ఉషు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శివకుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.

గణపవరాన్ని భీమవరం రెవెన్యూ డివిజన్‌లో కలపాలి

ప్రజాశక్తి-గణపవరం (ఏలూరు జిల్లా)

ఏలూరు జిల్లా గణపవరం మండలాన్ని తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్లో కాకుండా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం రెవెన్యూ డివిజన్‌లో కలపాలని కోరుతూ గురువారం మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసి సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసిన వినతిని సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు సనుమూరి లక్ష్మీ భవాని శివప్రసాద్ ఎంపిడిఒ జి.జ్యోతిర్మయికి, తహశీల్దార్ సిహెచ్.కృష్ణస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ భవాని శివప్రసాద్ మాట్లాడుతూ గణపవరం మండలాన్ని ఏలూరు జిల్లాలో కలపడం వల్ల మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజాప్రతినిధుల, ప్రజల కోరిక మేరకు ఎంఎల్‌ఎ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) కృషి మేరకు మండలాన్ని పశ్చిమగోదావరి జిల్లాలో కలపడం హర్షించదగ్గ విషయమన్నారు. అయితే ఇప్పటికే 90 శాతం మంది విద్యకోసం, వ్యాపారాల కోసం, తదితర విషయాలపై అధిక శాతం ప్రజలు భీమవరం వెళుతున్నారని తెలిపారు. గణపవరం మండలాన్ని తాడేపల్లి గూడెం రెవెన్యూ డివిజన్‌లో కలపడం వల్ల మండల ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు.

18న రెసిడెంట్ డాక్టర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం (తూర్పుగోదావరి జిల్లా)

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రిలో 13 సీనియర్ రెసిడెంట్ డాక్టర్ల పోస్టులకు మార్చి 18న వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రమేష్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసే దిశలో జిల్లా ఆసుపత్రిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి స్థాయికి పెంచినట్టు రమేష్ తెలిపారు. ప్రస్తుతం ఈ బోధనాసుపత్రి స్థాయిని 350 బెడ్స్‌కు పెంచారన్నారు. రానున్న నాలుగేళ్లలో 600 బెడ్స్ స్థాయికి ఆసుపత్రిని ఆధునిక వైద్యం అందించే సామర్థ్యం మేరకు పెంచుతారని చెప్పారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆసుపత్రిని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలను సరఫరా చేశారన్నారు. గతం కంటే మరింత మెరుగైన వైద్య సేవల్లో భాగంగా ప్రత్యేక వైద్య సేవలు, పరీక్షలు, ఐసియు, ఆపరేషన్స్, వార్డ్స్ ఆధునీకరించినట్టు తెలిపారు. బోధనాసుపత్రిగా మార్పు చేసిన దష్ట్యా గతంలో కంటే మరింత మెరుగ్గా వైద్య సేవలు అందించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ క్రమంలో ఖాళీగా ఉన్న సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు పోస్టుల నియామకం కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూస్ నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్న అనుభవజ్ఞులైన డాక్టర్లు మార్చి 18న జరిగే ఇంటర్వ్యూస్‌కు హాజరు కావాలని డాక్టర్ రమేష్ విజ్ఞప్తి చేశారు.

ఈ ఏడాది (2023) ఆగస్ట్ నెలలో ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన మొదటి బ్యాచ్‌కు చెందిన 150 మెడికల్ సీట్లు భర్తీ చేస్తామని డాక్టర్ ఎ.వెంకటేశ్వర రావు ఆశాభావం వ్యక్తం చేశారు. తూర్పు గోదావరి జిల్లా ఆసుపత్రిని జూలై ఒకటి 2022న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిగా మార్పు చేస్తూ 112 మంది బోధనా వైద్య సిబ్బందిని నియమించినట్టు చెప్పారు. వారిలో 100 మంది వరకు బోధనా వైద్యాధికారులు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. తద్వారా మొత్తం 14 విభాగాల్లో వైద్య సేవలు అందిస్తున్నట్టు చెప్పారు.

త్వరలో చెన్నైలోని శ్రీవారి ఆలయ పునర్నిర్మాణం : టిటిడి

ప్రజాశక్తి - తిరుమల

చెన్నై టి.నగర్ లోని శ్రీవారి ఆలయం త్వరలో పునర్నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామని టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి వెల్లడించారు. చెన్నై నగరంలోని జిఎన్ చెట్టి వీధిలో టిటిడి నూతనంగా నిర్మించిన శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో గురువారం జరిగిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో చైర్మన్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉదయం 9 నుండి 9.45 గంటల మధ్య అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగిందని చెప్పారు. ప్రఖ్యాత సినీనటి కాంచనతోపాటు వారి కుటుంబ సభ్యులు రూ.40 కోట్లకు పైగా విలువైన ఈ స్థలాన్ని టిటిడికి విరాళంగా అందించారని తెలిపారు. దాతలతోపాటు చెన్నై భక్తుల విజ్ఞప్తి మేరకు ఈ స్థలంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం నిర్మించినట్టు చెప్పారు. టిటిడి రూ.10 కోట్లతో ఈ ఆలయ నిర్మాణం చేపట్టిందని, దీంతోపాటు చెన్నై స్థానిక సలహా మండలి అధ్యక్షులు శేఖర్ రెడ్డి, సభ్యులు స్మిత ఇతర సభ్యుల ఆధ్వర్యంలో రూ.5 కోట్లతో గాలిగోపురం, కలశాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఆలయంలో శుక్రవారం ఉదయం విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానంద సరస్వతి స్వామివారి సమక్షంలో ప్రాణప్రతిష్ట, మహాకుంభాభిషేకం నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి భక్తులకు అమ్మవారి దర్శనం ప్రారంభమవుతుందని చెప్పారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం తరహాలోనే ఇక్కడ నిత్య కైంకర్యాలు, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తామన్నారు. గురువారం ఉదయం చతుష్టానార్చన, మూర్తిహోమం, ప్రాయశ్చిత్తం, పూర్ణాహుతి, ధ్వజస్తంభ ఛాయ జలాధివాసం, బింబ నయనోన్మీలనం నిర్వహించారు. సాయంత్రం శయనాధివాసం చేపట్టారు. టిటిడి పాంచరాత్ర ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, చెన్నై స్థానిక సలహా మండలి అధ్యక్షులు శేఖర్ రెడ్డి, డెప్యూటీ ఈవో విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయశాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం

- రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కృష్ణారావు

ప్రజాశక్తి-బొబ్బిలి (విజయనగరం జిల్లా)

న్యాయ శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్.కృష్ణారావు ఎన్నికయ్యారు. కడప జిల్లాలో జరిగిన రాష్ట్ర సమావేశంలో బొబ్బిలి కోర్టులో పని చేస్తున్న కృష్ణారావును విజయనగరం జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. కృష్ణారావుకు కోర్టు ఉద్యోగులు, న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు. న్యాయ శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పని చేస్తామని కృష్ణారావు చెప్పారు

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayIndia ద్వారా అనుసరించవచ్చు. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.
PUB/0258
టెండరు ప్రకటన

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికం ఇంజినీర్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు 12.04.2023న 11:30గం.ల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండరు తేది: 14.03.2023.

క్ర.సం.1. టెండరు నం.: వై/ఎస్‌జి/36/2022-23/27. పని పేరు: హైదరాబాద్ డివిజన్: (1) తిమ్మాపూర్- సిఎంటిసి బాండ్ ఫ్రైట్ ట్రైన్స్ యొక్క ప్రత్యేక డీలింగ్ కొరకు అదనపు లూప్ లైన్ ఏర్పాటుచేయుట. (2) బాలానగర్ మరియు వెల్దుర్తి గూడ్స్ షెడ్స్ వద్ద అభివృద్ధిచేయుట. (3) పూర్తి జిఎంటి క్యారీడ్ యొక్క 50% ఎక్సీడింగ్ ఖాతా పై మేజర్ బ్రిడ్జీలు (బ్రిడ్జి నం.445 & బ్రిడ్జి నం.466) పై టిఆర్ఆర్(పి) 0.60కి.మీ. (4) సెక్యూరిటీ డైరెక్టరేట్/ హెడ్ క్వార్టర్స్ మరియు సిబ్బంది సురక్షా సమ్మేలన్ హాల్ వద్ద రూమ్ నం.3 ఆధునీకరణ. (5) ఐపిఎస్/ఎంఎల్‌వై-ఎంఎంటిఎస్ ఫేజ్-2 క్రింద మూడు ఫేజుల ఇఎంయుస్ యొక్క హౌమింగ్ కొరకు నిర్వహణ సదుపాయాలను నెలకొల్పుట. (6) రైల్ నిలయంలో సి-బ్లాక్ యొక్క 1వ అంతస్తులో సిసిఓ ఆఫీసు లో కోర్టు సెక్షన్ హాలు మరియు క్లెయిం హాలు యొక్క నవీకరణ ప్రతిపాదన. (7) కామారెడ్డి-కామారెడ్డి సెక్షన్ వద్ద 02నం.ల లిఫ్టులు ఏర్పాటుచేయుట. (8) సిహెచ్/ఎల్‌జిడి: బ్లడ్ బ్యాంకు సదుపాయం ఏర్పాటుచేయుట ద్వారా సెంట్రల్ హాస్పిటల్‌ను మెరుగుపరుచుట. (9) సిహెచ్/ఎల్‌జిడి: ఫార్మసీ మరియు క్లినిక్స్ కొరకు ఫర్నీచర్‌తో సహా లిఫ్టు ఏర్పాటుచేయుట మరియు కొత్త ఓపిడి బ్లాక్‌ను మెరుగుపరచుట. (10) పిసిఎంఇస్ ఆఫీసు యొక్క బి-బ్లాక్ యొక్క అధికారుల చాంబర్స్ నవీకరణ. (11) చిలకలగూడ వద్ద ఎస్ఎస్ఇ/డబ్ల్యు/సికెఎల్ కొరకు ఆఫీసు భవనము యొక్క నిర్మాణ ప్రతిపాదన. (12) సికింద్రాబాద్ జంక్షన్- ముద్ఖెడ్ జంక్షన్ సెక్షన్- మేడ్చల్- మేడ్చల్ స్టేషన్ వద్ద ప్లాట్ ఫారం నం.2/3 పై లిఫ్టులు ఏర్పాటుచేయుట- సిగ్నల్ & టెలికం ఏర్పాట్లు.
సుమారు విలువ (రూ): 1,51,63,248.57/-.
ధరావత్తు (రూ): 2,25,800/-

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికం ఇంజినీర్, హైదరాబాద్

ఇ-టెండరు ప్రకటన నం.: జిఎన్‌టి/ఎస్‌జి/36/271, తేది: 15.03.2023
PUB/0259

క్రింది సంతకందారు దిగువ పేర్కొన్న పనుల కొరకు 06.04.2023న 12:00 గం.ల వరకు ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.

ఐడి. నం.: 271. పని పేరు: వీటితో సంబంధించిన చిన్నపాటి సిగ్నలింగ్ & టెలికం ఏర్పాట్లు. (1) గుంటూరు డివిజన్‌లో నల్లపాడు వద్ద డివిజనల్ స్టోర్స్ వద్ద సర్వేలియన్స్ కెమెరా సిస్టమ్ సరఫరాచేయుట మరియు స్థాపించుట. (2) గుంటూరు డివిజన్ లో జిఎన్‌టి వద్ద రైల్వే ఇనిస్టిట్యూట్ నవీకరణతో సంబంధించిన టెలికం ఏర్పాట్లు. (3) గుంటూరు డివిజన్ లో నల్లపాడు వద్ద మెటీరియల్ మేనేజ్‌మెంట్ యొక్క ఆన్‌లైన్ పనిచేయుట కొరకు యూజర్ డిపో మాడ్యూల్ యొక్క యుటిలైజేషన్ కొరకు హై-స్పీడ్ ఫైబర్ ఏర్పాటుచేయుట. (4) గుంటూరు డివిజన్‌లో పిజిడిపి-ఎన్‌డికెడి సెక్షన్ మధ్య ఎల్‌సి నం.11 (బ్రిడ్జి నం.47ఎ) వద్ద అదనపు లో హైట్ వెంట్ వే యొక్క నిర్మాణ ప్రతిపాదన. (5) గుంటూరు డివిజన్ లో పిజిడిపి-ఎన్‌డికెడి సెక్షన్ మధ్య ఎల్‌సి నం.59 (బ్రిడ్జి నం.166) వద్ద అదనపు లో హైట్ వెంట్ నిర్మాణ ప్రతిపాదన. (6) గుంటూరు డివిజన్ లో పిజిడిపి-ఎన్‌డికెడి సెక్షన్ మధ్య మధ్య ఎల్‌సి నం.79 (బ్రిడ్జి నం.78ఎఎ) వద్ద అదనపు లో హైట్ వెంట్ నిర్మాణ ప్రతిపాదన. (7) గుంటూరు డివిజన్ లో బిఎన్-ఎన్‌డికెడి సెక్షన్ లో ఆర్‌సిసి బాక్స్ బ్రిడ్జి గా ప్రస్తుత 1×090 మీ. ఆర్‌సిసి పైపు బ్రిడ్జి నం.339 యొక్క తిరిగి నిర్మించు ప్రతిపాదన. (8) గుంటూరు డివిజన్‌లో బిఎన్-ఎన్‌డికెడి సెక్షన్ లో ఆర్‌సిసి బాక్స్ బ్రిడ్జి యొక్క తిరిగి నిర్మాణం ప్రతిపాదన. (9) గుంటూరు డివిజన్‌లో ఎన్ఎల్‌డిఎ-ఎస్ఆర్ఎంఆర్ మధ్య 72/10-73/0 వద్ద ప్రస్తుత ఆర్‌యుబి నం.123 యొక్క తిరిగి నిర్మాణ ప్రతిపాదన.
సుమారు ధర: 22,64,555.20 పై.లు. ధరావత్తు/ బిడ్ సెక్యూరిటీ (రూ): 45,300/-. టెండరు పత్రం ధర (రూ): 0/-.

1. ఒకవేళ టెండర్లు తెరుచు తేదీన సెలవు దినముగా ప్రకటించబడినచో, తదుపరి తేదీన మరుసటి పనిదినమున మరియు నిర్ణీత సమయంన టెండర్లు తెరువబడుతాయి.
2. ఇ-బిడ్స్ ఆన్‌లైన్ దాఖలు కొరకు చివరి తేది 06.04.2023 మ॥ 12:00గం.లు. వివరణాత్మక సమాచారం కొరకు మా వెబ్‌సైట్ ను https://ireps.gov.in వద్ద లాగాన్ చేయండి.
3. ఏవేని తదుపరి సంప్రదింపులు/ సవరణను ఇ-పోర్టల్ https://ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికం. ఇంజినీర్/గుంటూరు.
A0370

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ని సందర్శించండి.

ADITYA BIRLA CAPITAL
ఆర్థిక పెట్టుబడుల రక్షిత సలహా
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: ఇండియన్ రాయన్ కాంపౌండు, వేరవల్, గుజరాత్ 362266
బ్రాంచి ఆఫీసు: ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.40-2-5ఎ, సి.వి.ఆర్ చాంబర్, 6వ అంతస్తు, కళానికేతన్ ప్రక్కన, ఎం.జి.రోడ్, విజయవాడ-520010.సంప్రదించాల్సిన నం.:1ఎబిహెచ్‌ఎఫ్ఎల్: అధీకృత అధికారి, శ్రీ ఎం. వసంత్, సంప్రదించాల్సిన నం.+91 8939943443, చిరాగ్ లోఖండె-9773758208.2. వేలం సర్వీస్ ప్రొవైడర్ (ఏఎస్‌పి) మెసర్స్ ఇ-ప్రొక్యూర్మెంట్‌టెక్నాలజీస్ లిమిటెడ్-వేలం టైగర్, శ్రీ రాం శర్మ; సంప్రదించాల్సిన నం.+91 8000023297.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఏదైతే, ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అదికారి, దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల నుండి తదుపరి చార్జీలు మరియు దానిపై వ్యయాలతో ఇందు దిగువ పేర్కొన్నట్లుగా బాకీలకుగాను, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క సెక్యూర్డ్ డెట్స్ రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 (షార్ఫసీ) యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీచేయుటకు అనుసరించి దిగువ సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకున్నారు. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు బకాయివున్న డెట్స్ రూ.5,44,93,035.29పై.లు (రూపాయలు ఐదు కోట్ల నలభై నాలుగు లక్షల తొంబై మూడు వేల ముప్పై ఐదు మరియు ఇరువై తొమ్మిది మాత్రమే)మరియు రియలైజేషన్ తేదీ వరకు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలతో ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటర్‌కు రుణగ్రహీతల నుండి అనగా., మిత్ర మోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మధుసుధన శర్మ మాగంటి మరియు మాగంటి సుబ్రమణ్యం ల నుండి రియలైజేషన్ చేయుట కొరకు దిగువ ఆస్తిని - ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే; ప్రాతిపదికన 21.04.2023న ఇ-వేలం వేయబడుతుంది. రిజర్వుధరగా రూ.6,67,58,300/- (రూపాయలు ఆరు కోట్ల అరవై ఏడు లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందలు మాత్రమే) మరియు ధరావత్తు (ఇఎండి)గా రూ.66,75,830/- (రూపాయలు అరవై ఆరు లక్షల డెబ్బై ఐదు వేల ఎనిమిది వందల ముప్పై మాత్రమే). ధరావత్తు డిపాజిట్‌చేయుటకు చివరి తేది 20.04.2023. ఆస్తిని పరిశీలించుటకు నిర్ణయించి తేది 19.04.2023న ఉ.11:00గం.ల నుండి సా.04:0గం.ల మధ్య.

స్థిరాస్తి వివరణ

సిద్ధార్థ నగర్, పటమట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ, కృష్ణా జిల్లా, అం.ప్ర.-520010 వద్దగల 535.92చ.గ.లు లేదా 448.10చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నం.18/1, వార్డు నం.32/4లో పంచాయత్ డోర్/ ఇంటి నం.15-14, డోర్ నం.60-4-4, అసెస్మెంట్ నం.1665(కొత్త), 1109(పాత) యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: 33'0" వెడల్పు మున్సిపల్ రోడ్డు, పడమర: సిద్ధార్థ కాలేజీకి చెందిన ఆస్తి, ఉత్తరం: ఇ.నం.60-4-5, దక్షిణం: ఇ.నం.60-4-3.అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ అనగా.షార్ఫసీ యాక్ట్ క్రింద వేలం కొరకు ఆస్తులు లేదా https://homefinance.Adityabirlacapital.com/properties-for-auction-under-sarfaesi-actorhttps://sarfaesi.auctiontiger.netలో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.

తేది: 17.03.2023
ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆంధ్రా Andhra కార్పొరేషన్ Corporation
బెంజ్ సర్కిల్ శాఖ,
సితార టవర్స్, యన్.సి.బి.యన్ కాలని,
విజయవాడ-520010.
ఫోన్: 0866-2496647.

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 54 / 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్‌సర్కిల్ శాఖ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు తేది. 08-12-2022 న డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి రూ. 29,81,779.43 పై (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల ఎనభై ఒక్క వేల ఏడు వందల డెబ్బై తొమ్మిది రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే). చెల్లించవలసినదిగా ఋణగ్రహీత మరియు హామీదారులు 1) శ్రీ చాట్ల లూథర్ ప్రశాంత్ కుమార్ (ఋణగ్రహీత), తండ్రి: చాట్ల దేవసహాయం, డి.నెం. 40-3-18, 1వ అంతస్తు, రాజేశ్వరి నిలయం, మాన్య షోరూమ్ వెనుక, బందర్ రోడ్, విజయవాడ-10. 2) శ్రీ చాట్ల లూథర్ ప్రశాంత్ కుమార్ (ఋణగ్రహీత), తండ్రి: చాట్ల దేవసహాయం, హై స్కూల్ రోడ్, నిడుమోలు, మొవ్వ మండలం, కృష్ణాజిల్లా-521135. 3) మెస్సర్స్ సువార్త ఎంటర్‌ప్రైజెస్, ప్రొ: చాట్ల లూథర్ ప్రశాంత్ కుమార్, డి.నెం.40-6-9, రెవెన్యూ కాలని, మొగల్రాజపురం, విజయవాడ-10. ను కోరియున్నారు.

సదరు మొత్తాన్ని చెల్లించుటలో ఋణగ్రహీతల మరియు తనఖాదారు విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని దిగువ సంతకందారు తేది. 16-03-2023 న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపుడమైనది.

ఈ స్థిరాస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన యెడల అవి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వారికి బకాయి మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలకు బద్ధులై ఉంటారని ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు, గుణదల సబ్-రిజిస్ట్రీ ఆఫీస్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, ఆర్.వార్డ్ నెం.9, బ్లాక్ నెం.10, యన్.టి.యస్ నెం.438, పాత అసెస్‌మెంట్ నెం. 20176 & 20177, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.180816, పాత డి.నెం. 27-17-74, ప్రస్తుత డి.నెం.27-17-74/7 గవర్నర్‌పేట్, బీసెంట్ రోడ్, పెద్దిభొట్ల వారి వీధి, విజయవాడ-2 కు హద్దులు: తూర్పు: పెద్దిభొట్ల వారి వీధి, దక్షిణం: ముద్ద నారాయణ శర్మ భవనం, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: తుమ్మలపాటి అన్నపూర్ణమ్మ హాస్టల్ భవనం. పై సరిహద్దుల లోపల 33 చ॥గ॥లలో ఉమ్మడి అవిభాజ్య వాటా. లేదా 27.60 చ॥మీ॥ల మొత్తం 1175.32 చ॥గ॥లు లేదా 981.748 చ॥మీ॥ల స్థలం. షెడ్యూల్-బి: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2173/2013, తేది: 28-03-2013, యస్.ఆర్.ఓ విజయవాడ తూర్పు, రామచంద్ర అపార్ట్‌మెంట్స్ పేరుతో నిర్మించబడిన అపార్ట్‌మెంట్ 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.6 ఈ దిగువ హద్దులలో తూర్పు: ఓపెన్ టూ స్కై, దక్షిణం: ఓపెన్ టూ స్కై, పడమర: కారిడార్, ఉత్తరం: ఫ్లాట్ నెం.5. పై సరిహద్దుల మధ్య మొత్తం 1500 చదరపు అడుగుల విస్తీర్ణం (ప్లింత్, కామన్ & పార్కింగ్), అన్ని సాధారణ సౌకర్యాలు, ఫర్నిచర్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, ఎలక్ట్రికల్ సర్వీస్ నెం.6473310054056 మరియు అన్ని సులభ హక్కులతో.

తేది : 16-03-2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
Edelweiss Ideas create, values protect
రిజిష్టర్డు ఆఫీసు: టవర్ 3, వింగ్'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్,కుర్ల (వెస్ట్), ముంబయి-400 070.
రీజినల్ ఆఫీసు చిరునామా: నం.7-1-24/ఆర్‌టి/04వ అంతస్తు, రొక్సోన టవర్స్- బ్లాక్-బి, గ్రీన్‌లాండ్స్ సిగ్నల్, బేగంపేట్, హైదరాబాద్-500016.

సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ [illegible] ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ [illegible] వివరించినట్లుగా రుణగ్రహీత/లకు [illegible] అన్ని ఖర్చులు, చార్జీలు మరియు [illegible] రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు [illegible] సర్వజనులకు ఇందుమూలంగా [illegible] 13(4) క్రింద అతనికి సంక్రమించిన [illegible] రుణగ్రహీతలు మరియు సర్వజనులను [illegible] అనునది, ఇడెల్‌వీస్ హౌసింగ్ [illegible] లోబడి ఉంటుంది. [illegible] డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద [illegible]

[illegible] కృష్ణ, విజయవాడ-520008 [illegible] ఒక పైసలు మాత్రమే)
స్వాధీనతా తేది: 16.03.2023
[illegible] మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ [illegible] యుడిఎస్ తో ప్లింత్ ఏరియా 965 [illegible] దక్షిణం: కారిడార్, లిఫ్ట్ మరియు [illegible]

సం/- అధీకృత అధికారి
[illegible] హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
Edelweiss Ideas create, values protect
రిజిష్టర్డు ఆఫీసు: టవర్ 3, వింగ్'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్,కుర్ల (వెస్ట్), ముంబయి-400 070.
రీజినల్ ఆఫీసు చిరునామా: నం.7-1-24/ఆర్‌టి/04వ అంతస్తు, రొక్సోన టవర్స్- బ్లాక్-బి, గ్రీన్‌లాండ్స్ సిగ్నల్, బేగంపేట్, హైదరాబాద్-500016.

SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువ రుణగ్రహీత/లు ఇహెచ్ఎఫ్ఎల్ నుండి వారి ద్వారా పొందిన రుణ సౌకర్యం యొక్క అసలు & వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలం చెందినారు మరియు రుణాలను నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించడమైనది. వారిచే కంపెనీకి తెలిపిన చివరి చిరునామాలకు సెక్షన్ 13(2) ఆఫ్ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI చట్టం) క్రింద వారికి డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. ఆ డిమాండ్ నోటీసుకు అదనంగా, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు తెలియజేయబడుతుంది. సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు, సెక్యూరిటీలు, మిగిలిన బకాయిలు, పంపిన డిమాండ్ నోటీసు వివరాలు మరియు ఆక్కడ క్రింద దావావేసిన మొత్తం దిగువన ఇవ్వబడినాయి:

1. రుణగ్రహీత, సహా-రుణగ్రహీత, హామీదారుని పేరు, చిరునామా మరియు లోను మొత్తం
గౌశ్యా షేక్ (రుణగ్రహీత) షేక్ మజీద్ (సహ రుణగ్రమీత), డో.నం.29-121, శివ పార్వతి నగర్, యనమలకుదురు విజయవాడ-520007
LAN.NO.: LVIJSTH0000031654 లోను అగ్రిమెంట్ తేది: 16-10-2017
లోను మొత్తం: రూ.25,00,000/- (ఇరువై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది: 20-02-2023 ఎన్‌పిఎ తేది: 04-02-2023
మొత్తం బకాయిలు: రూ 26,86,651.41/- (ఇరవై ఆరు లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల యాభై ఒక రూపాయల నలభై ఒక పైసలు మాత్రమే)

సెక్యూర్డ్ అస్సెట్ వివరాలు: విజయవాడ 520007 యనమలకుదురు గ్రామ పంచాయతీ, శివపార్వతి నగర్, 2వ లైన్ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ ఫ్లాట్ నం.జి.ఎఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్, శివపార్వతి టవర్స్, డో.నం.29-95 వద్ద, హద్దులు: తూర్పు: పార్కింగ్ ఏరియా, పడమర: ఎమ్. కోటమ్మ యొక్క ఆస్తి, ఉత్తరం: లిఫ్ట్, మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, దక్షిణం: కె. శివపార్వతి యొక్క ఆస్తి.

మీరు పై రుణగ్రహీత/లు ఈ నోటీసు 60 రోజులలోపట పైన పూర్తిగా పేర్కొన్న మిగిలిన బకాయిలు తిరిగిచెల్లించుటకు పిలువడమైనది విఫలమైనయెడల పైన పేర్కొన్న సెక్యూరిటీలు అమలుచేయుటకు SARFAESI చట్టం క్రింద దిగువసంతకందారుడు చర్యలు తీసుకొనబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించవలసింది ఏమనగా మమ్మల్ని సంప్రదించకుండా పైన సూచించిన సెక్యూరిటీలు వేలం, లీజు లేదా వేరే ఇతరత్రములుగా బదిలీచేయుట నుండి నిర్భంధించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తేది: 17.03.2023
సం/- ఆధీకృత అధికారి,
ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
ఆంధ్రా Andhra కార్పొరేషన్ Corporation
బెంజ్ సర్కిల్ శాఖ,
యన్.సి.బి.యన్.కాలని, విజయవాడ-10.
ఫోన్: 0866 - 2496647.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (యాక్ట్ 54 ఆఫ్ 2002 ప్రకారం) వారి నుండి
దిగువ వారికి

ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీమతి సుంకర పుష్పలత, భర్త: సుంకర శ్రీనివాస్, 2) శ్రీ సుంకర శ్రీనివాస్, తండ్రి: యస్. వీరభద్రరావు, ఫ్లాట్ నెం.311, 2వ అంతస్తు, రామ్స్ స్నేహ ఎవెన్యూ, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522501.

ఆస్తి వివరములు: షెడ్యూల్-ఏ: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్టరి ఏరియా, తాడేపల్లి మండలం, కుంచనపల్లి గ్రామపంచాయతి ఏరియా, కుంచనపల్లి గ్రామం, ఆర్.యస్.నెం.9/3 & 9/2, దగ్గరి డోర్.నెం.3-271 లో 3146.4 చ॥గ॥లు లేదా 2630.79 చ॥మీ॥లు ఈ దిగువ హద్దులలో తూర్పు: ఉమ్మడి దారి & కల్లం అంజిరెడ్డి & ఇతరులు, దక్షిణం: గోర్ల సుబ్బారెడ్డి గారి ఆస్థి, పడమర: రోడ్డు & రెడ్డి బత్తుల ఈశ్వర్ రెడ్డి & ఇతరుల ఆస్థి, ఉత్తరం: దేవభక్తుని హర్షవర్ధనరావు గారి ఆస్థి & ఇతరుల ఆస్థి. పై నాలుగు సరిహద్దులలో మొత్తం 3146.4 చ॥గ॥లు లేదా 2630.79 చ॥మీ॥లలో 30 చ॥గ॥లు లేదా 25.08 చ॥మీ॥ల అవిభాజ్యపు స్థలం. షెడ్యూల్-బి: వైడ్ సేల్ డీడ్.నెం.8774/2012, తేది: 04-10-2012 ప్రకారం: యస్.ఆర్.ఓ మంగళగిరి, పై ఏ-షెడ్యూల్ ఆస్థిలో రామ్స్ స్నేహ ఎన్‌క్లేవ్, 2వ అంతస్తులో ఫ్లాట్ నెం.311 (2 బెడ్‌రూమ్) నివాస ఫ్లాట్ శ్రీమతి సుంకర పుష్పలత & సుంకర శ్రీనివాసరావు గారికి చెందినది ఈ దిగువ హద్దులలో తూర్పు: ఫ్లాట్ నెం.312 కట్టుబడి ఓపెన్ టూ స్కై, దక్షిణం: కారిడార్ & ఓపెన్ టూ స్కై, పడమర: ఫ్లాట్ నెం.310 కట్టుబడి కారిడార్, ఉత్తరం: ఓపెన్ టూ స్కై. పైన నాలుగు సరిహద్దుల మధ్య ప్లింత్ ఏరియా 876 అ॥లు, కామన్ ఏరియా 256 అ॥లు మరియు అట్చాడ్ బాత్ రూమ్ & లెట్రిన్ మరియు క్రింది అంతస్తులో 100 చ॥అ॥లలో ఫోర్ వీలర్ పార్కింగ్ మరియు ఉమ్మడి వినియోగంతో కామన్ ఏరియా & సాధారణ సౌకర్యాలలో హక్కులు రామ్స్ స్నేహ అవెన్యూ మరియు కొనుగోలుదారుకు చెందినవి, నిర్వహణ మరియు మరమ్మత్తు ఛార్జీలలో అతని/ఆమె వాటాను భరించవలెను.
రిజర్వు ధర : రూ. 21,70,000/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది: 07-09-2022, స్వాధీనత నోటీసు తేది: 09-12-2022.

విషయం: SARFAESI Act (Act 54 of 2002) క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన మీకు చెందిన పైన వివరించిన ఆస్తి బకాయి మొత్తము రాబట్టుటకు అమ్మకం జరుగుతుంది.
పై బ్యాంకు వారి ద్వారా 13(2) విభాగం క్రింద డిమాండ్ నోటీసు పంపినప్పటికీ మీరు బ్యాంకుకి చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు.
పై చట్ట పరిధిలో సంక్రమించిన అధికారాలతో, పై ఆస్థిని స్వాధీనపరచుకోవడమైనది.ఆస్థిని స్వాధీనం చేసుకొన్నప్పటికీ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్‌సర్కిల్ శాఖ కు మీరు బకాయి పడిన మొత్తమును చెల్లించలేదు.
అందువలన ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 30 దినముల తర్వాత పై ఆస్తులను బహిరంగ ఇ-వేలం ద్వారా రిజర్వు ధర కు గాని అంతకంటే ఎక్కువకు గాని విక్రయించబడును.
వేలం తేది, సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరములు అమ్మకం ప్రకటన ద్వారా విడిగా జారీచేయబడును మరియు అత్యధిక ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తిని విక్రయించబడును. ప్రైవేట్ అమ్మకం లేదా కొటేషన్ పొందడం ద్వారా ఎవరైనా వ్యక్తులకు ఆస్తిని విక్రయించే ప్రతిపాదన మీకు ఏదైనా ఉన్నచో, ఆ విషయమును లెటర్ / ప్రకటన స్వీకరించిన తేది నుండి 07 దినములలోగా మాకు తెలియపరచవలెను. మీరు అట్లు తెలియపరచినచో మీకు అటువంటి ప్రతిపాదన ఏది లేదని భావించి, పైన సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా సదరు ఆస్థిని విక్రయించుటకు సిద్ధపడి తదుపరి చర్యలు తీసుకోబడును. ఇంకనూ మీరు చెల్లించవలసిన బకాయి మొత్తంతో పాటు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతరత్రా వ్యయములు పైన తెలిపిన డిమాండు నోటీసు తేదిలలో సూచించబడినవి. అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీ లోగా చెల్లించనిచో, ఇందు షెడ్యూలులో తెలిపిన ఆస్థిపై అమ్మకమునకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవని ఇందుమూలముగా మీకు సూచించడమైనది. (సెక్షన్ 13 (8) చట్టం ప్రకారం విడిపించుకునే హక్కు కలదు)

తేది : 13-03-2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Chola Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 1వ అంతస్తు, 'దరె హౌస్', నం.2, ఎన్.ఎస్.సి.బోస్ రోడ్, చెన్నై-600001.
బ్రాంచి చిరునామా: డోర్ నం.9/84 & 9/86, సర్వే నంబరు, 117-1-2, 2వ అంతస్తు, సన్ ప్లాజా, విజయ బ్యాంక్ రోడ్, గౌరిశంకర్ పురం, గుడివాడ-521301.
బ్రాంచి చిరునామా: 1&4వ అంతస్తు, శాంతి ప్లాజా, డోర్ నం.59-14-2ఎ, గాయత్రి నగర్, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008.

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ లఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/ తాకట్టుదారులైన మీరు, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై కంపెనీ చట్టపరమైన చర్యలు తీసుకొంటుందని ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది మరియు మీకు చట్టం యొక్క 13(2) క్రింద నోటీసును అక్నాలెడ్జిమెంట్ ద్యూతో రిజిష్టర్డు పోస్టు ద్వారా పంపబడినది. కాని అది డెలివరీ కాకుండానే వెనుదిరిగినది. అందుకు, మిమ్ములను కోరునది ఏమనగా, ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా వాటిపై వడ్డీతో సదరు ఖాతా పై పేర్కొన్న బకాయి రుణ మొత్తాలను చెల్లించవలసిందిగా కోరిన నోటీసును తీసుకోవలసిందిగా కోరబడుచున్నది. విఫలం చెందిన, ఏదైతే, వడ్డీలు& ఖర్చులతో దాని బకాయిలను రియలైజ్‌చేయుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీను స్వాధీనంచేసుకొనుట ద్వారా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద దీని హక్కులను వినియోగించుకొని మీపై చర్యలు తీసుకోబడుతాయి. కంపెనీకి అందుబాటులోగల ఏవేని ఇత అంశాలకు పక్షపాతంలేకుండా మీ చిరునామాకు ఈ నోటీసు మీకు పంపబడినదని తెలియజేయుట అవసరంలేదని భావిస్తున్నాము.

రుణ ఖాతా నం.& రుణగ్రహీతల పేరు& చిరునామా	రుణ మొత్తాలు	బకాయి మొత్తాలు
రుణ ఖాతా నం.లు: యక్స్0హెచ్ఇడిఐవి00003498131, యక్సు0హెచుఇవిఐజె00004305488 డిమాండ్ నోటీసు తేది: 08.03.2023 1. నాగేశ్వర రావు బల్ల, తండ్రి బల్ల బీరయ్య, (దరఖాస్తుదారు) 2. శ్రీ రంగమ్మ బల్ల, భర్త బల్ల నాగేశ్వర రావు, (సహ-రుణగ్రహీత): ఇరువురి నివాసం: ఇ.నం.4-135/4ఎ, కె.ఎసు.టాకీసు రోడ్డు, బాపులపాడు (గ్రా& మం), ఆంధ్రప్రదేశు-521105. మరియు: నాగేశ్వరరావు బల్ల, తండ్రి బల్ల బీరయ్య, (దరఖాస్తుదారు) కేరాఫు మెసర్సు శాంతిపాడి వ్యాపారం, ప్రతినిధియైన దీని యజమాని శ్రీ నాగేశ్వర రావు, బల్లా, ఇ.నం.4-135/4ఎ, కె.ఎసు.టాకీసు రోడ్డు, బాపులపాడు (గ్రా& మం), ఆంధ్రప్రదేశు-521105. మరియు: కేరాఫు శెరి నరసన్న పాలెం (గ్రా), బాపులపాడు (మం), క్రిష్నా (జిల్లా), ఆం.ప్ర.-521105.	Rs. 85,00,000/- and Rs. 31,00,000/-	04.03.2023, నాటికి రూ.1,05,35,342/ - దానిపై వడ్డీతోసహా.

ఆస్తి యొక్క షెడ్యూలు:
ఐటెం నం.1: కృష్ణా జిల్లా, కనుమోలె సబ్ రిజిస్ట్రేషన్, బాపులపాడు గ్రామం& మండలం, డోర్ నం.4-34, ఆర్ఎస్ నం.79/1,లో 233చ.గ.లతో జి+1 భవన నిర్మాణము మరియు పూర్తి విస్తీర్ణపు ల్యాండ్. సరిహద్దులు: తూర్పు: దయాల ఇజ్రాయిల్‌కు విక్రయించిన ఆస్తి, దక్షిణం: 2వ ఐటెం& కత్తుల జాన్సన్ ఆస్తి, పడమర: ఆడప ఆదినారాయణ ఆస్తి, ఉత్తరం: చెగులూరి వీరయ్య ఆస్తి.
ఐటెం నం.2: 33చ.గ.ల దారి. సరిహద్దులు: తూర్పు: కమ్మ విఠల్ రెడ్డి ఆస్తి, దక్షిణం: పంచాయత్ బజార్, పడమర: కత్తుల జాన్సన్ యొక్క ఆస్తి, ఉత్తరం: ఐటెం నం.1.

ప్రదేశం: విజయవాడ తేది: 17.03.2023
సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

జనరంజక బడ్జెట్

- ప్రభుత్వ చీఫ్ విప్ సామినేని ఉదయభాను

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ నూతన బడ్జెట్ జనరంజకమైనదని చీఫ్ విప్ సామినేని ఉదయభాను తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ, అల్ప సంఖ్యాక వర్గాలకు, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర ప్రాధాన్యత రంగాలన్నిటికీ బడ్జెట్‌లో అధిక మొత్తంలో నిధులు కేటాయించిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్‌ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి ఆర్థికశాఖ మంత్రి కొణిజేటి రోశయ్య జనరంజకమైన బడ్జెట్లు ప్రవేశపెట్టారని, అదే తరహాలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బడ్జెట్లు ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు.

బడుగు, బలహీన తరగతులకు రూ.60 వేల కోట్లు

- ప్రభుత్వ విప్ కె శ్రీనివాసులు

బడుగు, బలహీన తరగతులకు బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.60 వేల కోట్లు కేటాయించిందని ప్రభుత్వ విప్ కె శ్రీనివాసులు చెప్పారు. బిఆర్ అంబేద్కర్ చెప్పినదాన్ని జగన్ ఆచరణలో అమలు చేస్తున్నారనే దానికి బడ్జెట్ నిదర్శనంగా నిలుస్తుందన్నారు. జిడిపిలో 27 శాతం ఉన్న ఎపి తక్కువ కాలంలోనే 11 శాతం వృద్ధి సాధించిందన్నారు. బడ్జెట్‌ను చూసి టిడిపి భయపడుతోందని, అందుకే కావాలని సభ నుంచి ఆ పార్టీ సభ్యులు సస్పెండ్ చేయించుకున్నారన్నారు.

ఫిఫా అధ్యక్షుడిగా మరోసారి జియాని ఎన్నిక

కిగాలి : అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) అధ్యక్షుడిగా జియాని ఇన్ఫాంటినో మరోసారి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికతో ఫిఫా అధ్యక్షపదవిలో 2027 వరకూ జియాని కొనసాగనున్నారు. రవండా రాజధాని కిగాలిలో గురువారం జరిగిన 73వ ఫిఫా కాంగ్రెస్‌లో జియానిను మరోసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫిఫా అధ్యక్షుడి జియాని ఎన్నిక అవ్వడం ఇది వరసగా మూడోసారి. 2016లో తొలిసారి ఎన్నికైన జియాని, 2019లో రెండోసారి ఫిఫా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సందర్భంగా జియాని మాట్లాడుతూ ఫిఫాకు మరింత ఆదాయం లభించేలా చూస్తానని, ఫుట్‌బాల్‌కు మరింత ప్రాచుర్యం తీసుకుని వస్తానని హామీ ఇచ్చారు. కోవిడ్ సంక్షోభంలోనూ ఫిఫా ఆదాయం 2022లో రికార్డు స్థాయిలో 7.5 బిలియన్లకు చేరుకుందని, ఫిఫా వద్ద ప్రస్తుతం నిల్వలు 4 బిలియన్ల డాలర్లు ఉన్నాయని, దీనిని మరింత పెంచుతానని జియాని చెప్పారు.

నిఖత్ శుభారంభం

మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్

న్యూఢిల్లీ: మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ శుభారంభం చేసింది. గురువారం నుంచి ప్రారంభమైన ఈ టోర్నీలో నిఖత్ తొలిరౌండ్‌లో అజర్‌బైజాన్‌కు చెందిన అనాఖనిమ్‌ను చిత్తుచేసింఇ. 50కిలోల విభాగంలో బరిలోకి దిగిన నిఖత్ తొలిరౌండ్‌నుంచే ప్రత్యర్థిపై బలమైన పంచ్‌లతో గుక్కతిప్పుకోకుండా చేసింది. రెండోరౌండ్‌లో నిఖత్ టాప్‌సీడ్, 2022 ఆఫ్రికన్ ఛాంపియన్ రౌమోస్యా బ్యూలాన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఇక 52కిలోల విభాగంలో సాక్షి ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లింది. నేడు జరిగిన ఏకపక్ష పోటీలో సాక్షి 5-0పాయింట్ల తేడాతో కొలంబియాకు చెందిన మార్టినేజ్‌ను ఓడించింది. దీంతో టోర్నమెంట్‌లో ప్రి క్వార్టర్స్ ఫైనల్లో చోటు దక్కించుకున్న తొలి భారత బాక్సర్‌గా సాక్షి నిలిచింది.

ఐపిఎల్-2023 సీజన్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా వార్నర్

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా సీనియర్ ఆటగాడు డేవిడ్ వార్నర్ మరోసారి సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కెప్టెన్‌గా ఉన్న వార్నర్.. ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా ఎన్నికయ్యాడు. ఆ ఫ్రాంచైజీ ట్విటర్ వేదికగా.. కెప్టెన్ రిషబ్ పంత్ యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడడం, ఐపిఎల్ సీజన్‌కు అందుబాటులో ఉండడం కష్టమైన నేపథ్యంలో ముందే కెప్టెన్ ఎంపికను పూర్తి చేసినట్లు పేర్కొంది. ఇక వైస్ కెప్టెన్‌గా అక్షర్ పటేల్ వ్యవహరించనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. 2022 సీజన్‌లో ఢిల్లీ తరఫున ఆడిన వార్నర్ ఐదు అర్ధసెంచరీలతో సహా 150.52 యావరేజ్‌తో 432పరుగులు చేశాడు. ఇక ఢిల్లీ జట్టు తన తొలి మ్యాచ్‌ను ఏప్రిల్ 1న లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది.

క్వార్టర్స్‌కు త్రీషా-గాయత్రి జోడీ

ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ

లండన్: ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల డబుల్స్‌లో త్రీషా జోలీ-గాయత్రీ గోపీచంద్ జోడీ హవా కొనసాగుతోంది. గురువారం జరిగిన ప్రి క్వార్టర్స్ పోటీలో త్రీషా-గాయత్రి జోడీ 21-14, 24-22తో జపాన్‌కు చెందిన హిరోటా-ఫుకుషిమాపై విజయం సాధించారు. క్వార్టర్‌ఫైనల్లో భారత మహిళల జోడీ చైనా టాప్‌సీడ్ జోడీతో తలపడనుంది. ఇక పురుషుల డబుల్స్‌లో భారత స్టార్ షట్లర్లు చిరాగ్‌శెట్టి-సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి జోడీ పోరాటం ప్రి క్వార్టర్స్‌కు ముగిసింది. చిరాగ్-సాత్విక్ జోడీ 21-19, 17-21, 19-21తో చైనాకు చెందిన లియాంగ్-వాంగ్ చేతిలో పోరాడి ఓడారు. మరో డబుల్స్ జోడీ అర్జున్-ధృవ్ కపిల 16-21, 15-21తో చైనా జంట చేతిలోనే పరాజయాన్ని చవిచూశారు.

గ్రామాల్లో మరుగుదొడ్లు లేవు

- 21 శాతానికి పైగా గ్రామీణ కుటుంబాలది ఇదే పరిస్థితి
- ప్రభుత్వ సర్వేలో వెల్లడి
- అయినా.. 'ఓడీఎఫ్ రహిత'గా ప్రకటించిన మోడీ సర్కారు



న్యూఢిల్లీ : భారత్‌లో బహిరంగ మలవిసర్జన (ఓడీఎఫ్) విషయంలో మోడీ సర్కారు అసత్యాలు ప్రచారం చేస్తున్నది. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నది. దేశవ్యాప్తంగా దాదాపు 21 శాతానికి పైగా గ్రామీణ కుటుంబాలకు ఇప్పటికీ టాయిలెట్ సౌకర్యం లేదు. అయినప్పటికీ దాదాపు నాలుగేండ్ల క్రితమే ప్రధాని మోడీ గ్రామీణ భారతాన్ని 'ఓడీఎఫ్ రహితం'గా ప్రకటించారు. సాక్షాత్తూ ప్రభుత్వ సర్వేలోనే ఈ విషయం వెల్లడైంది. ప్రభుత్వ సర్వే ప్రకారం.. 21.3 శాతం గ్రామీణ కుటుంబాలు తమకు మరుగుదొడ్లు లేవని చెప్పాయి.

గ్రామీణ ప్రాంతాలలో బహిరంగ మలవిసర్జన రహిత స్థితి విషయంలో ఈనెల 7న కేంద్ర ప్రభుత్వ మల్టిపుల్ ఇండికేటర్ సర్వే సమాచారం విడుదలైంది. గతంలో, బహిరంగ మలవిసర్జన రహిత స్థితిపై ప్రభుత్వ గణాంకాలు అక్టోబర్ 2018 నుంచి సర్వే, 2019-'20 జాతీయ వార్షిక గ్రామీణ పారిశుధ్య సర్వే, 2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ సర్వేలో సవాలు చేయబడ్డాయి.

2019లో అహ్మదాబాద్‌లోని సబర్మతి రివర్‌ఫ్రంట్‌లో జరిగిన 'స్వచ్ఛ భారత్ దివస్' కార్యక్రమంలో గ్రామీణ భారతాన్ని బహిరంగ మలవిసర్జన రహిత దేశంగా ప్రధాని ప్రకటించారు. బహిరంగ మలవిసర్జన రహిత భారతదేశం మ్యాప్‌ను ఆవిష్కరిస్తూ రిమోట్ బటన్‌ను నొక్కడం ద్వారా మోడీ ప్రకటన చేశారు. అయితే తాజా సర్వే ప్రకారం.. ఏ రకమైన మరుగుదొడ్లు అందుబాటులో లేని అత్యధిక గ్రామీణ కుటుంబాలు జార్ఖండ్‌లో 41.3 శాతం ఉన్నాయి. దీని తర్వాత స్థానంలో ఒడిశా (36.4శాతం), బీహార్ (33.4 శాతం), మధ్యప్రదేశ్ (28.3 శాతం), మరియు రాజస్థాన్ (28.1 శాతం)లు ఉన్నాయి. పట్టణ ప్రాంతాల విషయానికొస్తే భారతదేశంలోని 2.9 శాతం కుటుంబాలు ఎలాంటి టాయిలెట్‌లను కలిగిలేవని మల్టిపుల్ ఇండికేటర్ సర్వే తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో ఏ రకమైన టాయిలెట్‌కు ప్రవేశం లేని అత్యధిక కుటుంబాలు ఒడిశాలో 19.1శాతం ఉన్నాయి. దీని తర్వాత జార్ఖండ్ (8శాతం), బీహార్ (7శాతం), మధ్యప్రదేశ్ (5శాతం), తమిళనాడు (4.5శాతం) ఉన్నాయి.

సంక్షేమ బడ్జెట్

- మంత్రి చెల్లుబోయిన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి దోహదపడతుందని సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధికి దోహదం చేసే బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. సచివాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో ప్రతిపక్ష నాయకులు ప్రవర్తించిన తీరు చాలా బాధకరం అన్నారు. ప్రతిపక్షానికి పసలేక, ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం లేక అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారని తెలిపారు. పెత్తందారీ విధానం నుంచి పేదవాడిని సంరక్షించడమే లక్ష్యంతో సిఎం జగన్ పనిచేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని చూసి ప్రతిపక్ష పార్టీ నాయకుల్లో ద్వేషం కనిపిస్తుందన్నారు.

ఆగని శిశువుల మృత్యుఘోష!

- బొర్రమామిడిలో నాలుగు నెలల పాప మృతి
- కొద్దిరోజుల వ్యవధిలో ఇదే గ్రామంలో నలుగురు మృత్యువాత
- చిన్నారుల మరణాలను అరికట్టడంలో వైఫల్యంపై ఆందోళన

ప్రజాశక్తి-హుకుంపేట (అల్లూరి సీతారామరాజు జిల్లా)

మన్యంలో శిశుమరణాలకు అడ్డుకట్ట లేకుండా పోతోంది. నిత్యం ఏదో ఒక గ్రామంలో ఎవరో ఒకరు ఏదో రూపాన మృత్యువాత పడుతుండడంతో ఆందోళన వ్యక్తమౌతోంది. శిశుమరణాలను అరికట్టేందుకు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని అధికారులు చేస్తున్న ప్రకటనలు, తీసుకుంటున్న చర్యలను ప్రశ్నిస్తూ, శిశుమరణఘోష కొనసాగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా హుకుంపేట మండలంబి.బొడ్డపుట్టు పంచాయితీ బొర్ర మామిడి గ్రామానికి చెందిన చీకటి సోమన్న, విజయలక్ష్మి దంపతుల నాలుగు నెలల పాప గురువారం మృత్యువాత పడింది. ఉన్నట్టుండి పాలు తాగడం మానేసి, అదేపనిగా పాప ఏడుస్తుండడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు 108 వాహనానికి సమాచారం అందించారు. అయితే 108 రాకపోవడంతో ప్రైవేట్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

అక్కడ వైద్యం పొందుతూ ఆరోగ్యం విషమించడంతో మృత్యువాత పడింది. శిశు మరణాలు అగకుండా జరగడం, ఏ కారణాన వారు చనిపోతున్నారో తెలియని స్థితిలో బాధిత తల్లి దండ్రులతోపాటు మన్యవాసులు ఆందోళన చెందుతున్నారు. బి.బొడ్డపుట్టు గ్రావ ుపంచాయతీ పరిధిలో గడచిన కొంతకాలంగా పదిమంది చిన్నారులు మరణిస్తే, ఒక్క బొర్ర మామిడి గ్రామంలోనే నలుగురు చిన్నారులు కొద్దికాలంలో మరణించారని గ్రామస్తులు అంటున్నారు. శిశు మరణాల అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బోయ, బెంతులను ఎస్‌టి జాబితాలో చేర్చొద్దు

కేంద్ర మంత్రికి ఎంపి మాధవి వినతి

ప్రజాశక్తి-పాడేరు టౌన్ (అల్లూరి సీతారామరాజు జిల్లా)

బోయవాల్మీకి, బెంతు ఒరియా జాతులను ఎస్‌టి జాబితాలో చేర్చవద్దని అరకు ఎంపి గొడ్డేటి మాధవి, ఆదివాసి జెఎసి జిల్లా కన్వీనర్ రామారావుదొర తదితరులు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ ముండను కోరారు. గురువారం ఢిల్లీలో ఆయనను కలసి బోయ, బెంతులను ఎస్‌టి జాబితాలో చేర్చితే అసలైన గిరిజనులకు కలిగే నష్టాలను వివరిస్తూ వినతిపత్రం అందించారు. ఇతర కులాలను ఎస్‌టి జాబితాలో చేర్చడంతో ఆదివాసీలకు తీరని నష్టం జరుగుతుందని తెలిపారు. షెడ్యూల్డ్ ప్రాంతంలోని 100శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులకే చెందేలా చట్టం చేయాలని కోరారు. అధికారులు ఆదివాసి చట్టాలను సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు. గిరిజనుల హక్కులు, చట్టాలు అమలులో అధికారుల నిర్లక్ష్యంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. రెవిన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంతో గిరిజన ప్రాంతంలో అక్రమ కట్టడాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు బలరాం, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

మాటల మాయాజాలం

బిఆర్‌ఎస్ ఎపి రాష్ట్ర అధ్యక్షులు తోట చంద్రశేఖర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాటల మాయాజాలం మినహా ఎపి బడ్జెట్ అంతా డొల్ల అని బిఆర్‌ఎస్ ఎపి రాష్ట్ర అధ్యక్షులు తోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా స్పష్టమైన అభివృద్ధి నమూనాను ఆవిష్కరిస్తారని ఆశించిన వారికి ఆర్థికశాఖ మంత్రి బుగ్గన బడ్జెట్ ప్రసంగం నిరుత్సాహపరిచిందన్నారు. రాష్ట్ర దిశ, దశ నిర్దేశించే నిర్ణయాలను వెలువరించడంలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.

లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యుడు

ప్రజాశక్తి-చింతూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమార్ జిల్లా గాదిరాజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మరోకి గ్రామపంచాయతీలోని గాదెమ్ గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ సభ్యుడు మడకం భామన్ (22) గురువారం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఎదుట లొంగిపోయారు. చింతూరులో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్‌పి సతీష్‌కుమార్ కేసు వివరాలను వెల్లడించారు. భామన్ 2015 నుండి మావోయిస్టు పార్టీలో అనేక పదవుల్లో పనిచేసినట్లు తెలిపారు. 2018 మే నెలలో సోలార్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్దెడు గ్రామ వద్ద జరిగిన బ్లాస్టింగ్‌లో ఏడుగురు చనిపోవటానికి కారణమయ్యాడని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు తెలుసుకొని, మావోయిస్టు పార్టీలో జరుగుతున్న వివక్షతకు వేసారి తన ముందు లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు కల్పించే సౌకర్యాలను అన్నిటిని సకాలంలో కల్పిస్తామని, మావోయిస్టులు పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఓఎస్‌డి కృష్ణ కాంత్, చింతూరు అడిషనల్ ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ 42బి యన్ , చింతూరు, ఎటపాక సిఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

డిఆర్‌ఎం వ్యక్తిగత హాజరుకాకపోవడంపై హైకోర్టు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి

హైకోర్టు ఆదేశించిన మేరకు దక్షిణ మధ్య రైల్వే జిఎం, విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్‌ఎం) వ్యక్తిగతంగా విచారణకు హాజరుకాకపోవడంపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంజినీరు స్థాయి అధికారిని కోర్టుకు పంపడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాగే వదిలేస్తే అటెండర్ను, తాపీ మేస్త్రిని కూడా తమ ప్రతినిధిగా పంపుతారని వ్యాఖ్యానించారు. వారిద్దరికీ నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసేందుకు సంసిద్ధులవుతుంటే డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఎన్ హరినాథ్ చేసిన వినతితో శాంతించారు. ఈ నెల 21న జరిగే విచారణకు ఆ ఇద్దరు అధికారులూ స్వయంగా తమ ఎదుట హాజరు కావాలని జస్టిస్ బి దేవానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ, మధురానగర్లోని అప్రోచ్ రోడ్డు, రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారంటూ జవ్వాజి సూర్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. గురువారం జరిగిన విచారణకు విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ స్వయంగా హాజరయ్యారు. నిర్మాణ గడువు పెంచాలని కాంట్రాక్టరు కోరారన్నారు.

ఎసిబి ప్రత్యేక కోర్టు ఉత్తర్వుల రద్దు

కేసు విచారణ సమయంలో ఫలానా సెక్షన్ వర్తించదు అని చెప్పి రిమాండ్‌కు పంపేందుకు కింది కోర్టులు తిరస్కరిస్తుండటం చట్ట వ్యతిరేకమంటూ అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి చేసిన వాదనను హైకోర్టు ఆమోదించింది. సిఐడి, పోలీసులు గత కొంతకాలంగా వ్యక్తం చేస్తూ వస్తున్న ఆందోళనను హైకోర్టు ఎట్టకేలకు పరిగణనలోకి తీసుకుంది. కింది కోర్టులు అనుసరిస్తున్న ఈ సరికొత్త విధానం దుష్ట సంప్రదాయాలకు ఆస్కారం ఇచ్చినట్లు అవుతుందని సిఐడి వాదన. ఎపి స్కిల్ డెవలప్‌మెంటు కుంభకోణంలో కీలక పాత్రదారుల్లో ఒకరైన సీమెన్స్ మాజీ ఉద్యోగి జివిఎస్ భాస్కర్ ప్రసాద్ రిమాండ్‌ను తిరస్కరిస్తూ విజయవాడ ఎసిబి ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. కింది కోర్టు దర్యాప్తు తీరు తీవ్ర ప్రతికూల ప్రభావం ఉంటుందని అభిప్రాయపడింది. రిమాండ్ దశలో కింది కోర్టులు మినీ ట్రయిల్ నిర్వహించరాదని న్యాయమూర్తి జస్టిస్ బి భానుమతి ఉత్తర్వులు జారీ చేశారు.

సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్లకు రూ.91 కోట్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బడ్జెట్‌లో సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్స్ సంక్షేమానికి ప్రభుత్వం కేవలం రూ.91 కోట్లు మాత్రమే కేటాయించింది. మహిళా శిశుసంక్షేమం, వృద్ధులు, వికలాంగుల సంక్షేమశాఖకు సంబంధించి రూ.3,951.29 కోట్లు నిధులు కేటాయించగా, ఇందులో సీనియర్ సిటిజన్లకు నామమాత్రపు కేటాయింపులపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మహిళలపై దాడులు తగ్గడం లేదు

- దిశ ప్రచారార్భాటమే : టిడిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహిళలకు భద్రత కల్పించేందుకంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన దిశచట్టాన్ని కార్యరూపంలోకి తీసుకురావడంలో పూర్తిగా విఫలం చెందిందని తెలుగుదేశం విమర్శిం చింది. దిశ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తిప్పి పంపినా రాష్ట్ర ప్రభుత్వం దిశచట్టం వుందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని పేర్కొంది. గురువారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో దిశచట్టంపై తెలుగుదేశం ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి భవాని, అనగాని సత్యప్రసాద్, డోల బాలవీరాంజనేయస్వామిలు ప్రభుత్వవైఖరిని తప్పుపట్టారు. దిశ చట్టంతో మహిళలకు రక్షణ కల్పిస్తామని శాసనసభలో బిల్లుపెట్టాక తననే కొంతమంది ట్రోల్ చేశారని ఆదిరెడ్డి భవాని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై ట్రోల్‌చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శాసనసభ స్పీకర్‌కు, రాజమండ్రి పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి దాకా చర్యలు తీసుకోలే దని తెలిపారు. గతంలో వున్న హోంశాఖమంత్రి మేకతోటి సుచరిత ఏకంగా దిశచట్టంతో ఉరిశిక్షలు వేశామని ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. రాష్ట్రంలో నిర్భయ చట్టాన్ని ముందు పకడ్బందీగా అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ఎమ్మెల్యేల ప్రశ్నలకు హోంశాఖ మంత్రి తానేటి వనిత సమాధానం చెబుతూ సాంకేతిక కారణాలతో కేంద్రం దిశచట్టంను ఆమోదించకున్నా రాష్ట్ర ప్రభుత్వం మహిళలపై జరిగే దాడులను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో గంజాయి, మత్తుమందు నియంత్రణ కోసం పకడ్బందిగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

బడ్జెట్ ప్రసంగంపై మండలిలో టిడిపి నిరసన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసన మండలిలో టిడిపి సభ్యుల నిరసనల మధ్య ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా గురువారం 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆర్థికశాఖ మంత్రి తరుఫున ఆయన బడ్జెట్ ప్రతిపాదనలను చదవడం ప్రారంభించగానే టిడిపి సభ్యులు తమ స్థానాల నుంచి లేచి నిరసన తెలిపారు. తరువాత తమ స్థానాల నుంచి ఛైర్మన్ పోడియం ముందుకు వచ్చి ప్లకార్డులతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఒకటో తారీఖున జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం, ప్రాజెక్టులు పూర్తి చేయలేని ప్రభుత్వం.. అప్పుల ఆంధ్రా అంటూ నినాదాలు చేస్తూ బడ్జెట్ ప్రతులను చించివేసి కాగితాలను పోడియం వద్ద గాల్లోకి విసిరేశారు. టిడిపి సభ్యుల నిరసనల మధ్యే మంత్రి అంజాద్ బాషా తన ప్రసంగాన్ని కొనసాగించారు. దాదాపు 20 నిమిషాలపాటు పోడియం ఎదుట నిరసన తెలిపి చివరికి సభ నుంచి వాకౌట్ చేశారు. అంజాద్ బాషా బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ టీ విరామానికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ కొయ్యే మోషన్‌రాజు ప్రకటించారు. తిరిగి సభ ప్రారంభం కాగానే టిడిపి సభ్యులు సభలో లేకుండానే వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి సీదిరి అప్పలరాజు ప్రవేశపెట్టారు. ఈ సమయంలో కొద్దిమంది సభ్యులు మాత్రమే సభలో ఉండటం గమనార్హం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
మంగళగిరి బ్రాంచి (64430) డి.నెం. 1-643, 1వ అంతస్తు, పాత జిటి రోడ్డు, రిలయన్స్ ట్రెండ్స్ ఎదురు, మెయిన్ రోడ్డు, మంగళగిరి, గుంటూరు జిల్లా.

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : శ్రీ తాడిపర్తి చెన్నకేశవరావు, తండ్రి : వీర సత్యనారాయణ, హెచ్.నెం. 7-561బి, మంగళగిరి టౌన్ & మండలం, గుంటూరు జిల్లా, ఎపి - 522503. శ్రీమతి తాడిపర్తి శివనాగ లక్ష్మి, భర్త : తాడిపర్తి చెన్నకేశవరావు, హెచ్.నెం. 7-561బి, మంగళగిరి టౌన్ & మండలం, గుంటూరు జిల్లా, ఎపి - 522503.

ఫెసిలిటీ / లోన్	లిమిట్స్	సమయం	బకాయి మొత్తము (రూ.) ది. 26-02-2023
Home Loan	రూ. 22,50,000/-	23-06-2020	Rs. 21,29,956/-
Mortgage + Loan	రూ. 10,25,000/-	22-09-2020	Rs. 9,16,293/-

ప్రాథమిక హామీ : గుంటూరు జిల్లా, మంగళగిరి ఎస్.ఆర్.ఓ. మంగళగిరి మండలం పరిధి, నవులూరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం. 796/ఎ1 వద్ద 2484 చ॥గ॥లు లేదా 2076.624 చ॥మీ॥ల విస్తీర్ణంలోని చిల్లపల్లి కన్‌స్ట్రక్షన్స్ నిర్మించిన లగ్జరీ విలేజ్ పేరుతోగల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ నందు ప్లింత్ ఏరియా 1220 చ॥అ॥లు కామన్ ఏరియాతో కలిపి మరియు 120.00 చ॥అ॥ల విస్తీర్ణంలోని కార్ పార్కింగ్‌తో ఫ్లాట్ నెం. 102 కి చెందిన యాదాస్తి మరియు అందలి జాయింట్ హక్కులు మరియు సౌకర్యాలతో సహా. ఆస్తికి హద్దులు : తూర్పు : స్ఫూర్తి ఆశ్రమముకి చెందిన ఆస్తి, దక్షిణం : గంటా ప్రకాశరావు గారి ఆస్తి, పడమర : యం. సాయి కుమార్ గారి ఆస్తి, ఉత్తరం : రాయపూడి కి వెళ్ళే ఆర్ & బి రోడ్డు. ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు : శూన్యాకాశము, దక్షిణం : శూన్యాకాశము, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : శూన్యాకాశము.

అమ్మా / అయ్యా,

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు హోమ్ లోన్, మార్టిగేజ్ + లోన్ క్రింద మా మంగళగిరి బ్రాంచి వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను ది. 26-02-2023 న నిరర్థక ఆస్తిగా (NPA) వర్గీకరించబడింది. [illegible]

తేది : 06-03-2023 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
రింగ్ రోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008, ఫోన్: 0866-2475029, E-mail: iob1067@iob.in

స్వాధీనత ప్రకటన (APPENDIX-IV)
(Rule 8 (1) (స్థిరాస్తి కొరకు)

[illegible]

ఐటమ్ నెం.3: ఆంధ్రప్రదేశ్, విజయవాడ - 520001, పాయకాపురం, సమీప డోర్ నెం.77-42-16, ఆర్.ఎస్.నెం.56 వద్ద 93.00 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస భవనం ఆస్తి. రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1845/99, తేది.10.05.1999 ప్రకారం. హద్దులు: తూర్పు: ఎ. హైమావతి గారి ఆస్తి, దక్షిణం: కె. రాధమ్మ గారి ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: ఎ. ఎ. మంగ తాయి గారి ఆస్తి. విస్తీర్ణం: 77.76 చ॥మీ॥లకు సమానమైన 93.00 చ॥గ॥లు.,

తేది : 13-03-2023 అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

YES BANK
బ్రాంచ్ ఆఫీస్ : నెం.1-8-387, HUDA లేను, అగ్రవన్షి ప్లాజా, 2వ అంతస్తు, off ఎస్.పి.రోడ్డు, సికింద్రాబాద్-500003. తెలంగాణా

SARFAESI చట్టం నిబంధన 13(2) ప్రకారం నోటీసు ప్రకటన

ఈ క్రింద చెప్పబడిన ఋణగ్రహీత(లు), హామీదారు(లు) / తనఖాదారు(లు) తమ ఋణ ఖాతా అసలు మరియు వడ్డీ చెల్లింపుతో విఫలమైనందున పై బ్యాంకు వారిచే నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఏ) గా గుర్తించబడినవి. కనుక పై చట్టం, నిబంధన 13(2) (సర్ఫేసి చట్టం) ప్రకారం, వీరికి మా వద్ద గల చివరిగా తెలిసిన చిరునామాలతో నోటీసు పంపగా మాకు తిరిగి వచ్చినందున ఈ బహిరంగ ప్రకటన జారీచేయడమైనది.

1 ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, తనఖాదారుల పేర్లు : శ్రీ కిషోర్ కుమార్ మణికొండ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి సరిత రావిల్ల మరియు శ్రీమతి రావిల్ల నారాయణమ్మ (సహ-ఋణగ్రహీతలు)
ఒప్పందం నెం. & ఋణ విధానం & లోన్ అమౌంట్ : MOR058700892573 & తనఖా లోన్ సౌకర్యం రూ.2,20,00,000/- (అక్షరాలా రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయలు మాత్రమే)
13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.14.02.2023 నాటికి రూ.2,32,11,357/- (అక్షరాలా రెండు కోట్ల ముప్ఫై రెండు లక్షల పదకొండు వేల మూడు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది : 13-జనవరి- 2023 నోటీసు తేది : 15-ఫిబ్రవరి-2023
కొల్లాటెల్ ఆస్తుల వివరాలు : ఆంధ్రప్రదేశ్, నరసరావుపేట రెవెన్యూ జిల్లా, చిలకలూరిపేట, పురుషోత్తమ పట్నం, పసుమర్రు గ్రామం, సర్వే నెం.809/సి, బ్లాక్ నెం.35, మున్సిపల్ ఇంటి నెం.35-297/1,2,3,4 వద్ద ఉన్న 268.77 చ॥గ॥లు నందు నిర్మించిన జి+5 భవనము యావత్తు ఆస్తినకు హద్దులు : ఉత్తరం : కుంచాల లక్ష్మణ రావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం : విడదల నరసింహా రావు గారికి చెందిన ఆస్తి, తూర్పు : ఎన్‌హెచ్ 5 రోడ్, పడమర : కొమ్మినేని రెసిడెన్సీ అపార్ట్‌మెంట్.

2 ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, తనఖాదారుల పేర్లు : మెస్సర్స్ మనిషా హోసిరీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైటర్ : లేటు శ్రీ కొండయ్య దాసరి (ఋణగ్రహీత) లేటు కొండయ్య దాసరి, శ్రీమతి దాసరి సునీత (సహ-ఋణగ్రహీత, చట్టరీత్యా వారసురాలు మరియు లేటు కొండయ్య దాసరి గారి భార్య), దాసరి మనిషా (చట్టరీత్యా వారసురాలు మరియు లేటు కొండయ్య దాసరి గారి కుమార్తె) మరియు దాసరి రేవంత్ (చట్టరీత్యా వారసుడు మరియు లేటు కొండయ్య దాసరి గారి కుమారుడు)
ఒప్పందం నెం. & ఋణ విధానం & లోన్ అమౌంట్ : MOR012400915060 & తనఖా లోన్ సౌకర్యం & రూ.42,00,000/- (అక్షరాలా నలభై రెండు లక్షల రూపాయలు మాత్రమే).
13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.14.02.2023 నాటికి రూ.45,21,106/- (అక్షరాలా నలభై ఐదు లక్షల ఇరవై ఒక్క వేల నూట ఆరు రూపాయలు మాత్రమే)

సైనిక హెలికాప్టర్ కూలి ఇద్దరు పైలట్లు మృతి

గౌహతి : భారత సైన్యానికి చెందిన చీతా హెలికాప్టర్ అరుణాచల్ ప్రదేశ్‌లో గురువారం ఉదయం కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు మృతి చెందారు. మృతుల్ని లెఫ్టినెంట్ కన్నల్ వి.వి.బి రెడ్డి, మజ్ ఎ జయంత్‌లుగా గుర్తించారు. మండలా పట్టణానికి సమీపంలోని బంగ్‌లజాప్ గ్రామం వద్ద హెలికాప్టర్ శకలాలను గుర్తించినట్లు భారత సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రమాదంపై కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీ (సిఒఐ)కి ఆదేశించినట్లు తెలిపింది. గత అక్టోబర్‌లో అరుణాచల్ ప్రదేశ్‌లోనే ఒక చీతా హెలికాప్టర్ కూలి, ఒక పైలెట్ మరణించారు. ఆర్మీలోని 130 హెలికాప్టర్లు 30 నుంచి 50 ఏళ్లుగా సేవలందిస్తున్నాయి. జీవిత కాలానికి మించి సేవలందిస్తున్న అవి ప్రమాదానికి గురయ్యే అవకాశమున్నందున తక్షణమే మార్చాలని నిపుణులు పేర్కొంటున్నారు.

700కు పైగా విద్యార్థులకు బహిష్కరణ నోటీసులు

ఒట్టావా : సుమారు 700కి పైగా భారతీయ విద్యార్థులకు కెనడా ప్రభుత్వం బహిష్కరణ నోటీసులిచ్చింది. ఈ విద్యార్థులు సమర్పించిన వీసా డాక్యుమెంట్లు, విద్యాసంస్థలకు సమర్పించిన అడ్మిషన్ ఆఫర్ లెటర్లు నకిలీవిగా గుర్తించినట్లు కెనడియన్ బోర్డర్ సెక్యూరిటీ ఏజెన్సీ (సిబిఎస్ఎ) తెలిపింది. 2018-19లో అధ్యయనం ఆధారంగా కెనడా వెళ్లిన ఈ విద్యార్థులు అక్కడ శాశ్వత నివాసంకోసం దరఖాస్తు చేసుకోవడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. వీరంతా పంజాబ్‌లోని బ్రిజేష్ మిశ్రా నేతృత్వంలోని ఎడ్యుకేషన్ మైగ్రేషన్ సర్వీసెస్ ద్వారా స్టడీ వీసాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. బ్రిజేష్ మిశ్రా ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్ హంబర్ కాలేజీలో అడ్మిషన్ ఫీజుతో సహా అన్ని ఖర్చుల కోసం ఒక్కో విద్యార్థికి రూ.16 లక్షల నుంచి రూ.20 లక్షలకు పైగా వసూలు చేశారు.

ఉక్రెయిన్ ఘర్షణలో అమెరికా ప్రమేయం

- డ్రోన్ కూలడమే ఇందుకు సాక్ష్యం : రష్యా

మాస్కో : నల్ల సముద్రంలో మంగళవారం పడిపోయిన అమెరికన్ రీపర్ డ్రోణ్ శిధిలాలను స్వాధీనం చేసుకోవడానికి రష్యా ప్రయత్నిస్తుందని రష్యా భద్రతా మండలి కార్యదర్శి నికొలాయ్ పాత్రుషెవ్ తెలిపారు. ఫెడరల్ బ్రాడ్‌కాస్టర్ రోసియా 1లో ఆయన మాట్లాడారు. ఆ డ్రోణ్ శిధిలాలను చేరుకోవడం సాధ్యమో కాదో తనకు తెలియదని, వాటిని కనుగొనడానికి ప్రయత్నం చేసి, ఆ శిథిలాలపై అధ్యయనం చేయడం కీలకమని చెప్పారు. ఉక్రెయిన్ ఘర్షణల్లో తమకెలాంటి ప్రమేయం లేదని అమెరికన్లు చెబుతూ వస్తున్నారు. తాజా సంఘటనతో ప్రస్తుత సైనిక ఘర్షణలో వారికి నేరుగా ప్రమేయం వుందని అర్థమవుతోందని అన్నారు. అమెరికా డ్రోణ్‌ను రష్యా విమానాలు కూల్చివేశాయని వాషింగ్టన్‌లోని యురోపియన్ కమాండ్ ప్రకటించిన నేపథ్యంలో పాత్రుషెవ్ ప్రకటన వెలువడింది. అసలు తమ విమానాలేవీ డ్రోన్‌ను కూల్చలేదని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

పొట్టి శ్రీరాములుకు చంద్రబాబు నివాళి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. ఉండవల్లిలోని తన నివాసంలో శ్రీరాములు ఫొటోకు పూలమాలలు వేసి గురువారం నివాళు లర్పించారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో కూడా శ్రీరాములు జయంతి కార్యక్రమం జరిగింది. మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు, ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చి రామ్‌ప్రసాద్, టిఎన్‌టియుసి అధ్యక్షులు జి రఘురామ్, పి రమేష్, మీడియా కో-ఆర్డినేటర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పరువు పోతుందని హత్య

- ముగ్గురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - కర్నూలు క్రైం

పరువు పోతుందనే ఉద్దేశంతో భార్య, అత్తమామలపై అల్లుడు దాడిచేశారని పోలీసులు తెలిపారు. భార్య, అత్త మరణించగా..మామ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అల్లుడితో సహా అతని తల్లిదండ్రులను అరెస్టు చేశారు. కేసు వివరాలను కర్నూలు జిల్లా నాలుగో పట్టణ సిఐ గురువారం విలేకరులకు వెల్లడించారు. ఆయన వివరాల మేరకు..కర్నూలు జిల్లా కల్లూరు మండలం చింతలముని నగర్‌లో నివాసముంటున్న శ్రవణ్ కుమార్‌కు మార్చి ఒకటిన తెలంగాణ రాష్ట్రం వనపర్తికి చెందిన కొత్త వెంకటేష్(45), రమాదేవి(38) దంపతుల కుమార్తె కొత్త రుక్మిణీ(18)తో వివాహమైంది. అనారోగ్య కారణాల దృష్ట్యా తొలిరాత్రిని వాయిదా వేశారు. అల్లుడు సంసారానికి పనికిరాడని శ్రవణ్ తల్లిదండ్రులతో వధువు తల్లిదండ్రులు గొడవపడ్డారు. పరువు పోతుందని శ్రవణ్ తల్లిదండ్రులు భావించారు. కోడలు, ఆమె తల్లిదండ్రులను హతమార్చాలని పథకం పన్నారు. సమస్యను పరిష్కరించుకుందామని చెప్పి భార్య, అత్తమామను శ్రవణ్ తన ఇంటికి పిలిపించాడు. ఇంటికి రాగానే వారిపై కత్తులతో శ్రవణ్, అతని తండ్రి వరప్రసాద్ దాడి చేశారు. రమాదేవి, రుక్మిణీ అక్కడికక్కడే మరణించారు. తీవ్ర గాయాలతో వెంకటేష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని ఫిర్యాదు మేరకు శ్రవణ్, అతని తల్లిదండ్రులను అరెస్టు చేశారు.

మానవహారంలో అభివాదం చేస్తున్న ప్రతిపక్ష నేతలు

ప్రతిపక్షాల భారీ మానవహారం

నినాదాలతో దద్దరిల్లిన పార్లమెంట్ ఆవరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అదానీ గ్రూపు అక్రమాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష నేతలు భారీ మానవహారం చేపట్టారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష ఎంపిలు ప్లకార్డులు పట్టుకొని మానవహారం నిర్వహించారు. మోడీ సర్కార్, అదానీ అక్రమాలకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఒక వ్యాపారవేత్తను రక్షించేందుకు పార్లమెంటును స్తంభింపజేయడం ద్వారా ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కుతోందని, బలహీనపరుస్తోందని విమర్శించారు. అనంతరం మల్లిఖార్జున ఖర్గే మీడియాతో మాట్లాడుతూ అదానీ అక్రమాలపై విచారణకు జెపిసి ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలన్నీ పట్టుబడుతున్నారని తెలిపారు. ఆ అంశాన్ని పక్కదోవ పట్టించాలనే కుట్రతోనే బిజెపి నాయకులంతా రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని అంటున్నారని విమర్శించారు. అదానీ గ్రూప్‌పై విచారణకు ప్రతిపక్షాలన్నీ ఒకేతాటిపైకి వచ్చాయని, అదానీని కాపాడేందుకు ప్రధాని మోడీ ప్రయత్నించడం దురదృష్టకరమని ఎంపి గౌరవ్ గొగోయ్ అన్నారు. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తడానికి ప్రతిపక్ష నేతలకు అనుమతి లేదని, తమ మైకులు ఆఫ్‌లో ఉన్నాయని విమర్శించారు.

ఆందోళనలో ఖర్గే, డిఎంకె ఎంపి టిఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నేత రామ్ గోపాల్ యాదవ్, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా, సిపిఎం ఎంపిలు ఎలమరం కరీం, ఎఎం ఆరిఫ్, సిపిఐ ఎంపి బినయ్ విశ్వం, జెడియు ఎంపి రాజీవ్ రంజన్ సింగ్, శివసేన (థాకరే గ్రూపు) నేతలు ప్రియాంక చతుర్వేది, అరవింద్ సావంత్, బిఆర్ఎస్ ఎంపిలు కేశవరావు, నామా నాగేశ్వరరావు, ఆర్‌జెడి ఎంపి మనోజ్ కుమార్ ఝా, ఆప్ ఎంపి సంజయ్ సింగ్, ఆర్ఎల్‌డి ఎంపి జయంత్ చౌదరి, కేరళ కాంగ్రెస్ ఎంపి మణి తదితరులు పాల్గొన్నారు.

అంతకు ముందు ఖర్గే కార్యాలయంలో ప్రతిపక్ష పార్టీల సమావేశం జరిగింది. కాంగ్రెస్, డిఎంకె, ఎన్‌సిపి, ఎస్‌పి, ఆప్, ఆర్‌జెడి, బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, శివసేన (థాకరే గ్రూపు), జెడియు, జెఎంఎం, ఎండిఎంకె, విసికె, ఐయుఎంఎల్, కేరళ కాంగ్రెస్, ఆర్ఎస్‌పి తదితర నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

స్తంభించిన పార్లమెంట్

అదానీ వ్యవహారం, రాహుల్ వ్యాఖ్యలపై పార్లమెంట్ స్తంభించింది. ఇదే అంశంపై పార్లమెంట్ ఉభయసభల్లోనూ అధికార, ప్రతిపక్షాల ఆందోళన నాలుగో రోజు కూడా కొనసాగింది. అదానీ వ్యవహారంపై విచారణ చేపట్టేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టగా.. లండన్ చేసిన వ్యాఖ్యలపై రాహుల్‌గాంధీ క్షమాపణలు చేయాలని అధికార బిజెపి డిమాండ్ చేసింది. ఎలాంటి చర్చోపచర్చలు లేకుండా ఉభయసభలు శుక్రవారానికి పడ్డాయి. మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చ జరగకుండా అడ్డుకోవడాన్ని నిరసిస్తూ టిఎంసి ఎంపిలు నల్ల రంగు దుస్తులు ధరించి, నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు.

నెతన్యాహూ మొండి వైఖరితో మళ్లీ నిరసనలు

జెరూసలేం : న్యాయ వ్యవస్థ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరించేందుకు నెతన్యాహూ నేతృత్వంలోని మితవాద ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఇజ్రాయిలీలు ప్రదర్శనలు నిర్వహించారు. సంక్షోభాన్ని పరిష్కరించేందుకు అధ్యక్షుడు ఇజాక్ హెర్జోగ్ చేసిన రాజీ ప్రతిపాదనను నెతన్యాహూ తిరస్కరించిన నేపథ్యంలో ఆందోళనలు మళ్లీ ప్రారంభమయ్యాయి. గురువారం ఆందోళనకారులు జెరూసలేంలో సుప్రీంకోర్టుకు వెళ్లే వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఉత్తరప్రాంత నగరమైన హైఫా తీర ప్రాంతంలో షిప్పింగ్ లైన్‌ను నిలువరించారు. ప్రస్తుతమున్న పరిస్థితిని శాశ్వతం చేయడానికే హెర్జోగ్ ప్రణాళిక పనికివస్తుందని నెతన్యాహూ వ్యాఖ్యానించారు. నెతన్యాహు తొలి ప్రతిపాదన ఆమోదించబడితే, న్యాయమూర్తుల ఎంపికలో ప్రభుత్వానికి మరింత పాత్ర వుంటుంది. చట్టాలను కొట్టివేసేందుకు సుప్రీంకోర్టుకు గల అధికారాలు పరిమితమవుతాయి. ప్రతిపాదిత ప్రక్షాళనలో ప్రధాన అంశం న్యాయమూర్తులను ఎంపిక చేసే తీరు. ఇజ్రాయల్ ప్రస్తుతం కీలక దశలో వుందని, అవసరమనుకుంటే వేలాదిమంది ప్రజల తరపున మధ్యవర్తిత్వ ప్రయత్నాలను చేపడతానని బుధవారం అధ్యక్షుడు పేర్కొన్నారు.

కాషాయీకరణ కోసమే హిందూస్తాన్ సమాచార్‌కు ప్రాధాన్యత : ఎన్‌ఎజె

న్యూఢిల్లీ : దూరదర్శన్, ఆకాశవాణిలను నిర్వహించే ప్రసార భారతిని ఆర్ఎస్ఎస్ తన సొంత సంస్థ హిందూస్తాన్ సమాచార్ ద్వారా స్వాధీనం చేసుకోవడం పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ఎజె), ఢిల్లీ జర్నలిస్టుల యూనియన్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేశాయి. జాతీయ వార్తా సంస్థ పిటిఐ స్థానంలో జాతీయ ప్రసార సంస్థలైన ఆకాశవాణి, దూరదర్శన్‌లకు వార్తలను సరఫరా చేసే కాంట్రాక్టును హిందూస్తాన్ సమాచార్ దక్కించుకుంది. ఒకప్పటి ప్రధాన వార్తా సంస్థలైన పిటిఐ, యుఎన్ఐలను పక్కకు నెట్టి, వాటి ప్రాధాన్యతలను తగ్గించడమే ఈ చర్య వెనుక గల ఉద్దేశమని ఆ ప్రకటన పేర్కొంది.

ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తాం

- యువతతో లోకేష్ ముఖాముఖి

ప్రజాశక్తి - బి.కొత్తకోట (అన్నమయ్య జిల్లా)

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీనిచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా 44వ రోజైన గురువారం అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట మండలం మద్దయ్యగారి పల్లెలో యువతతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. యువత అడిగిన పలు ప్రశ్నలకు లోకేష్ సమాధానాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైసిపి అధికారంలోకి వచ్చాక ఎక్కువగా నష్టపోయింది యువతేనని తెలిపారు. జాబ్ కేలండర్ పేరిట యువతను సిఎం జగన్ మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. టిడిపి హయంలో జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా ఉండేదని, నేడు గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారిందని విమర్శించారు. 'జగన్‌రెడ్డి ప్రభుత్వానికి సవాల్ చేస్తున్నాం. జగన్ పాలనలో వచ్చిన ఒక్క పరిశ్రమనైనా చూపించాలి. టిడిపి తెచ్చిన కంపెనీలకు రిబ్బన్‌కటింగ్ చేయడం తప్ప.. వైసిపి తెచ్చిన కంపెనీ ఒక్కటీ లేదు" అని దుయ్యబట్టారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి ఏడాదీ జాబ్ కేలండరు విడుదల చేసి నిరుద్యోగ నిర్మూలనకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. యాత్ర ఇందిరమ్మ విడిది కేంద్రం నుంచి ప్రారంభమై పొన్నువారిపల్లె, పెద్దతిప్ప సముద్రం మీదుగా కొమ్మురపల్లికి చేరుకుంది. శుక్రవారం కొమ్మురపల్లి నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి అభ్యర్థి గంటా నరహరి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

యువతను ఉద్దేశించి మాట్లాడుతున్న నారా లోకేష్

జమ్ముకాశ్మీర్‌లో తక్షణమే ఎన్నికలు

- ఇసిఐకి ప్రతిపక్షాల వినతి
- ఢిల్లీలో జాతీయ నేతలతో భేటీ

మీడియాతో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి, చిత్రంలో శరద్ పవార్ తదితరులు

న్యూఢిల్లీ : జమ్ముకాశ్మీర్ ప్రజల హక్కులను కాపాడాలని, రాష్ట్ర హోదాను కాపాడాలని ప్రతిపక్షాల నేతలు డిమాండ్ చేశారు. ఢిల్లీలోని కానిస్టిట్యూషనల్ క్లబ్‌లో జాతీయ ప్రతిపక్ష పార్టీల నాయకులు, జమ్ముకాశ్మీర్ ప్రతిపక్ష నాయకులు గురువారం సమావేశమయ్యారు. జమ్ముకాశ్మీర్ ప్రజల హక్కులను, రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఎన్‌సిపి నాయకులు శరద్ పవార్, కాంగ్రెస్, సిపిఐ, ఆర్‌జెడి, ఆప్ పార్టీలకు చెందిన నాయకులతో జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షులు ఫరూక్ అబ్దుల్లా నేతృత్వంలోని ఆ రాష్ట్ర ప్రతిపక్ష నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఫరూక్ అబ్దుల్లా నేతృత్వంలో జమ్ముకాశ్మీర్ ప్రతినిధుల బృందం భారత ఎన్నికల కమిషన్‌తో భేటీ అయ్యారు. వినతిపత్రం సమర్పించారు. ఈ తరువాత నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నాయకులు, ఎంపి హస్నైన్ మసూది మీడియాతో మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ ప్రజల ప్రధాన సమస్యలను ఇసి దృష్టికి తీసుకెళ్లామని, ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని డిమాండ్ చేశామని చెప్పారు.

ఎన్నికలు నిర్వహించకపోవడం రాజ్యాంగ ఉల్లంఘనే..

భారత ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన వినతిపత్రంలో అనేక కీలక విషయాలను ప్రతిపక్ష నాయకులు ప్రస్తావించారు. ఐదేళ్ల నుంచి అసెంబ్లీ, ఎన్నికైన ప్రభుత్వం లేకుండానే జమ్ముకాశ్మీర్ కొనసాగుతుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించడం ఎన్నికల కమిషన్ రాజ్యాంగ పరమైన బాధ్యత అని, ఎన్నికలను ఆలస్యం చేయడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం, జమ్ముకాశ్మీర్ ప్రజల ప్రజాస్వామ్య హక్కులను నిరాకరించడమేనని నాయకులు విమర్శించారు. జమ్ముకాశ్మీర్‌లో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల షెడ్యూల్‌ను నోటిపై చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంపై జమ్ముకాశ్మీర్ ప్రతిపక్ష నాయకులతోపాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్, డిఎంకె నేత టిఆర్ బాలు తదితరులు సంతకం చేశారు.

జీతాల పేరిట రూ.5 కోట్ల దోపిడీ

- షిప్‌యార్డ్ మాజీ ఛైర్మన్లపై చర్యలు తీసుకోవాలి
- పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ (డిపిఇ) గైడ్‌లైన్స్‌కు భిన్నంగా జీతాల పేరిట రూ.5 కోట్లు దిగమింగిన షిప్‌యార్డ్ మాజీ ఛైర్మన్లు, కొంతమంది అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, కో-కన్వీనర్ కెఎం.కుమారమంగళం డిమాండ్ చేశారు. విశాఖలోని జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో గురువారం వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. రక్షణ రంగంలో ఉన్నతాధికారులుగా పనిచేసి రిటైరైన తరువాత హిందూస్థాన్ షిప్‌యార్డ్‌లో చైర్మన్, ఉన్నతస్థాయి అధికారులుగా 13 మంది బాధ్యతలు చేపట్టారని తెలిపారు. వీరిలో ఎక్కువ మంది రూ.5 కోట్ల మేర జీత, భత్యాలు తీసుకున్నారని కాగ్ తన ఆడిట్ రిపోర్టులో తప్పుపట్టిందని చెప్పారు.

గవర్నమెంట్ సర్వెంట్‌లుగా పనిచేసి రిటైరై, అదే ప్రభుత్వ పరిశ్రమల్లో ఉద్యోగులుగా చేరితే వారి జీతాభత్యాలు మినిమం పే స్కేల్‌లోనే నిర్ణయించాలన్నారు. కానీ షిప్‌యార్డ్‌లో హేమంత్ ఖత్రీ, సందీప్ పరిజా, జి.వెంకటేశ్వర్లు, అనిల్ దంగవల్, కుంజమన్ మాథ్యూ, వై.శివరామకృష్ణన్, జె.అమరింద్ సింగ్, గిరిదీప్ సింగ్, విజయకుమార్, పిఎం.సాల్జీ, రవి ముత్తు స్వామి, మిత్ర, ఎల్‌వి.శరత్ బాబు, ఇలా అందరూ ఎక్కువ జీతభత్యాలే తీసుకున్నారని తెలిపారు. కార్మికులకు నీతి కబుర్లు చెప్పిన మాజీ చైర్మన్ శరత్ బాబు భారీగానే జీతాలు తీసుకున్నారని విమర్శించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ రూల్స్‌కి భిన్నంగా అధిక వేతనాలు తీసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్ఇఎం సిరీస్ కార్మికులను ఫిక్స్‌డ్‌టర్మ్ ఉద్యోగులుగా మార్చి వారి జీవితాలతో ఆడుకున్న శరత్‌బాబు, ఇతర అధికారుల నుంచి అదనంగా తీసుకున్న వేతనాలను అణాపైసలతో సహా వసూలు చేయాలని కోరారు.

న్యూజిలాండ్‌లో 7.1 తీవ్రతతో భారీ భూకంపం

వెల్లింగ్టన్ : న్యూజిలాండ్‌లో భారీ భూకంపం సంభవించింది. న్యూజిలాండ్‌కు ఉత్తరాన ఉన్న కెర్మాడెక్ దీవులను గురువారం రిక్టర్ స్కేలుపై 7.1 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం తాకింది. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంపం వచ్చిందని యుఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. సముద్రంలో భూకంపం సంభవించినందున, భూకంప కేంద్రం నుంచి 300 కిలోమీటర్ల వ్యాసార్థంలో సునామీ సంభవించవచ్చని తెలిపింది. ఈ భూకంపం వల్ల న్యూజిలాండ్‌కు ఎలాంటి సునామీ హెచ్చరికలు లేవని నేషనల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ పేర్కొంది.

దేశానికి వ్యతిరేకంగా ప్రసంగించలేదు

- స్పీకర్‌ను కలిసా.. అనుమతిస్తే మాట్లాడతా : రాహుల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తానెలాంటి దేశ వ్యతిరేక ప్రసంగం చేయలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. గురువారం పార్లమెంటు సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్తూ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. "దేశానికి వ్యతిరేకంగా నేనేమీ మాట్లాడలేదు. నన్ను అనుమతిస్తే సభలో మాట్లాడతానని, అవకాశం ఇవ్వకపోతే పార్లమెంట్ బయట మాట్లాడతాను" అని పేర్కొన్నారు. పార్లమెంట్ ముగిసిన తరువాత ఎఐసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'పార్లమెంటులో మాట్లాడేందుకు వారు నన్ను అనుమతిస్తే, నేను ఏమనుకుంటున్నానో చెబుతాను' అని అన్నారు. 'లోక్‌సభ స్పీకర్‌ను కలిశాను. నలుగురు కేంద్ర మంత్రులు నాపై ఆరోపణలు చేశారు. కాబట్టి నా అభిప్రాయాలను సభలో ఉంచే హక్కు నాకు ఉంది. శుక్రవారం పార్లమెంటులో మాట్లాడేందుకు అనుమతించాలని కోరాను. స్పీకర్ అనుమతిస్తారని ఆశిస్తున్నాను' అని పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని మోడీ, అదానిపై ప్రశ్నలు లేవనెత్తుతూ సభలో ప్రసంగించానని, ఆ ప్రసంగాన్ని తొలగించారని అన్నారు. ప్రభుత్వం, ప్రధానమంత్రి అదానీ సమస్యతో భయపడుతున్నారని, అందుకే వారు దృష్టి మళ్లిస్తున్నారని విమర్శించారు. మోడీ, అదానీల మధ్య సంబంధం ఏంటన్నది ప్రధాన ప్రశ్న అని అన్నారు. 'పార్లమెంటులో నాపై ఆరోపణలు చేసినందున నాకు మాట్లాడే ప్రజాస్వామ్య హక్కు ఉంది. ప్రజాస్వామ్యం పనిచేస్తుంటే నేను పార్లమెంటులో మాట్లాడగలిగే వాడిని. కాబట్టి, నిజానికి మీరు చూస్తున్నది ప్రజాస్వామ్యానికి పరీక్ష' అని పేర్కొన్నారు.

'ఉక్కు' పరిరక్షణకు కేంద్రంపై ఒత్తిడి పెంచండి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకునేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 763వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఎంఎంఎస్ఎం, ఎస్‌టిఎం విభాగాలకు చెందిన కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ, నాయకులు వరసాల శ్రీనివాసరావు, ఎన్ రామారావు, డి శ్రీనివాస్, సిహెచ్ సన్యాసిరావు, నరేంద్ర మాట్లాడారు.

వెలిగొండ నిర్వాసితులకు పరిహారం అందేలా చర్యలు

- పత్రాల పరిశీలన వేగవంతం చేయాలి కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణంతో నిర్వాసితులవుతున్న ప్రతి కుటుంబానికీ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ఒంగోలులోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రాజెక్టు అధికారులతో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలను గుర్తించడానికి 2002 నుంచి 2005 వరకు అందుబాటులో ఉన్న అన్ని డాక్యుమెంట్లను మరోసారి పరిశీలించాలన్నారు. తాము కూడా నిర్వాసితులమేనంటూ 1127 కుటుంబాలు సమర్పించిన పత్రాలను కేటగిరీల వారీగా పరిశీలించాలని ఆదేశించారు. పునరావాసం, పునర్‌నిర్మాణ ప్యాకేజీని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలన్నారు. ఈ ప్యాకేజీ పొందడానికి అర్హులైన వారు చనిపోతే వారి నామినీల పేరుతో పరిహార ప్యాకేజీలను తయారుచేయాలని సూచించారు. అర్హుల జాబితాలో చేర్చాలంటూ వచ్చిన 137 ఫిర్యాదులను కూడా మరోసారి పరిశీలించాలన్నారు. సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ గొట్టిపడియ, గుండంచర్ల వాసులకు పరిహార ప్యాకేజీలకు ఆమోదం లభించాక ఇళ్ల పట్టాలు సిద్ధం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ సరళా వందనం, కంభం యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మార్కాపురం, కంభం యూనిట్ల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

65 శాతం ఇన్వెస్టర్లకు అవగాహన లేదు

- రిటర్న్‌లో 67% మంది విఫలం
- స్టాక్ మార్కెట్లపై సామ్కో చీఫ్ ఎగ్జిక్యూటివ్
- 'మిషన్-ఎస్ ద ఇండెక్స్' ఆవిష్కరణ

హైదరాబాద్ : దేశీయ స్టాక్ మార్కెట్లలో 67 శాతం మంది ఇన్వెస్టర్లు రిటర్న్‌లు సాధించడంలో విఫలం అవుతున్నారని ఇన్వెస్ట్‌మెంట్ టెక్ కంపెనీ సామ్కో వ్యవస్థాపకులు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) జిమీత్ మోడి పేర్కొన్నారు. కొత్తగా తమ సంస్థ మిషన్- ఎస్ ద ఇండెక్స్‌ను విడుదల చేసిందన్నారు. భావి తరపు క్యాపిటల్ రిసోర్స్ ప్లానింగ్ (సిఆర్‌పి) ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌ను వెబ్, యాప్‌పై ఆవిష్కరించడం ద్వారా వ్యాపారులు, మదుపరులు తమ పెట్టుబడుల పనితీరు మెరుగుపరుచుకునేందుకు దోహదం చేయనుందన్నారు. గురువారం ఆయన వర్చ్యువల్ సమావేశంలో మాట్లాడుతూ.. నీల్సన్ సర్వే ప్రకారం.. "63 శాతం మంది మదుపరులకు తమ లక్ష్యం లేదా సూచీలను ఎలా చేరుకోవాలనే దానిపై ప్రణాళిక లేదు. 65 శాతం మంది మదుపరులకు తమ స్టాక్ మార్కెట్ రిటర్న్ పట్ల ఖచ్చితంగా అవగాహన లేదు. 77 శాతం మంది మదుపరులకు తాము స్థిరంగా బెంచ్‌మార్క్ సూచీలను అందుకోవాలన్న అంశంపై అవగాహన లేదు. మిగిలిన 23 శాతం మంది మదుపరులకు బెంచ్‌మార్క్ సూచీ అందుకోవాలన్న అంశం పట్ల అవగాహన ఉంది. అయితే వీరిలో 50 శాతం మందికి బెంచ్‌మార్క్ సూచీలు ఏ విధంగా ఆ రాబడి సాధిస్తాయన్నది తెలియదు." అని జిమీత్ పేర్కొన్నారు. "అధిక శాతం మంది భారతీయ మదుపరులు, వ్యాపారులు కనీసం బెంచ్‌మార్క్ రిటర్న్‌ను కూడా పొందలేకపోతున్నారు. దీనికి పలు కారణాలు ఉన్నాయి. వీటిలో సరైన ట్రేడింగ్ వ్యవస్థ, తప్పు పనితీరు కొలత, దురాశ, భయంతో కూడిన సమయాల్లో భావోద్వేగాలతో తీసుకునే చర్యలు, సలహాలు, ఫిన్ ఇన్ఫ్లుయర్స్‌పై అధికంగా ఆధారపడటం మొదలైనవి ఉన్నాయి. ఈ సవాళ్లను అధిగమించడం కోసం 'మిషన్-ఎస్ ద ఇండెక్స్'లో చేరాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం." అని జిమీత్ తెలిపారు.

పసిడి రూ.380 ప్రియం

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌ల పరిణామాలతో భారత్‌లో బంగారం ధర పెరిగింది. గురువారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడిపై రూ.380 పెరిగి రూ.57,450కి చేరిందని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ తెలిపింది. ఇంతక్రితం సెషన్‌లో ఈ లోహం ధర రూ.57,070 వద్ద ముగిసింది. కిలో వెండిపై రూ.90 తగ్గి రూ.66,535గా పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడి ధర 1,922 డాలర్లుగా, వెండి ధర 21.61 డాలర్లుగా నమోదయ్యింది.

ఇమ్రాన్‌ఖాన్ లొంగిపోవాలి : సెషన్స్ జడ్జి

ఇస్లామాబాద్ : పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ కోర్టులో లొంగిపోతేనే ఆయన అరెస్టు కోసం పోలీసులు చేసే ప్రయత్నాలను ఆపుతామని గురువారం అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జాఫర్ ఇక్బాల్ స్పష్టం చేశారు. కోర్టు నుంచి ఏదైనా సహాయం కోరే ముందు ఇమ్రాన్‌ఖాన్ కోర్టులో బేషరతుగా లొంగిపోవాలని జడ్జి వ్యాఖ్యానించారు. 'ఆయన కోర్టుకు ఎందుకు రావడం లేదు. కారణం ఏమిటి? చట్ట ప్రకారం పోలీసులకు సహాయం చేయాలి. వారిని ప్రతిఘటించడం కాదు' అని జడ్జి తెలిపారు. దీనికి ఇమ్రాన్ ఖాన్ లాయర్ సమాధానం ఇస్తూ ఈ నెల 18న కోర్టుకు హాజరయ్యే విధంగా చూస్తానని తెలిపారు. అవినీతి కేసులో ఈ నెల 18లోగా ఇమ్రాన్‌ఖాన్‌ను కోర్టుకు హాజరుపర్చాలని పోలీసులను ఇస్లామాబాద్ కోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేయడం కోసం పోలీసులు ప్రయత్నిస్తుండగా, ఆయన మద్దతుదారులు అడ్డుకుంటున్నారు.

ముస్లిములపై దాడుల నివారణకు చర్యలు

ఐరాస చీఫ్ గుటెరస్ పిలుపు

వాషింగ్టన్ : ముస్లిములపై దాడులను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ సమాజానికి ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ పిలుపునిచ్చారు. ఈ నెల 15న అంతర్జాతీయ ఇస్లామోఫోబియో వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాదాపు 200 కోట్ల మంది ముస్లిములు మానవత్వం, దాని అద్భుతమైన వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తున్నారని తెలిపారు. వారి విశ్వాసం కారణంగా తరచూ వ్యక్తిగత దాడులకు, విద్వేష వ్యాఖ్యలకు బలిపశువులవుతున్నారని పేర్కొన్నారు.

మీకోసం

కొద్దిగా నిమ్మరసం, గుడ్డులోని తెల్లసొన కలిపి, తలకు పట్టించి అరగంట తర్వాత తలస్నానం చేస్తే జుట్టు బాగా పెరగడమే కాకుండా, ఎంతో మృదువుగా ఉంటుంది.

జీవన సౌరభం

ఒక మేధావి శ్రమ ఫలితం కొన్ని లక్షల మంది సామాన్య ప్రజలకు ప్రయోజనంగా మారుతుం

JEEVANA జీవన the family

చిట్టి - సీతాకోక చిలుక

బుట్టగౌనుతో బుడి బుడి అడుగులు వేస్తూ ఆ ఇంటి ముందుగా వెళ్ళే చిట్టి ... ప్రతిరోజూ ఆ తోటలోకి వచ్చి తన బుజ్జి చేతుల్తో పూల గుత్తులను చెంపలకు తాకించుకుని కళ్ళు మూసుకుని పరవశంతో మనసారా కిలకిలా నవ్వేది. ఆ నవ్వుతో ముక్కు విచిత్రంగా కదలాడేది. బుగ్గలు సొట్ట పడేవి. ఆ సమయంలో చిట్టిని చూసి ముచ్చటపడి పూలపై నుంచి ఓ సీతాకోకచిలుక వచ్చి చిట్టి ముక్కుపై వాలేది. చిట్టి తన చిన్నారి చేతులతో కేరింతలు కొడుతూ దానిని పట్టుకోబోయింది. అది ఎగిరి మందార చెట్టుపై వాలింది. మందారం దగ్గరకు పోతే ఆ పక్కనే ఉన్న బంతిపూల పైకి వెళ్ళింది. చిట్టిని ఆటపట్టిస్తూ అక్కడ నుంచి లిల్లీ పూలపైకి, అక్కడ నుంచి మల్లెపొదపైకి, తరువాత కనకాంబరాలపైకి అక్కడ నుంచి సంపెంగ పైకి వెళ్ళింది. ఇంక అక్కడ నుంచి నక్షత్ర చామంతిపై వాలింది. ఎంతో కోమలంగా, అందంగా ఉండే నక్షత్ర చామంతిని చూస్తే సీతాకోకచిలుక ఎప్పటిలాగే తనను తాను మరిచిపోయింది.

అది ఏమి మాయో ఆ రంగుల సీతాకోక చిలుకకు నక్షత్ర చామంతిపై వాలగానే ఆ పరిమళానికి నిద్రలోకి జారుకుంది. చిట్టి ఆ సీతాకోకచిలుకను భద్రంగా పట్టుకుని తన చేతిపై కూర్చోబెట్టుకొని ముద్దాడింది. ఆ సీతాకోకచిలుక అలా నిద్రిస్తుండగానే తోటలో పూలు కోసుకుని పూలబుట్ట నింపుకున్నది. తోట దాటి వస్తూ సీతాకోకచిలుకకు బాయ్ చెప్పి దానిని తోటవైపు గాలిలోకి ఎగరవేసింది. సీతాకోకచిలుక అలవాటుగా చిట్టి చుట్టూ రెండు సార్లు ఎగిరి మళ్ళీ రేపు చిట్టి వచ్చేవరకు తోటలో వేచి చూస్తాననే సంకేతాన్నిస్తూ తిరిగి ఆ తోటలోకి పోయి తనకిష్టమైన నక్షత్ర చామంతిపై వాలింది. ప్రతిరోజూ బాల్కనీలో నిలబడి టీ తాగుతూ ఇదంతా గమనించే సునీత చిట్టిని, సీతాకోకచిలుకను, ఆ తోట పూలను చూసి ఎంతో మురిసిపోయింది.

- భావశ్రీ
81065 86997

లెక్క తేల్చండి



చిన్నారులూ... ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని నెంబర్లు గా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.

జవాబు : 126

నేను గీసిన బొమ్మ



తోటసాయి యగ్నేష్,
4వ తరగతి,
నంద్యాల జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

బ్రదర్స్.. ఫాదర్స్.. అంకుల్స్.. ఇవి చూశారా..

'లుంగీ డ్యాన్స్.. లుంగీ డ్యాన్స్' అంటూ సాగే బాలీవుడ్ చిత్రం 'చెన్నై ఎక్స్‌ప్రెస్' లోని పాట ఎంత ప్రాచుర్యం పొందిందో అందరికీ తెలిసిందే.. అయితే ఇప్పుడు మనం చెప్పకుంటున్నది ఆ పాట గురించి కాదు.. 'లుంగీ పెయింటింగ్స్' సంగతి.. నల్లని శరీర ఛాయలో జరీ బోర్డరు ఉన్న తెల్లని లుంగీలు ధరించిన, ముఖం కనిపించకుండా గుంపుగా నుంచొన్న పురుషుల చిత్రాల గురించి. ప్రస్తుతం కొచ్చి తీరాన జరుగుతున్న కొచ్చి-ముజిరిస్ బినాలేలో భాగంగా 'బ్రదర్స్.. ఫాదర్స్.. అంకుల్స్..' పేరుతో దేవి అనే కళాకారిణి చిత్రించిన ఈ చిత్రాలు చూపరులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. అంతేకాదు, వాటిని చిత్రించడం వెనుక దాగున్న సామాజిక అంశం ప్రతిఒక్కరినీ ఆలోచనల్లోకి నెట్టేస్తోంది. అంతలా ఏముంది అందులో.. అందరినీ ఆలోచింపజేస్తున్న ఆ అంశం ఏంటి..

బహిరంగ ప్రదేశాల్లో గుమిగూడిన జనాలు.. టీ షాపులు, కాఫీ దుకాణాల్లో గంటలకొద్దీ కూర్చొని పిచ్చాపాటి మాట్లాడుకోవడం.. బాతాఖాని కొట్టడం.. వంటివన్నీ గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా ఎక్కడ చూసినా కనిపించే దృశ్యాలే.. అయితే అటువంటి చోట ఎప్పుడైనా ఎవరైనా మహిళలను చూశారా? ఎక్కడా చూసి ఉండరు.. ఆ అంశమే దేవిని ఆలోచనల్లో పడేసింది. సామాజికంగా స్త్రీలు ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నారో తన చిత్రాల ద్వారా.. కొంచెం వ్యంగ్యంగా ఆమె చెప్పాలనుకున్నారు. అలా ఈ 'లుంగీ' చిత్రాలు ప్రాణం పోసుకున్నాయి..



దేవి ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లో 'ఏ షూబాక్స్ ఎ స్టూడియో'లో పనిచేస్తున్నారు. మహిళలపై అనాదిగా అమలవుతున్న సాంస్కృతిక అంశాలపై ఓ సిరీస్ చేయాలన్న ఆలోచన అప్పటినుండే మొదలైంది. 'నా పని తటస్థంగా ఉండాలి. నేను తీసుకున్న అంశం ప్రపంచంలో ఏ మూల నుండైనా సంబంధం కలిగినదై ఉండాలి అనుకున్నాను. పెళ్లి కోసం నాపై ఇంట్లో తెచ్చిన ఒత్తిడి పితృస్వామ్య సంస్కృతిని విప్పి చూపించింది. అప్పుడు నన్ను ఎన్నో ఆందోళనలు చుట్టుముట్టాయి' అంటున్న ఆమె కేరళలో పుట్టకపోయినా తిరువనంతపురాన్ని తన పుట్టిల్లుగా భావిస్తుంది. ఆ చనువుతోనే గతేడాది ఆగస్టులో బినాలేకి సిద్ధమయ్యేందుకు రెక్కలు గట్టుకుని వాలిపోయింది. బినాలే నిర్వాహకుడు బోస్ కృష్ణమాచారి సూచనతో 6-6, 6-9, 6-12 అడుగుల సైజుల్లో పెద్ద కాన్వాస్‌లపై చిత్రాలు వేసింది. ఆ కాన్వాస్‌లను నేలపై పరిచి మరీ పెయింటింగ్ వేసింది. ఆ చిత్రాలు వేస్తున్న దృశ్యాలను ఓ ఫొటో తీసి తన ఇన్‌స్ట్రాగ్రామ్‌లో పోస్టు చేసింది. ఆ ఫొటో బాగా వైరల్ అయిన విషయం పక్కనబెడితే.. దేవి వేసిన పెయింటింగ్‌లు బినాలేలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

లుంగీలు ధరించిన నలుగురైదుగురు పురుషులు... ఒకరు కాలితో లుంగీని పైకి మడుస్తూ.. మరొకరి చేతిలో వార్తాపత్రిక, ఇంకొకరు రెండు చేతుల్తో లుంగీని పైకి లాక్కోవడం.. ఇలా రకరకాల భంగిమల్లో చాలా ప్రశాంతంగా నుంచొన్న దేవి వేసిన మూడు చిత్రాలను చూస్తూ సందర్శకులు అక్కడే నిలబడిపోతున్నారు. 'నాలుగు గోడలపై పొడవాటి కాళ్లు.. నల్లని ఛాయ ఉన్న ఈ వ్యక్తులు ఏ ఒక్క కులానికో... మతానికో చెందిన వారు కారు.. వీరంతా భారతీయులన్న భావన కలిగేందుకే నేనీ చిత్రాలను గీశాను' అంటున్న దేవి ఇంకా ఇలా చెబుతున్నారు.

'ఈ చిత్రాల్లో ఏ పురుషుని ముఖం నేను గీయలేదు. అది అవసరం కూడా లేదు. ఆ చిత్రం చూస్తున్న ప్రతి ఒక్కరూ పురుషులు ధరించిన లుంగీలనే తదేకంగా చూస్తున్నారు. ఆ దృష్టి నుండే నేను ఓ సందేశం చెప్పాలనుకున్నాను' అంటున్న దేవి తనకు ఎదురైన ఓ అనుభవాన్ని ఇలా చెబుతున్నారు. 'ఓ రోజు ఓ కేఫ్ ఎదుట ఒకతను చాలా ఫార్మల్ డ్రస్ (లుంగీ) వేసుకుని నుంచొని తన స్నేహితులతో మాట్లాడడం చూశాను. అది చాలా సాధారణ దృశ్యమే కావచ్చు. కాని ఆ స్వేచ్ఛ మహిళలకు ఎందుకు లేదన్న ప్రశ్న నన్ను ఈ చిత్రాలు గీయడానికి ప్రేరేపించినట్లు' ఈ సందర్భంగా ఆమె చెబుతున్నారు.

ఆమె గీసినవి మూడు చిత్రాలే అయినా ఎన్నో వేల ప్రశ్నలు ఉదయిస్తాయి. 'సామాజిక సమావేశాలు, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు లేకపోవడం అతి సాధారణంగా చూస్తారు. కాని ఈ పని మహిళలు చేయలేరు.. పురుషులు మాత్రమే చేయగలరు.. అన్న ధోరణి ఇక్కడ కూడా వర్తిస్తుంది. ఇది నా ఇంట్లో కూడా చూశాను. నేనే కాదు.. అందరి ఇళ్లల్లో ఇదే పరిస్థితి కనిపిస్తుంది. ఇది ఏ ఒక్కరోజే కనిపించేది కాదు.. లేక ఆ ఏడాదే చూసింది కాదు.. ఏళ్ల తరబడి ఇది సాగుతోంది' అంటూ సాధారణంగా కనిపించే చిత్రాల్లో సామాజిక అంశాన్ని మేళవించిన దేవి భవిష్యత్తులో ఓ గది నిండిపోయే చిత్రాలను గీయాలని కోరుకుంటున్నారు.

పిల్లలపై ఒత్తిడి వద్దు

మార్చి నెల అంటే పిల్లలకు పరీక్షల సమయం. సంవత్సరం పొడవునా చదివిన మొత్తం పాఠాలను తిరిగి చదవడం, వాటిని గుర్తుపెట్టుకుని పరీక్షల్లో రాయడం అనేది పిల్లలకు నిజంగా ఓ సవాలే. రోజుకో సబ్జెక్టు చదవాలి. ఉన్న తక్కువ సమయంలోనే అన్నిటిని కవర్ చేస్తూ చదువుకోవాలి. ఈ క్రమంలో పిల్లలు ఆందోళనతో తీవ్రమైన ఒత్తిడికి గురవుతుంటారు. అటువంటి సమయంలో తల్లిదండ్రులు వారికి తోడుగా నిలబడాలే తప్పా మరింత ఒత్తిడి పెంచేలా మాట్లాడకూడదు.

- తోటి పిల్లల కన్నా ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలి. తల్లిదండ్రుల, టీచర్ల మెప్పు పొందాలనే తపనతో పిల్లలు రాత్రుళ్లు నిద్రపోకుండా చదువుతారు. ఇది మంచి పద్ధతి కాదు. నిద్ర మెదడుకు చాలా అవసరం. చదివింది గుర్తు ఉండాలంటే మెదడుకు విశ్రాంతినివ్వాలి. అంటే తగినంత నిద్రపోవాలి. వారిని' మెల్కొని చదువు' అని ఒత్తిడి చేయకుండా నిద్రపొమ్మని చెప్పాలి.
- సబ్జెక్టలన్నీ ఒకేలా ఉండవు. పిల్లలందరూ అన్ని సబ్జెక్టుల్లో ఒక్కలా తెలివి ప్రదర్శించలేరు. కొన్ని కష్టంగా, కొన్ని సులభంగా ఉంటాయి. అందుకే పరీక్షలు ఎలా రాసినా వారిని స్వీకరించాలి.
- జవాబు తెలిసినా సరిగ్గా రాయకపోవడం, ప్రశ్న పత్రాలు సరిచూసుకోవడం, ఎన్ని మార్కులు వస్తాయో అంచనా వేసుకోవడం సహజం. అప్పుడు వారు కుంగిపోకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. మార్కులు తక్కువ వస్తాయని భయపడటం, ఫెయిల్ అవుతామని ఏడ్వడం చేస్తారు. అది చూసి తల్లిదండ్రులు నిరుత్సాహపడకూడదు. 'ఏం పర్వాలేదు...మళ్లీ రాసుకోవచ్చు' అని ధైర్యాన్ని ఇవ్వాలి. దాంతో వారిలో ఒత్తిడి తగ్గి, కుంగుబాటుకు లోనుకారు.
- కొంత మంది పిల్లలు ఒకటి, రెండు మార్కులు తగ్గినా తట్టుకోలేరు. ఏడుస్తారు. అరిచి, గోల చేస్తుంటారు. వీరిని కూడా సమర్థించడం తల్లిదండ్రులకు సమస్యే. 'ఈ సారికి వదిలేయమని' పదే పదే చెబుతుండాలి.
- మొదటి నుంచి పూర్‌గా ఉన్న సబ్జెక్టులో ఇప్పుడు మార్కులు తెచ్చుకునే ప్రయత్నంగా ట్యూషన్‌కు పంపడం, ప్రత్యేకమైన క్లాసులు ఇప్పించడం చేయకూడదు. ఇది వారి మెదడకు మరింత భారంగా మారి ఒత్తిడి పెంచినట్లే.
- మొదట పిల్లలకు తల్లిదండ్రులే స్నేహితులవ్వాలి. అన్ని విషయాలు చెప్పుకునేలా స్వేచ్ఛనివ్వాలి. దిగులుగా ఉంటే ప్రేమగా మాట్లాడాలి. అప్పుడే వారి మనసులో భావాలు, సామర్థ్యాలు అర్థమవుతాయి. కొందరు ఇంగ్లిష్‌లో బాగా చదివి లెక్కల్లో పూర్‌గా ఉంటారు. కొందరు సైన్స్ బాగా చదివి తెలుగు తప్పులు రాస్తారు. ఏ సబ్జెక్ట్‌లో వారికి ఎటువంటి సమస్య ఉందో తెలుసుకుని వదిలేయాలి.

వైద్య రంగానికి అరకొర కేటాయింపు

కొత్త కళాశాలలకు నామమాత్రపు నిధులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న వైద్య రంగానికి బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉన్నాయి. గతేడాది కేటాయించిన బడ్జెట్‌ను కూడా పూర్తిగా కేటాయించని పరిస్థితి నెలకొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగానికి రూ.15,384.26కోట్లు కేటాయించింది. ఇందులో రూ.13,298.86 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇప్పుడు రూ.15,882.33 కోట్లు కేటాయించింది. కొత్తగా వైద్య కళాశాలలను తీసుకొస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం వాటికి బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వలేదు. వైద్య విధానపరిషత్ ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్ (నాడు-నేడు) కింద రూ.350 కోట్లు కేటాయించింది. గతేడాది కూడా రూ.350 కోట్లు కేటాయించి రూ.245.98కోట్లు మాత్రమే ఖర్చు చేసింది.

కేటాయింపులు సరే.. ఖర్చు ఏదీ?

- **30,077కోట్లకు 27,704 కోట్లే ఖర్చు**
- **నాడు-నేడుకు ఖర్చు పెట్టని వైనం**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఆ రంగానికి కేటాయించిన నిధుల వాడకంలో వెనుకబడింది. ప్రభుత్వమే ప్రాధాన్యతగా తీసుకున్న మనబడి-నాడు నేడు పథకాలకు కేటాయింపులు పెంచలేదు. నాడు-నేడుకు కనీసం కేటాయించిన నిధులను కూడా ఖర్చు చేయని స్థితిలో విద్యాశాఖ ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో సాధారణ విద్యకు రూ.30,077కోట్లు కేటాయించింది. ఇందులో రూ.27,704 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. నాడునేడుకు గతేడాది రూ.3500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం అందులో రూ.2 వేల కోట్లనే ఖర్చుచేసింది. కేటాయించిన నిధులు మొత్తం ఖర్చు చేయకుండానే రూ.3,500 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించింది. జగనన్న గోరుముద్ద పథకానికి కేటాయించిన రూ.1160.86 కోట్లలో రూ.715.60 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఈ బడ్జెట్‌లో మరలా రూ.1164.58 కోట్లు కేటాయించింది. జగనన్న విద్యాకానుకకు రూ.450 కోట్లు కేటాయించి రూ.292.50కోట్లు మంజూరు చేసింది. ఇప్పుడు మరలా ఈ పథకానికి రూ.559.95కోట్లు కేటాయించింది. మరోపక్క గ్రంథాలయాకు గత బడ్జెట్‌లో రూ.10 లక్షలు కేటాయింపులు చేసి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. ఇప్పుడు మరలా రూ.156 లక్షలు కేటాయింపులు చేసింది. ఉన్నతవిద్యకు గతేడాది రూ.2014.30 కోట్లు కేటాయించి రూ.1878.04 కోట్లు ఖర్చు చేసింది. నన్నయ్య యూనివర్సిటీకి రూ.8.43 కోట్లు కేటాయిస్తే రూ.6.08 కోట్లు, అంబేద్కర్ యూనివర్సిటీకి రూ.7 కోట్లలో రూ.5.05 కోట్లు, ద్రవిడన్ యూనివర్సిటీకి రూ.18.48 కోట్లకు రూ.13.32 కోట్లు, నాగార్జున యూనివర్సిటీకి రూ.50 కోట్లకు రూ.36.04 కోట్లు, పద్మావతి మహిళా యూనివర్సిటీకి రూ.52.22 కోట్లలో రూ.37.64 కోట్లు చొప్పున కేటాయించింది.

కొలిక్కిరాని ఫలితాలు

ప్రజాశక్తి- యంత్రాంగం

రాష్ట్రంలోని మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో మొదట ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయింది. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. పట్టభద్రుల నియోజక వర్గాల్లో మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ఇంకా పూర్తి కాలేదు. తూర్పు రాయలసీమ (ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు) ఉపాధ్యాయ నియోజకవర్గంలో వైసిపి, పిడిఎఫ్ అభ్యర్థుల మధ్య పోటాపోటీ నెలకొంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో వైసిపి అభ్యర్థి పర్వత చంద్రశేఖర్‌రెడ్డి స్వల్ప మెజార్టీలో ఉన్నారు. తిరుపతిలోని ఆర్‌విఎస్ లా కళాశాలలో కౌంటింగ్ జరిగింది. 24,714 ఓట్లు పోలయ్యాయి. 465 ఓట్లు చెల్లకుండా పోయాయి. మొదటి ప్రాధాన్యత ఓట్లలో వైసిపి అభ్యర్థి పర్వత చంద్రశేఖర్‌రెడ్డికి 10,372 ఓట్లు, పిడిఎఫ్ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డికి 8,603 ఓట్లు, ఎపిటిఎఫ్ అభ్యర్థి ఎల్‌సి రమణారెడ్డికి 2,286 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డి 1,769 ఓట్లు సాధించారు. ఏ ఒక్కరికీ 50 శాతంపై ఓట్లు రాకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు జరుగుతోంది.

చెల్లని ఓట్లను వైసిపి ముందు అంగీకరించి ఆ తర్వాత వాటిపై వివాదం

రెండో ప్రాధాన్యత ఓట్లు పిడిఎఫ్‌కు ఎక్కువగా వస్తుండడంతో వైసిపి ఏజెంట్లు వివాదానికి తెరలేపారు. చెల్లని ఓట్లుగా తేల్చి అందరి పోలింగ్ ఏజెంట్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారుల సమ్మతితో పక్కన ఉంచిన ఓట్లను కూడా తిరిగి లెక్కించాలని పట్టుబట్టారు. దీనికి పిడిఎఫ్ ఏజెంట్లు అభ్యంతరం తెలిపారు. అభ్యంతరం ఉంటే తొలుతే తెలపాలని,



చెల్లనివని అందరి సమ్మతితో నిర్ణయం జరిగాక మళ్లీ వాటిపై అభ్యంతరం పెట్టడం సరికాదని అన్నారు. అయినా, వైసిపి ఏజెంట్లు తన పట్టువీడకపోవడంతో సుమారు గంటపాటు కౌంటింగ్‌కు అంతరాయం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హరినారాయణ్ అక్కడికి చేరుకున్నారు. ఒకటి అంకెవేసి రౌండ్ చుట్టి టిక్ కొట్టినా ఓటు చెల్లుతుందని, ఒకటి వేసి టిక్ కొడితే ఆ ఓటు చెల్లదని తెలిపారు. గతంలో చెల్లనివిగా పరిగణించిన ఓట్లను ఈ లెక్కన మరోసారి పరిశీలించి అందులో చెల్లిన ఓట్లు ఉంటే పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. దీంతో, పక్కన తొలుత చెల్లనవిగా తేల్చిన వాటిలో 172 ఓట్లను చెల్లిన ఓట్లగా పరిగణలోకి తీసుకున్నారు. వీటిలో 88వైసిపికి, 60పిడిఎఫ్‌కు, 24ఎపిటిఎఫ్‌కు వచ్చాయి.

పశ్చిమ రాయలసీమ (ఉమ్మడి కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలు) ఉపాధ్యాయ నియోజకవర్గ మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు రెండు రౌండ్లలో పూర్తయింది. పోలైన 25,879 ఓట్లలో 608 ఓట్లు చెల్లలేదు. మిగిలిన 2,5271 ఓట్లలో వైసిపి అభ్యర్థి ఎంవి.రామచంద్రారెడ్డికి 8,846, ఇండిపెండెంట్ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసరెడ్డికి 6853 ఓట్లు, సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్న పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి 4,162 ఓట్లు వచ్చాయి. పోలైన ఓట్లలో ఎవరికీ 50 శాతం ఓట్లు మొదటి ప్రాధాన్యతలో దాటకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది.

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు విశాఖలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో సాగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో తొలి రౌండ్ ఫలితాల్లో టిడిపి అభ్యర్థి తమ సమీప వైసిపి అభ్యర్థి కంటే 4,048 ఓట్ల ఆధిక్యతలో ఉన్నారు. టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు 11,828, వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు 7,780 ఓట్లు, పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభకు 4,898 ఓట్లు పోలయ్యాయి.. మొత్తం 2,89,214 ఓట్లకుగానూ 2,00,926 ఓట్లు పోలయ్యాయి.

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గ ఓట్ల లెక్కింపు కూడా పోటాపోటాగా కొనసాగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు తొలి రౌండ్‌లో వైసిపి, టిడిపికి పోటాపోటీగా ఓట్లు వచ్చాయి. వైసిపి మద్దతుదారుడు వెన్నపూస రవీంద్ర రెడ్డికి 9,664 ఓట్లు రాగా, టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి 8,837 ఓట్లు, వచ్చాయి. పిడిఎఫ్ అభ్యర్థి నాగరాజుకు 1,838 ఓట్లు వచ్చాయి.

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి కౌంటింగ్‌లో మొదటి ప్రాధాన్యత ఓట్ల తొలి రౌండ్‌లో టిడిపి ముందంజలో ఉంది. వైసిపి అభ్యర్థి పేర్నేటి శ్యాంప్రసాద్‌రెడ్డిపై టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ 2484 ఓట్ల మెజార్టీ ఉన్నారు. శ్రీకాంత్ 16,770, శ్యాం ప్రసాద్‌రెడ్డికి 14,286 ఓట్లు వచ్చాయి. పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డికి 3,511ఓట్లు వచ్చాయి. ఆయన మూడో స్థానంలో ఉన్నారు. ఈ నియోజక వర్గంలో మొత్తం 2,68,387 ఓట్లు పోలయ్యాయి. మొదటి రౌండ్‌లో 3,614 చెల్లని ఓట్లు గుర్తించారు.

తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో పిడిఎఫ్, వైసిపి పోటాపోటీ

మహిళా సంక్షేమానికి రూ.3,951.29 కోట్లు

అంగన్‌వాడీలకు జీతాల పెంపు ఊసే లేదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బడ్జెట్‌లో మహిళా శిశుసంక్షేమశాఖకు ప్రభుత్వం రూ.3,951.29 కోట్ల నిధులను కేటాయించింది. మహిళలకు పెద్దపీట వేస్తున్నామని, ప్రతి పథకం మహిళలకు లబ్ధి చేకూరేలా పని చేస్తుందని చెప్పుకుంటున్న పాలకులు గతేడాది బడ్జెట్‌లో కేటాయించిన నిధులను నూరుశాతం ఖర్చుచేయని పరిస్థితి ఉంది. 2022-23 బడ్జెట్‌లో రూ.4,322.86 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఇందులో రూ.3,594.81 కోట్లను ఖర్చు చేసింది. రూ.728 కోట్లను ప్రభుత్వం ఎందుకు ఖర్చు చేయలేకపోయిందనే ప్రశ్న వినబడుతోంది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు నెలకు కనీసం రూ.26 వేలు ఇవ్వాలని పేర్కొన్నప్పటికీ, జీతాల పెంపు గురించి బడ్జెట్ ప్రసంగంలో కానీ నిధుల కేటాయింపులో కానీ ప్రస్తావన ఎక్కడా కనబడకపోవడం పట్ల అంగన్‌వాడీలు ఆగ్రహంతో ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పోషణకు నిధుల కేటాయింపులు మాత్రమేనని, ధరలు పెరుగుతున్న నేపథ్యంలో బడ్జెట్ పెంచాల్సింది పోయి గతేడాది కంటే రూ.728 కోట్లు తగ్గించడాన్ని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి తప్పుబట్టారు. అమ్మఒడికి అదనపు కేటాయింపులు లేకపోవడంతో పాటు ఆసరా పథకం, డ్వాక్రా రుణమాఫీకి సంబంధించింది మాత్రమేనని మహిళా సంఘాలు పెదవి విరుస్తున్నాయి. అమ్మఒడికి గత మూడేళ్లుగా రూ.6,500 కోట్లు ఇస్తున్నారని, ఇంట్లో ఇద్దరు పిల్లలుంటే ఒకరికే అమ్మఒడి ఇస్తున్నారని, రెండో బిడ్డకు అమ్మఒడి వర్తించకపోవడాన్ని తప్పుబట్టారు. మహిళలు రుణభారంతో ఆర్థికంగా కుంగిపోతున్నారని, అనేక సర్వేలు వెల్లడిస్తున్నా రాష్ట్రంలో మహిళలను రుణభారం నుంచి విముక్తి చేసే పథకాలు లేవని మహిళా సంఘాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయన్నారు. కోటి మంది డ్వాక్రా మహిళలకు జీరో వడ్డీ కింద ఇస్తున్న కేటాయింపులు కేవలం వెయ్యి కోట్లేనని, డ్వాక్రా మహిళలు ఉపాధిలేక, అప్పులు కట్టేందుకు మరోసారి అప్పులు చేస్తున్న పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని పేర్కొన్నారు. డ్వాక్రా బజారులకు మద్దతు ధర లేని బడ్జెట్ వల్ల ఉపయోగం ఏమిటని మహిళలు ప్రశ్నిస్తున్నారన్నారు. కేంద్రం ఆమోదించని దిశ చట్టం గురించి తరచుగా సిఎం చెబుతుంటారని, దిశ పోలీస్ స్టేషన్లు, వన్‌స్టాఫ్ సెంటర్లు, గృహహింస నిరోధక కేంద్రాల్లో చట్టాల పరిధిలో సత్వర పరిష్కారం, బాధితుల పునరావాస చర్యలకు ఏ రకమైన కేటాయింపులకు బడ్జెట్‌లో స్థానం దొరకలేదన్నారు. గ్రామీణ ఉపాధి తగ్గడంతో మహిళలు పట్టణాలకు వలసలు పెరిగిపోతున్న నేపథ్యంలో వలసలను నిరోధించేందుకు ప్రభుత్వం నిర్దిష్టంగా ఎటువంటి కార్యక్రమాలు చేపడుతుందనే విషయంపై బడ్జెట్ నివేదికలో ఎక్కడా స్పష్టత లేదన్నారు. అసంఘటిత రంగంలో పనులు చేస్తున్న మహిళా కార్మికులకు కనీసం ఐడి కార్డులు ఇవ్వని పరిస్థితి నెలకొందని, తమిళనాడులో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారని, అటువంటి పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం కల్పించకపోవడాన్ని మహిళా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

ఆర్ అండ్ బికి రూ 9,118.71 కోట్లు

కొత్తజిల్లాల్లో భవనాల కోసం రూ 278.32కోట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షికబడ్జెట్‌లో రోడ్లు భవనాలశాఖకు రూ 9,118.71కోట్లను కేటాయించింది. గత ఏడాది బడ్జెట్‌లో రూ 8,581.25 కోట్లు కేటాయించగా సవరించిన అంచనాల్లో రూ.5,413.71 కోట్లకు సవరించారు. ఆర్‌అండ్‌బికి కేటాయించిన ప్రధానమైన కేటాయింపులు ఇలా వున్నాయి. అమరావతి అనంతపురం హైవేకు రూ.100 కోట్లు కేటాయించారు. ఆర్‌టిసిలో రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి బెనిఫిట్స్ కోసం రూ.182.88 కోట్లను పెట్టారు. న్యూడెవలప్‌మెంట్ బ్యాంక్ కింద రాష్ట్రంలో మండలాల కనెక్టవిటీ రోడ్లకోసం రూ.615.65 కోట్లను, ఆర్‌ఐడిఎఫ్ కింద చేపట్టిన రోడ్లకు రూ.200 కోట్లను కేటాయించారు. కొవ్వూరు వద్ద గోదావరి నదిపై బ్రిడ్జీ అప్రోచ్ రోడ్ నిర్మాణం కోసం రూ 101.80 కోట్లు, ఎపిఆర్‌డిసి రోడ్లకు రూ 600 కోట్లు, రైల్వేబ్రిడ్జీల కోసం రూ.258.15 కోట్లు కేటాయించారు. కొత్త జిల్లాల్లో నూతన భవనాల నిర్మాణం కోసం రూ.278.32 కోట్లను కేటాయించారు.

అమరావతి పేరే లేని బడ్జెట్

- **సిఆర్‌డిఏకు రూ.500 కోట్లు**
- **తిరుపతి, విశాఖ, కాకినాడకు రూ.50 కోట్ల చొప్పున కేటాయింపు**
- **పట్టణాభివృద్ధికి రూ.9239 కోట్లు**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనసభలో ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్లో పట్టణాభివృద్ధి శాఖకు రూ.9239 కోట్లు కేటాయించారు. దీనిలో పట్టణాభివృద్ధికి రూ.5941, మౌలిక వసతుల కోసం రూ.3298 కోట్లు ఖర్చు చేయనున్నారు. దాదాపు 1500 రోజులుగా రాజధాని కోసం రైతులు ఉద్యమిస్తున్నా అమరావతి అభివృద్ధికి సంబంధించి కేటాయింపులు అరకొరగానే ఉన్నాయి. కనీసం రాష్ట్ర రాజధాని అమరావతి పేరును బడ్జెట్ ప్రతిపాదనల్లో ఎక్కడా ప్రస్తావించలేదు. సిఆర్‌డిఏకు రూ.500 కోట్లు కేటాయించారు. భూ సమీకరణ ద్వారా భూములు ఇచ్చిన 25,082 మంది రైతులకు వార్షిక కౌలు నిమిత్తం రూ.240 కోట్లు, రాజధాని ప్రాంతంలో 19,500 మంది భూమి లేని నిరుపేదలకు సామాజిక పింఛన్ల కోసం రూ.87.92 కోట్లు, టిడ్కోలో 2,62,216 ఇళ్ల వద్ద మౌలిక వసతుల కోసం రూ.1300 కోట్లు కేటాయించారు. రాజధాని ప్రాంతంలో మౌలిక వసతుల కోసం రూ.500 కోట్లు, రాష్ట్రంలో 123 మునిసిపాలిటీల్లో మౌలికసదుపాయలకు రూ.1046 కోట్లు, చెత్త నిర్వహణ కోసం స్థలాలను కేటాయించేందుకు రూ.250 కోట్లు, నిరుపేదలు, వీధుల్లో సంచరించేవారికి షెల్టర్ల నిర్వహణకు 15 వేల మందికి దీనదయాల్ అంత్యోదయ యోజన జాతీయ అర్బన్ లైవ్ హుడ్ మిషన్ ద్వారా రూ.120 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో నాలుగు స్మార్టు సిటీల అభివృద్ధికి రూ.300 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలకు సున్నా వడ్డీకి రూ.300 కోట్లు, గోదావరి రిజర్వు కన్జర్వేషన్ కోసం రూ.5 కోట్లు, తిరుపతి, విశాఖ, కాకినాడ నగరాలకు స్మార్టుసిటీల కింద రూ.50 కోట్ల చొప్పున కేటాయించారు. 1000 ప్రదేశాల్లో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కోసం స్వచ్ఛభారత్ ద్వారా రూ. 40 కోట్లు, రాష్ట్రంలో లక్ష లోపు జనాభా కలిగిన మునిసిపాలిటీల్లోని 91 ప్రదేశాల్లో టాయ్‌లెట్లు నిర్మాణం కోసం రూ.27.74 కోట్లు, భూగర్భ డ్రైనేజీ పథకం ద్వారా 91 మునిసిపాలిటీల్లో స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా పనులు చేపట్టేందుకు రూ.300 కోట్లు, 26 మునిసిపాలిటీల్లో అమృత్ -1 పథకం ద్వారా పనులు చేపట్టేందుకు రూ.10 కోట్లు, అమృత్-2 పథకం ద్వారా 123 మునిసిపాలిటీల్లో అభివృద్ధి పనులకు రూ. 480 కోట్లు, ఇతర ఖర్చుల నిమిత్తం రూ.761.53 కోట్లు కేటాయిస్తున్నట్టు బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. ఏసియన్ ఇన్‌ఫ్రాక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు ద్వారా రూ.410 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. ఈ నిధులతో పట్టణ ప్రాంతాల్లో తాగునీటి పథకాలు, ఇతర పథకాలను చేపట్టనున్నారు. పట్టణాలను సుందరీకరణకు రూ.20.58 కోట్లు కేటాయించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68